ఈ నాటకమునందు వచ్చుపాత్రములు.

పురుషులు.

[illegible]పన్న—[illegible]నాయకుడు

వెంక[illegible]—గో[illegible]న్న చెలికాడు

[illegible]గనా[illegible]—గోపన్న పెదతండ్రి

[illegible]—ఒక భక్తుడు

[illegible]—[illegible]గారి మంత్రి

మాదన్న—[illegible]గారి మంత్రి గోపన్న మేనమామ

[illegible]—[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible] } [illegible] భటులు

[illegible]

[illegible]


[illegible]

స్త్రీలు.

[illegible]—గోపన్నగారి భార్య

[illegible]

[illegible] వీరలుగాక కొందరు [illegible], [illegible]. [illegible] వత్తురు.



శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః

భక్తరామదాసు

అను

రామదాసు విజయము.

ప్రథమాంకము—రంగం. [illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

సీ. అవతరించిరి శ్రీరామా ◆ [illegible]
[illegible] ◆ [illegible]

దండకారణ్యవాసులా ♦ దండిమునుల
ఘనత నెంతని కొనియాడఁ ♦ గలను నేను.

వినినకొలఁది వినవలయునని వాంఛను గల్గించుచున్న నీరామజీవిత మెంతసంస్తవనీయము ఆహా! ఎంతకర్ణరసాయనముగానున్నది. అట్టిసుగుణాభిరాముని కథాశ్రవణమువలననే నేనింత రసానందాంబుధిం దోప్పదోగుచుండ నామహనీయునితోఁ గలసిమెలసి సంచరించినయట్టి సుగ్రీవాంగద జాంబవంతవిభీషణాదుల స్థితియెట్లుండెనో యెవ్వరికెఱుక? ప్రపంచకమునందు రామసేవకుఁ గానిశరీరము, రామనామము నుచ్చరింపనినోరు, రాముని బూజింపనిహస్తములు, రామాలయగమన మొనర్పని పదములుకాల్పనే యింతకును నేనెంతయు హతభాగ్యుఁడను కనుకనే నాకట్టియదృష్టము లభింపకపోయె. అక్కటా! ఆమహానుభావుఁడు సంచరించిన కాననప్రదేశమందొక వటభూజమునై పుట్టిన నా దేవదేవునకింత నీడనిచ్చియుందునే ఒక్కవానరమునై పుట్టినయెడల మనసార నాశరీరము నా రామసేవకు వినియోగపరచి త్రిలోకమాతయైన అయోధ్యానగరవాస స్వరాజ్యలక్ష్మియైన సీతామాతకై సంగ్రామంబునఁ బ్రాణంబులఁ బరిత్యజించియుందునుకదా! ఓదండకాటవీభూరుహములారా! ఓసింహశార్దూలాది ఘోరవన్యమృగంబులారా! మీరెట్టొనర్చిన పుణ్యమైన నేనుచేయనైతిని మీకాశ్రీరాముని యానందధామునిదర్శనము లభించినది. తృణకాష్ఠజలసమేతమైన యోకాననప్రదేశమా! నీవెంతధన్యతఁ జెందితివి? ఆలోకైకరక్షకుఁడు తనపాదములను నీమీఁద బ్రసరింపఁ జేయుటచే నీవె తపోపవిత్రురాలవైతివి. అక్కటా! నేనువృద్ధుఁడను నిర్భాగ్యుఁడను. పాపుఁడను. కనుకనే నాకట్టి వ్యర్థజీవనము లభించె. ఈపాపపు పుట్టువు పుట్టితిని. అతనిసేవకు దూరమైపోతిని. నాయీజన్మమేల? రామునిపరిచర్యఁ జేయజాలని టొకజన్మమా!

ప్రథమాంకము.

సీ. దశరథనందను ♦ దర్శించుకేకదా
కన్నులుమనకిచ్చి ♦ గల్గుఫలము
భూజాను. [illegible] ♦ బూజించుకేకదా
హస్తయుగ్మముకల్గి ♦ నట్టిఫలము
రఘురామనామకీ ♦ ర్తనసల్పుకేకదా
జిహ్వాగ్రమబ్బిన ♦ చిత్ఫలమ్ము
రావణాంతకు మంది ♦ రముఁజేరుకేకదా
పాదముల్లబ్బిన ♦ పరఫలమ్ము

గీ. సంతతానంద కర్ణ ర ♦ సాయనప్ర
దమ్ములౌ రామసచ్చరి ♦ తమ్ముభక్తి
నాలకింపుటయేగదా ♦ యవనిలోన
కర్ణయుగళము నరులకుఁ ♦ గల్గుఫలము

తండ్రీ! రామచంద్రా! నీకు జనక విభీషణ సుగ్రీవాది భక్తులవలె మణిభూషణాద్యలంకృతుల నీయఁజాలను విశ్వామిత్రభరద్వాజాది మహర్షులవలె తత్త్వమెఱింగి నిన్ను సేవింపఁజాలను. అట్టినన్ను వ్యర్థుఁడని చిన్నచూపునఁ జూడకుము. లౌకికజనకుఁడవగు నీకు నేను బిడ్డఁడనుకానా! నీ బాలకుని నీవే చేపట్టవలయును. నిన్ను సేవింపవలయునను వాంఛయొంతు దక్క నిన్ను స్మరించి దర్శింపవలయునను కోర్కెయొక్కటియే గాని నీవెచ్చటనుందువో నిన్నేరీతి సేవింపవలయునో యెఱుంగని యజ్ఞానిని. ఒక్కసంస్మరణము తప్ప నీకు నేనేపూజోపహారమును సమర్పింపఁజాలను. ఏమార్గమునవచ్చిన నీదర్శన మగునో తెలియని యంధుఁడను. రామా! జగదభిరామా రమ్ము. నన్ను జేపట్టుము. నాకు సీతో జనించు భాగ్యము లేకపో యినను నీ పాదకమలసేవఁజేయు మహాభాగ్యము [illegible] పోయినను సీతతోఁగూడ నరణ్యమునఁదిరుగుచు నీవాఁగన్నులకు [illegible]

...యని పట్టుకున్నను నీపట్టాభిషేక మహోత్సవ... కన్నులార గాంచ నోచితినో యీ బాలుని ... ... మోహము తొలిగిపోయినను నాకు నీస్మరణ ... సందర్శన ... ... ప్రసాదింపుము. ... ... నాగలుగఁ జేయుము. నన్ను వేఱు ... ... కన్న నన్యమెఱుఁగను ఈ బాలుని యనన్యగతికుని యనా థుని జననీజనకవిహీనుని సకలబంధువులు తల్లిదండ్రులు మొద లగు సమస్తమును నీవేయని దినములను గడుపుచున్న యీ యా మాయకపు బాలుని నీవాఁ జేసుకొనుము.

గీ. పరము నిను గొల్చువారిని ♦ సంతతంబు
వరకృపాదృష్టి వీక్షించు ♦ వాఁడవంట
నిర్మలాంతరంగంబున ♦ నిన్ను వేడు
నన్నుఁగాపాడఁజాలవే ♦ నళినయన.

2 వ అంకము.

(కంచర్ల ఇంటిలో ... ప్రవేశించుచు.)

... ... —ఓహో! రామభద్రుడు నేఁడానందరసముగ్ధుఁడై ... ... నటనమొనరించుచున్నవాఁడు. భక్తియందేల శక్తియున్నది?

... లుసుములఁబాయు సూక్ష్మంపు ♦ గరిమనేర్చి
... ... ♦ ... ముక్తి
... ... ♦ ... లోన
... ... భక్తిమే యుగఁగాదె ♦ తలఁచిచూడ.

... భక్తిలేశము నా ... ... గడు ... ... (... ... ...) ... ... ! ... ! ... ... లోచనము ... ...

... —... ! నా ... లోచన ... ... కేమున్నది? ... ... యోజన. అదేమంటివా?

... ... భక్తరక్షకుఁడు ... ♦ పద్మాంత ... ... పూర్ణచంద్రుఁడు ... ♦ ... మోహాసంహారుఁడై

పరమానందమయున్ హరిన్ గరుణిన్ ♦ వ్యాపకున్ శ్రీరాము నే
మరి కేఁ గొల్వని జన్మమేల [illegible] ♦ [illegible].
అని [illegible] !

ఉ. మనమున వాక్కులన్ క్రియల ♦ మానక రాముని గొల్చుచున్న యా
మనుజుఁడె సర్వపూజ్యుఁడగు ♦ మాటలతోఁ బనిలేదు రాముని న్
మననముఁ జేయనేరక కు ♦ మార్గములన్బడి సంచరించు దు
ర్జనులకు మోక్షమబ్బునె హి ♦ తారణసేయుగ మిత్రసత్తమా.

కావున నేనిట్లు నిశ్చయించుకొంటిని,

ఉ. పాడెదివేళ స్నేహితుల ♦ వాక్యములన్ వినుపేన నే
నాడుచునున్న బంధుగుల ♦ నందఱితో [illegible]
[illegible] భుజాగు వేళలను ♦ [illegible]
[illegible] మోక్షమార్గము [illegible] ♦ [illegible].

ఇదియె నాయాలోచనము

వెంక — ఇంతకన్న వేరేమి కావలయును ? నీవు చెప్పిన [illegible] మంచిది యనిపలయును. [illegible] ? మిత్రమా ! నీవు [illegible] భజనమ్మున కాలక్షేపము [illegible] ?

గోప — అందులకుఁ గారణము [illegible] యందు దినదినము పురాణశ్రవణము [illegible] శ్రవణకుతూహలాచలిత చిత్తుఁడనైపోవుచుంటిని. దానినాల స్యముమ్యె.

వెంక — ఆపురాణమేమి ? [illegible] ?

గోప — ఏదియో చరిత్రమైన నాకేమి ? మనుష్యుఁడైనను [illegible] లేలు. లోకరక్షకుఁడైన శ్రీరామచంద్రుని చరిత్రమైనఁ [illegible] దెలుపు రామాయణము.

వెంక——నాకారామాయణకథ నంతయు సంగ్రహముగ వచింపుము.

గోప——వాల్మీకిచే నూరుకోట్ల గ్రంథముగ రచింపఁబడిన రామకథను పదిమాటలతో నేనెట్లుచెప్పఁగలను ? నీవేమ త్రిప్పి గ్రహింప గలవు ? అయినను కాదననేల వినుము. పుణ్యభూమియైన ఆర్యావర్తాంతర్గతమగు కోసలదేశమున జనించి విశ్వామిత్రుని యాగమునకుగా చుట్టికై బ్రాహ్మణాధర్మపాలనకై [illegible] కంకణముఁ గట్టుకొన్న [illegible] జెడంగొట్టి మిథిలానగరమునకేగి సత్యామూర్తి [illegible] పరశురాము చేతి ధనుస్సుగ్రహణమాత్రమ్మున దాశరథి పురుషుండనని వృత్తాంతమునుజాటి నిజపురిఁజేరి విలాసముగనుండ దశరథుఁడు రామునకుఁ బట్టాభిషేక మహోత్సవమొనర్ప [illegible] [illegible] చతు[illegible] [illegible] [illegible] దశశాసనమే [illegible] [illegible] రామాశ్రిత్య పరి[illegible] [illegible] భాదిపుష్పవృష్టి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] బత్తిస [illegible] [illegible] [illegible] బ్రహ్మాణసంరక్షణ [illegible] కై వేచియున్న [illegible] పరిపాలించు [illegible] మించి [illegible] మించి యాసీత [illegible] సకలజన [illegible] లక్ష్మణుని బంధించి [illegible] ప్రాకృతముగ [illegible] దేశము [illegible] లోకములను [illegible] చుచుఁగోబ్రాహ్మణప్రతిపాలకుఁడై చెలరేగ రాముఁడు [illegible] గూడి యాదేశద్రోహుని సీమకేగి నిజభుజకోదండసామర్థ్యము

ప్రకాశింప నారకాసుని సబలంబుగఁ జించి చెండాడి అగ్గిఁబడి చెక్కుచెదరక నిలిచియున్న తనయర్ధాంగ స్వారాజ్యలక్ష్మియైన జానకిం గొని పుష్పకారూఢుఁడై నిజపురిఁ జేరి సర్వసామ్రాజ్య పట్టాభిషేకి మహోన్నమున దేశమును చల్లగ సార్వస్వరహితం బుగ జిరకాలము పాలించి ప్రజలను సుఖపెట్టిన యామహాత్ముని, రఘుకులతిలకుని నిరంతరాధ్యాత్మిక పరిజ్ఞానసుగంధియైన యీ యానందరాముని కథనంతయు వినియుంటిని.

వెంక—వయస్యా ! వినివచ్చి చెప్పుమన్న నీమాటలచేతనే నాతనువు ప్రొంగుచున్నది. ఇఁక నా పౌరాణికులు చెప్పుచుండ వినవెట్లుండునో.

గోప—ఆరామాయణమును సాంతముగ వినినపిమ్మట నాకుఁ గల్గిన మనోగతాభిప్రాయముల వెల్లడించెద నాలింపుము.

సీ. ప్రాణాంతకంబైన ◊ బాధఁబెట్టుచునున్న
చలనమందనిమహా ◊ సహనశక్తి
కిరినదూషణలచేఁ ◊ గాసిల్లఁజేసిన
సహాయింపఁగల్గిన ◊ శాంతిగుణము
అధికారమదమున ◊ నదరిపడెడువారి
కిడలుపుట్టించెడి ◊ యైకమత్య
మనసిమానవమాత్రు ◊ లనులుపిగాఁజేయఁ
జాలినమాయమహం ◊ నాపప్రేమంబు

గీ. సతముతలఁదాల్చి ప్రేమను ◊ చరణకమల
మగ్నమానసుఁడైయున్న ◊ మానవుండు
కడఁగ త్రైలోక్య విజయముఁ ◊ గాంచవచ్చు
నాత్మసామ్రాజ్యపీఠము ◊ నందవచ్చు.

ఎవఁడు మనోవాక్కాయకర్మల నాజానందనాయకు...
చి నాఘుసజ్జనసంగతిని సంపాదించి దైవము...ను సృ...

దృష్టిసి చరియించునో వానికి ముక్తి కరతలామలకమైయుండు
ననియు నధికార బల కావరంబుచే సాటివారలం దిరస్కరించి
దుర్మార్గసంచరణమునే ప్రధానసాధనముగాం జేసికొని కనుం
కానక సాధువులను, లోకంబును, దేశంబును బాధపెట్టువారా
లంకలోనున్న దైత్యాధములవలె నశింతురను నిశ్చితాభి
ప్రాయము కల్గినది

రాంక—ఎంత చక్కని సమంజసమైన యభిప్రాయమును వెల్లడించి
తివి? నేడు నేను లేచినవేళ మంచిది కనుకనే విలువగల
మాటలను వినుట సంభవించినది.

గీ. సంతసంబాయె దివ్యవా ♦ క్శ్రవణమునను
సారసాక్షుండౌ శ్రీరామ ♦ చరణకమల
భజనమును జేయ నేర్ప ♦ పశువునుండె
నేమిచెప్పుదు మిత్రమా ♦ రాముమహిమ.

మనసార నొక్కమాఱు రాముని గీర్తింతము (ఇద్ద
రును కలసి పాడుదురు.)

౨ వ అనుబంధము.

(రంగనాథం ప్రవేశించును)

గోప—చెలికాండ్రా! ఆగుము. మా పెద్దతండ్రి యిటకు వచ్చుచున్నా
ము. కారణమేమో యరయుదము.

రంగ—నాయనా! గోపన్నా! ఏమిచేయుచుంటివి? ఒకమాఱిట
రమ్ము.

గోప—తండ్రీ! ఇచ్చటనే యుంటిని. రామకీర్తనలం బాడుకొనుచుం
టిని. మీ రేటికి వచ్చితిరి?

రంగ—నాయనా! దగ్గిరకు రమ్ము. (మీఁద చేయివైచి) ఏమిచెప్పు
దునోయి నామనోవ్యధ.

గోప—పెద్దనాన్నగారూ! మీమనోవ్యాకులమునకుఁ గారణమేమి?

రంగ—నామాటయందు నీకు విశ్వాసమున్నదో లేదో యను యనుమానమే.

గోప—తండ్రీ! ఏటికిట్లాడెదరు? తల్లిదండ్రులు స్వర్గస్థులైనదాది వారు లేనిలోటూకించియేని గానరానీయక గారాముననే పెంచిన మీమాటయందే నాకవిశ్వాస ముదయించునా! అదియునుం గాక నేనిదివరలో మీమాట నెప్పుడు జవదాటితిని?

రంగ—లేదు. నీవిదివర కెన్నడును నామాటకు భిన్నముగ నడిచియుండలేదు. కాని నేనిప్పుడు నీతో వచింపఁబోవు వాక్యములు నీయుద్యమమునకుఁ గేవలము భిన్నములు. వానిని నీవెట్లు విశ్వసింపఁ గలవు?

గోప—నాయభిప్రాయమేమో యెఱుంగకయే మీరెట్లనిన నేనేమని బదులు చెప్పవలయును?

రంగ—కుమారా! నీస్థితి నానాఁటికి మితిమీఱిపోవుచున్నది. మన దేశమందిదివరలో నన్నెనమునుసూడియు విద్యాభ్యాసముఁ జేసి తగిన యుద్యోగములవలన ధనార్జన మొనర్చి సుఖాత్ములై సంతానవంతులై ప్రతిష్ఠను సంపాదించి యున్నారు. నేఁటికి మన వంగదేశపు గౌరవము వృద్ధి నశించు సమయము వచ్చెనని నేనెంతయు వగచుచున్నాను.

గోప—అయ్యా! నాప్రవర్తనమందు మీరేమి లోపము కనిపెట్టితిరో చెప్పినయెడల దిద్దుకొందును. ఇంతమాత్రమునకే చింతిల్లవలయునా?

రంగ—తల్లిదండ్రులులేని నిన్ను నేనింతవానిఁ బెంచి పెద్దవానిం జేసితిని కాని నీయీప్రవర్తనమువలన నాసంకల్పములన్నియు నశించుచున్నవి. నీజనకుఁడును నాసోదరుండునగు లింగన్నమంత్రి చా

పోవునప్పుడు నిన్నొక యింటివానిం జేయు భారము నాయందునిలిపి తా నేగెను. నీవన్ననో నానాఁటికి హరినామసంకీర్తనానందమగ్నుఁడవై పోవుచుంటివి. అనాదిసిద్ధమై శోభాసమానమై వచ్చుచున్న మనవంశవృత్తము నేటికినీవలన పయూలముగ నశింపవలసిన తరుణమువచ్చినదని నేనెంతబోధించినను వినకున్నాఁడవు. దానధర్మములకై నీవు వెచ్చించినధనమునకు మితిలేదు. నాయనా! ముందువెళ్లు సంసారివై కాలమునుగడపెదవో తెలిసికొనలేకున్నాను. ఇంతకన్న నాచింతకు వేరేమి కారణము కావలయును?

గోప—తండ్రి! మీరు చెప్పినదంతయు నొప్పుకొనియున్నాను. మీరన్న కార్యములన్నియు నేను చేయవలసినమాట సత్యమే కాని తత్కర్తవ్యవిధానము నడపుటయందు నేనెంతమాత్రము స్వతంత్రుఁడనుకాను. నాహృదయ మీశ్వరాధీనమై పోవుచున్నది. దానినెంతమాత్రము మరికట్టఁజాలను. రామసంకీర్తనమును వదలి నేనొక్కనిముసమైనను నిలువఁజాలను. మీతో సంభాషించుటవలన సంభవించిన యీ సంకీర్తనవిఘ్నమున క్షణమున నాహృదయ మెంత పరితపించుచున్నదో యాదైవమే యెఱుంగును. ప్రపంచకేచ్ఛలతోఁ గూడినవానికి ధనాశగాని రామసేవాసక్తుఁడనగు నాకు కాంచన కంటకములు సమానమనియే తోఁచుచున్నది మరియును.

గీ. ఇలదరిద్రుఁడౌ దానవి ◆ హీనతఁగని
దానపొట్టకై పాప కృ ◆ త్యములఁ జేసి
చచ్చి తిరిగిదరిద్రుఁడై ◆ జననమంది
పాపియగు నిదియె యదాన ◆ ఫలముతండ్రి.

అదియునుగాక,

"ఆ. వె. జరయుమృతియు లేని ♦ జనునట్లు ప్రాజ్ఞుండు
ధనము విద్యఁ గూర్పఁ ♦ దలఁపవలయు
ధర్మ మాచరింపఁ ♦ దగు మృత్యుచేఁ దల
పట్టి యీడ్వఁబడిన ♦ వాఁడు వోలె."

అనునార్యోక్తిననుసరించి తాను చేసినధర్మమే తనకు దక్కు-నను భావమును గుఱుతెఱుఁగక పరమేశ్వరుండగు శ్రీరాముండు నాకిచ్చిన యైశ్వర్యమును బ్రహ్మార్పణముగా వినియోగింపక దాఁచిపెట్టుటయే మంచిదను పద్ధతి నవలంబింపలేదనియూ నా యందు తాము వెదకినతప్పు.

రంగ—అదియొక పెద్దనేరముగ నేను వక్కాణించితినా. నీవెంతమాత్రము ముందు చింతలేనివాఁడవగుటచే యందలి కష్టములు నీకుఁ దెలియకున్నవి నీకు సంభవించిన యీ ద్రవ్యహీనతవలన ముందు కావలసిన కార్యక్రమమును నడపుటయెట్లాయని తలంచుచున్నాను.

గోప—అందులకైనన్నేమందురు? నాకిప్పుడేమి కర్తవ్యమును బోధించెదరు?

రంగ—అట్లు త్రోవలోనికి రమ్ము. నీవు ముమ్ముందు కావలసిన కార్యములకై యెంతయో ధనము కావలయును నీవు తెలివిలేనివాఁడవు కావు. విద్యావిహీనుఁడవు కావు. కాన నీవింకనైన నేదియో యొక యుద్యోగమునకై ప్రయత్నించుచు నీవ్యర్థకాలక్షేపమును కొన్ని దినములవరకు మానివేయవలయును.

గోప—అయ్యో! ఏమంటిరి? నేను వ్యర్థముగ దినములను వెచ్చించుచుంటిననియా! మీకిట్లు తోఁచుటెంతయు నా దురదృష్టము. కాని యట్లుండనిండు. నన్నేమి చేయుమని ప్రబోధించితిరి? ఏదియైన నుద్యోగమునకై ప్రయత్నింపుమనియా! అట్టి యుద్యోగమన నేమి?

రంగ—ఎవ్వరైన నొకప్రభువునొద్దగాని లేక నొకజమీందారునొద్ద గాని తగినరాజకీయవృత్తిని గాలముఁ గడపుచు వారికిఁ జేదోడుగానుండి వారొసంగువేతన సాహాయ్యమువలన సగౌరవముగఁ గాలము వెళ్ళించుటయే

గోప—మీకేఁ జెప్పఁగవాఁడను కాను. అయినను నన్ను మన్నింతురుగాక తండ్రీ? మీరీవిషయమున నెంతయుఁ దప్పుఁ దలంచితిరి మీరన్న చెన్నటికి నుద్యోగము కానేరదు అయ్యది యధమయోగ మనంబడును

గీ. జననమందినందులకుఁగా ♦ జానకీశ
చరణకమల సేవాభాగ్య ♦ సత్ఫలాప్తి
నందుటయెగొప్ప యుద్యోగ ♦ మగును గాని
యధమవృత్తుల నిటుపల్క ♦ నగునె మీకు

ఇంతసేపటినుండియు మీరేమో మహత్తర విషయముఁ జెప్పెదరని తలంచుచుంటి నిదియేమయా! ప్రభుసేవయని మీరేమోదానికి గౌరవపదవి నిచ్చుచున్నారు కాని విచారించి చూడ నాకు దానికన్న నీచమైనది వేరొకటియు లేనట్లు తోఁచుచున్నది. అదియునుగాక దైవము మనకు జన్మనొసఁగినప్పు డిచ్చిన స్వేచ్ఛను గోల్పోయి సేవకవృత్తి [illegible] పేటికార్హులము?

మ. జననంబందినదాది దైవము మహా ♦ స్వాతంత్ర్యసామర్థ్యముల్
మనకిచ్చెంగద దాని వీడి కడుదు ♦ ర్మార్గంపు దుర్దాస్యవృ
త్తిని జీవించుచు నాత్మతత్త్వమును గు ♦ ర్తింపంగ నిస్సత్వులై
మనుటే గౌరవమంచు నెంచితివె ధీ ♦ మంతా! మహాత్మా! ఔరా

న్యాయవిహీనమై మహాపాతకాలవాలమైన యుద్యోగమునా నన్ను జేయుమనుచుంటిరి కడచినదినములే మనవికాని రాను

న్న గడియయైనను మసది కాదని తలంచుకొనవలసిన విషమ సంధిలో మిగిలినకాలమైన దైవచింతనముఁ జేసికొనుచు పరమార్థము కొఱకుఁ బాటుపడవలసినది లేకపోగా శరీరముమ్రు కుని రాజులాజ్ఞాపించు యేదపాపకార్యమునకైన సిద్ధపడి ప్రజావిరోధులై పరమపాపులై కాలముఁ గడపవలయునా! జనకా! వేయిమాటలేల

సీ॥ ప్రభువు చెప్పినయప్పు ♦ పాపకార్యంబైన
బద్ధుఁడై యాచరిం ♦ పంగవలయుఁ
దనస్వామి సెలవైనఁ ♦ దగనిసాక్ష్యంబైన
సంశయింపక పల్క ♦ సాగవలయు
ప్రభుసేవకులకగా ♦ పాపకరంబైన
గోహత్యకైనను ♦ గూడవలయు
లజ్జాభిమానంబు ♦ లను సదాత్యజియించి
చెడ్డపనులకుగాఁ ♦ జేరవలయు

గీ॥ నంతెయేటికి నిరంనాజ ♦ యైనయెడల
ము చిన్నపెద్దల నిరానాడి ♦ మానహైన్య
మునకు రోంగక నీచవృ ♦ త్తినసి సతము
బీదవారలఁ బీడింప ♦ వెడలవలయు.

ఒక్క నేల చిన్నిపాపంబుల కొడిఁగట్టి యేనీచమునకైన సిద్ధపడి కుడియుమయా రోదనముల వదలి వారి వెంపుపాటల ముఖస్తుతులఁ జేసికొనుచు వారి యుప్పవచ్చినట్లు ప్రాణభోగములఁ గాంచు వారియంనుఁ దినగా నగు జీవను వారికి నెనక యుఁ దెప్పటికిని సాంత్వక మాత్ర చిమయు. ఇహమూ పరమూ! ఏమిలాభమని యిట్టిపని కొప్పుకొనుమనుచున్నారు?

రంగ—ఓహో! ఏదియో పెద్దగాథయెత్తికొంటివే? నేఁటికాలము కాలమునకు రాజకీయోద్యోగవృత్తి దూష్యమని పల్కుటగా

నీవొక క్రొత్త సిద్ధాంతివి బయలుదేరితివిగా? అందరును నీవలె స్వాతంత్ర్యమని ముక్కలుపడినచో రాజకీయతంత్రము నశించిపోవలసినదే. ఎవరికి వారే స్వాతంత్ర్యులై విప్లవించిన రాష్ట్రమంతయుఁ గల్లోలముల పాలుకావలసినదే? దానికేమి లే! యిష్టములేనిచట్ల నన్నియు సహించి కాపాడుచుండుట కావలయునన్న ధర్మాత్ములగు ప్రభువులే లేకపోయినారా యేమి?

గోప—తండ్రీ! ఆగ్రహింపకుఁడు. నూటికొక్కఁడైన సన్మార్గసంచారి యగు ప్రభువు సహస్రవాయసమధ్యగత పికమువలె నుండక మానఁడు. కాని యట్టివాఁడు మనకెట్లు లభించును? నలువైపుల నెటువీక్షించినను కుత్సితులగు వారలే ప్రభువరేణ్యులై ప్రకాశించుచున్నారు. "రాజానుమతే ధర్మః" అనునట్లు వాని కిడుచున్న యుద్యోగులు తమ యేలికనే మంచివాఁడనిపించుచున్నారు. రాతుకోలంద గజ్జునను సామ్య మిట్టిదేగదా?

రంగ—అట్లయిన రాజకీయ కర్మచారులందరు పాపులనియా నీయభిప్రాయము?

గోప—జనకా! సత్యమైన నమ్ము. నిష్పక్షపాతముగా [illegible] మాట. ఈ దినములలో రాజకీయోద్యోగులు ధర్మ[illegible] విచక్షణ స్వార్థ[illegible] [illegible] భూతదయ [illegible] [illegible] [illegible] చిన్నారు [illegible] ముదయము [illegible] నాటమిత్రులు [illegible] వారి యాసుకృతి కాంచివచ్చిన వారింతమంది [illegible] సత్వరముగ వారితో మాట్లాడి వారియక్కఱందీర్చి పంపుట మే

డల తమపదవికెక్కుడ భంగముకలుగునోయను భయమునఁ గాఁబోలు వాకిట నొక్కగంట నిలువఁజేతమిచ్చి తుదకు లేదని యో మరునాఁటికి రాయిదానొసఁగియో పొమ్మనుచుగు బిచ్చ గాండ్లమీఁద వారిచూపు తీక్ష్ణమునకు మేర లేదు. నిష్పక్ష యముగ విచారించినచో

సీ. అధికార మదమున ♦ నదరిపడుచు సాటి
వారలఁగని గర్వ ♦ పడెడువారు
మర్యాదయనుమాట ♦ మదినెంచక బుధుల
నత్యంత పరిహాస ♦ మాడువారు
సన్మార్గమునఁ జను ♦ సత్పురుషులఁగని
కుబుద్ధులై కారులఁ ♦ గూయువారు
పాపకృత్యంబని ♦ భావింపకక్కటా
దేశనాశమునకై ♦ తెరలువారు

గీ. పాపమతులౌచు ప్రభువుల ♦ ప్రక్కఁజేరి
హీనజనముల కొంపలఁ ♦ దీయువారు
ఖలులు నీచులు క్రూరులు ♦ కఠినమతులు
ప్రబలుచున్నవా రుద్యోగ ♦ పదవులందు.

ఇంక రామనామ ధ్యానమన్నచో ధర్మహీనత [illegible] మాత్రి మెప్పుకొనదు. దుష్కార్యములఁ జేయదు. సంకల్పిం యదు. దుర్గుణము దుర్బుద్ధుల నెంతయుఁ గాంక్షించుకొన కామక్రోధాది శత్రువర్గంబును నాశనమొనర్చును. [illegible] యందు సత్య సాత్వికముల నిచ్చుట [illegible] కార్యార్థులై వచ్చిన వారికెడ [illegible] నామ మాహాత్మ్యంబు బోధపడదు. మఱియు

సీ. పరజాతిసేవకు ♦ పాపసంహారంబు
శ్రీరామపదయుగ ♦ సేవనంబు

గోహత్యలం జేయు ♦ కూళలఁ గడ తేర్చు
శ్రీరామనామ సం ♦ సేవనంబు
కారాగృహావాస ♦ కష్టసంతారణంబు
శ్రీరామరూప సం ♦ సేవనంబు
జన్మాంతర దురిత ♦ సంఘసంహారణంబు
శ్రీరామసత్పాద ♦ సేవనంబు

గీ. వసుధ భవపాశబద్ధులై ♦ పారతంత్ర్య
దుఃఖమనుభవించుచు సదా ♦ దుర్భరమగు
యిడుములను బొందుచున్నట్టి ♦ వెడగువారిఁ
గాచునా రామ పదసేవ ♦ క్ష్మాతలమునఁ.

అట్టి శ్రీజానకీమనోహర దివ్య పాదారవింద మకరందపానమును బరిత్యజించి రామనామ తత్త్వార్థ విచారణను వదలి,

శా. న్యాయంబున్విడనాడి దైవముఖ మా ♦ దన్యాయసాక్ష్యంబులన్
హేయంబైన యసత్యపత్రికలనన్ ♦ హెచ్చించు మన్మాత్రుఁడై
ధ్యేయంబైన రమామనోహర పదా ♦ బ్జేన్ బొందఁగ్గాలేక యీ
కాయంబున్ధరియించుకంటె కలదే ♦ కాలుష్య మీధాత్రిలో.

బ్రదికినన్ని దినములకును మనకు దైవమాహారము పెట్టుచు యున్నాఁడు. క్షణభంగురంబైన నీటిబుగ్గ వంటి యీ దేహముపై మోహమును విడనాడఁజాలక కుక్షింభరులై యీయన్యాయ కూపంబునఁగూలి యధికారులొసంగెడి పదివేలకై వారాజ్ఞాపించిన సకల నీచపాపకర హేయహింసా కార్యమ్ముల కొడిఁగట్టి యిహమున జననిందయుఁ బరమున యమబాధయుఁ బ్రాప్తించునట్లు సంచరింపవలయునా విశ్వము నశ్రయించి యెన్ని జీవములు బ్రదుకుట లేదు వానినన్నింటి నె చక్రవర్తి పోషించుచున్నాఁడు? పరమేశ్వర కల్పితమైన ఈ యనంతకోటి జీవరాసియంతయు నాహారము లేకయేఁ జచ్చుచున్నదా.

సీ. అడవిలోనుండు వృ ♦ క్షావళి నెవ్వండు
రక్షించుచుండు నీ ♦ రమ్ములొసఁగి
జలమునఁ జరియించు ♦ జంతుకోటికి నెవ్వఁ
డాహారమిచ్చి తా ♦ నరయుచుండు
వన్యమృగంబులు ♦ బ్రదుకుటకే దైవ
మత్యంతప్రేమ నా ♦ హారమొసఁగు
గాలిని జన్మించి ♦ కదలు కీటకముల
కాహారమిచ్చి కా ♦ పాడు నెవ్వఁ
గీ. డట్టి పదునాల్గులోకంబు ♦ లరయువాఁడు
లీలలోకత్రయమ్ముఁ దా ♦ నేలువాఁడు
మనలఁ గావవలయుఁగాని ♦ మనజుఁడొకఁడు
కూర్మితోఁగాచుననుబుద్ధి ♦ కూడదిఁకను.

కావున మనకావ్యాపారము తగదు. నామనవిని విని నా వాక్యములయందుఁ దప్పులున్న మన్నింతురుగాక.

రంగ—కుమారా! ఎవ్వరైన యొక్కప్రభువు సన్మానమును బడసి పేరును బ్రతిష్ఠను సంపాదించి పాణిగ్రహణముఁ జేసికొని యొక యింటివాఁడవై యుండుమని చెప్పినందులకుగా సింగ పొడుగున చదివితివి. దానికేమి నీవిఁకఁ బెద్దవాఁడవైతివి. స్వతంత్రబుద్ధి కలిగెను. నీకు నే నేలబోధింపవలయును? చెప్పవలసిన నీ జననీజనకు లెప్పుడుమరణించిరో యప్పుడు నీకొరుల వాక్యములతో నవసరములేకపోయినది. యిట్టి వ్యర్థవాక్యము లాడి నీకేల కష్టముఁగల్గింపవలయును. నీయిచ్ఛవచ్చినట్లు చేయుము. నాదారిని నేఁబోయెదను. (అని మరలును.)

గోప—(అడ్డమువెళ్లి) పెద్దనాయనగారూ! నాపైకోపగించి వెడలి పోవుచున్నారా. (తనలో) ఈయనను శాంతింపఁజేయకున్న విధిలేదు. (ప్రకాశముగా) నేనిప్పుడు తమతోమనవిచేసికొని

నది నావిషయమేయని తలంచితిరా? లేదు లేదు. దేశకాల పాత్రముల ననుసరించి దానిస్థితి యిప్పుడిట్లున్నదని మీకుఁ దెలియపరచితినిగాని నేనుద్యోగముఁ జేయనంటినా యేల నాపైని కోపము?

రంగ—నాయనా! నాకుఁ గోపమెంతులకు? నేనెవ్వరిపై కోపింప వలయును. నేనెన్నటికైన నీయభివృద్ధిని గోరినవాఁడనగుటచే నీతోనింతగా నొక్కిచెప్పవలసివచ్చినది. లేకున్న నాకేల. నీ విప్పుడన్నమాట నిశ్చయమేయా లేక నన్ను సమాధాన పరచుట కిట్లనుచున్నాఁడవా?

గోప—దానికై మీకింత చింతయేల సమయము వచ్చినప్పు డట్లే యొనర్చెద. తాము నిశ్చింతతో నుండుడు.

రంగ—అట్లయిన సరియే (నిష్క్రమించుచు) ఎట్లయిన శ్రమపడి వీనికొక యుద్యోగము లభించుసూత్ర మాలోచించినఁగాని వివాహము కానేరదు ఈ రెండుకార్యముల నెఱవేర్చితినా నా తలపైని బరువువదలిపోవును నేనిందుంగూర్చి వీనిమేనమామ లైన యక్కన్న మాదన్నగార్లతో యోజించెద. (వెళ్ళును.)

గోప—చూచితివా వెంకటేశం! మాపెద్దనాన్నగారి కెంతకోపము వచ్చినదో.

వెంక—నీవిఁకముందు పెద్దరాజకీయ కర్మచారివగుదువు కాఁబోలు'

గోప—వెఱ్ఱివాఁడా! ఎంతతప్పుఁ దలంచితివి? ప్రాణాంతకమగు బాధ సంభవించినను రామభజనమునకు భంగమురానిత్తునన కుంటివా? ఇట్లే మాపెద్దతండ్రిని సమాధానపరచుచుఁ గాలమును వెళ్ళించెద.

వెంక—నేఁడిక్కడికే కాలహరణమైపోయినది. ఇంకొక్కఁడవు రామ కీర్తనమునుసల్పి యిండ్లకేగుదము

గోప—అట్లనేకానిమ్ము.

(4 వ అనుబంధము.)

వెంక—చెలికాఁడా! అదేమిచిత్రమోకాని రామకీర్తన మొనర్పవల యునని తలంచినంతసేపు నాహృదయ మవాఙ్మానసగోచరావ స్థకుఁజిక్కుచుండును.

గోప—అదే తన్మయత్వలక్షణము.

(రామకీర్తన మొనర్చుచు కబీరుదాసు ప్రవేశించును.)

(5 వ అనుబంధము.)

గోప—(అంజలిబద్ధుఁడై) మహానుభావా! మిమ్ముంగాంచిన మహాత పస్సంపన్నులని తోఁచుచున్నది. తమ పవిత్రనామాక్షరములఁ దెలిపి ధన్యునిగావింపుఁడు.

కబీ—కుమారా!

గీ. సకలభోగంబులవదలి ♦ సంగహీన
సాధుసాంగత్యమునుగోరి ♦ జగతిలోన
రఘుకులేశ్వరుఁగొల్చి నే ♦ బ్రదుకువాఁడ
వసుధ భక్తకబీరునాఁ ♦ బరగువాఁడ.

సాధుసంగతినపేక్షించి ప్రపంచకసౌఖ్యములఁ బరిత్యజించి నిరంతరానందమయంబైన రామభక్తిసామ్రాజ్యమును బరిపా లించు తలంపుతో దేశాటనమును సల్పుచుందును.

గోప—మహాత్మా! ధన్యుఁడనైతిని నిరుపమానమైన పాపరహితమైన తమపవిత్రచరిత్రమును సాధువులు హరికథారూపంబున గాన మొనర్చుచుండఁ గర్ణరసాయనంబుగ వింటిని నేఁడు మిమ్ముఁ గాంచితిని. నాపాపములన్నియు నశించె. నన్నుఁ దమశిష్యకోటి లోఁ జేర్చుకొని ధన్యునిజేయవల్తయును.

కబీ—వత్సా ! సకలలోకరక్షకుండైన శ్రీరామచంద్రుని దివ్యమహిమను దెలిసికొనుట కెవ్వరికిని శక్యముకాదు. అతనిసంకల్పమే లేనియెడల నేనునీవద్దకు నేఁడిట్లువచ్చుట సంభవింపదు. నీవెగోత్రజుఁడవు నీయింటిపేరేమి ?

గోప—సాధువర్యా! నేనాత్రేయసగోత్రజుఁడను కంచర్లోపనామకుఁడను. లింగన్నమంత్రి కుమారుఁడను రామనామముపదేశించి నన్నుఁ దరింపఁజేయవలయును.

కబీ—బాలకా! నీముఖమునుపలక్షించినయెడల పరమభాగవతోత్తమ లక్షణములన్నియుఁ గానవచ్చుచున్నవి. నీవుకొలఁదికాలములో గొప్ప భక్తుఁడవయ్యెదవు. నీవిప్పుడు నావాక్యములను శ్రద్ధతో నాలింతువుగాక.

సీ. త్రికరణశుద్ధిగ ♦ దినదినంబునను రా
మధ్యానమును జేయ ♦ మరువకయ్య
సకలచరాచర ♦ జంతువస్తుసమితి
దైవరూపంబని ♦ తలఁపుమయ్య
కష్టసుఖములకుఁ ♦ గదలనీయక మదిన్
నిఖిలేశ్వరునియందె ♦ నిలుపుమయ్య
ప్రాణికోటులదయా ♦ భావుండవై చూచి
సర్వసమత్వము ♦ న్సలుపుమయ్య

గీ. ఎన్నికష్టముల్గల్గిన ♦ నింతయేని
మనమును జలింపనీయక దినకులేశు
భక్తియుక్తుఁడవైనీవు ♦ పాడుచున్న
కొలఁదికాఁ ముగోనె చే ♦ కూరు ముక్తి.

విశ్వమంతయు రామమయము ఈకన్పట్టుచున్న జంగమస్థావరాత్మకమైన జగమంతయు శ్రీరాముని సంచారప్రదేశము అతల వితలాద్యధోలోకములయందు భూర్భువరాద్యూర్ధ్వ


లోకంబులయందును నీవెచ్చట వెదకిచూచినను రాముఁడుండని ప్రదేశము నేర్పరుపఁజాలవు. సకలజగత్కళ్యాణప్రదుఁడైన కారణభూతుఁడైన యావేదాంతరాముని మహిమలు వచింపనలవికానివి. సమీరసుతుఁడగు మారుతి యామహానుభావునిపాద సంసేవనమువలన సకలకార్యసిద్ధి ప్రదుఁడయ్యె. గిరిజారమణుండైనఁ పరమేశ్వరుఁడేమహామంత్రజపమున మైమరచి సొక్కిసోలుచుండునో యట్టి పవిత్రతారకమంత్రానుష్ఠేయుఁడు రాముఁడనితలంపవలయును. ఈరామనామతత్త్వార్థమును గుర్తెఱుంగుటయే యద్వైతసిద్ధికి మూలకారణము కావున నేఁటినుండియుఁజక్కగ ద్వితీయాశ్రమధర్మంబును నెఱపుచు సమస్త గృహస్థధర్మములఁ బాలించుచు శ్రీరాము నెడ తెగని భక్తి భజించితివేని సమస్త బాధలును గృహకల్లోలములును రాజదండనములు నిన్నేమియుఁజేయవు ఇటురమ్ము పరమపవిత్రమైన రామతారక షడక్షరీమహామంత్రము నుపదేశించెదను. తజ్జపమున నీవు ధన్యుఁడవయ్యెదవు. (చెవియందుపదేశించును.)

గోప—(పాదములపైఁబడి) మహాత్మా! నీవు నన్ననుగ్రహింపవచ్చిన రామచంద్రుఁడవుకాని మానవమాత్రుఁడవుకావు భవదీయదివ్యోపదేశమునకు గురుదక్షిణగా నాశరీరమున ధారవోయుచున్నాను.

(6 వ అనుబంధము)

(నమస్కరించుచుండఁ దెరపడును.)





ఓమ్.

శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః.

భక్త రామదాసు

అను

రామదాసు విజయము.

ద్వితీయాంకము—ప్రథమరంగము-గృహబహిర్భాగము.

(పాడుకొనుచు గోపన్న కూర్చుండియుండును.)

(7 వ అనుబంధము.)

గోప-సీ. ఇదియేగదాజన్మ ♦ మిలలోనఁదరియింపఁ
దగుసాధనంబయి ♦ తనరియుండె
ఇదియేగదామోక్ష ♦ మింపొందఁగాంచఁగఁ
జక్కనిమార్గంబు ♦ జగతిలోన
ఇదిగదా శ్రీరాము ♦ నెదలోభజింపఁగ
ననువైనతెలివయ్యె ♦ నవనిలోన
ఇదియేగదాపూర్వ ♦ కృతపుణ్యవశమునఁ
దగనేకరించిన ♦ ద్రవిణగరిమ

గీ. భాగ్యవశమున జన్మమీ ♦ వసుధలోన
ధన్యులనుగాంచె నద్దిరా ♦ ధనముతోడ
విషయసౌఖ్యమ్ముతోడను ♦ వెదకి చూడ
లేదు సంబంధమింక నాకు ♦ లేదు లేదు.

భళిరా ! ఏమి నా భాగ్యము. ఆమహానుభావుఁడగు కబీరు వచించినట్లు పరమేశ్వరుండగు శ్రీరాముని యనుగ్రహ మేనాఁటి కెవ్వరిపైఁ బ్రసరించునో యెవ్వ రెఱుంగుదురు ? ఆజగత్కళ్యాణ సంధాయకుని యనుగ్రహమే లేకున్న నాకీసమయమున నలభ్యయోగముగ నప్రయత్నముగ సద్గురుఁడు లభించుట యుఁ బేదకుఁ బెన్నిధి దొరకినట్లు క్షుత్పిపాసాపీడితున కన్నపానీయములు లభించినట్లు మరణాపన్నునకు సంజీవిని లభించినట్లు మార్గము లభింప కల్లాడుచున్న నాకు రామతారక మహామంత్ర మా మహాత్మునివలన దొరకునే. ఇదంతయు దైవయత్నము కాక వేరేమున్నది ? ఇంక నేను సమస్తాశాపాశంబులను ఖండించి సుఖేచ్ఛలఁ బరిత్యజించి మనస్సును జలింపనీయక పరిపాలితాఖిలస్వధర్ముండనై జపతపస్స్వాధ్యాయానుష్ఠాన తత్పరుఁడనై శ్రీరాముని దివ్యమంగళవిగ్రహమును జిత్తమున ధారణ మొనర్చి యారఘురాముని, ఆశ్రితావనతత్పరుని, లోకైకరక్షకుని, పరంధాముని, యానందధాముని, వేదాంతరాముని, త్రిజగత్కళ్యాణ సంధాయకుని, నీలమేఘశ్యాముని అయోధ్యాపురవినిర్మలభర్మమయ నిజాలయగర్భాంతర్విహారిని, జనకతనయామానస సరసీరుహ భాస్కరుని, దిగంతవ్యాప్త తేజోవిరాజమాన మకరకుండల ప్రభాసహిష్ణుని, వసిష్ఠభరద్వాజగౌతమాది బ్రహ్మర్షిగణ దహరాకాశసంచారుని, లోకకంటక సకలదానవాన్వయ విరాముని పరమాత్ముని శ్రీరాముని నామపారాయణ మొనర్చుచు దినములను వెళ్ళించినయెడల నాకోర్కెయీడేరదే నా సంకల్పము

కొనసాగదే ఆమహానుభావుఁడు నన్నునుగ్రహింపరాఁడే. ఇంకేల సంశయము ? ఇదియే నిర్ధారణము ఓరామచంద్రమూర్తీ !

మ. గతినీవేయనినమ్మితి న్మనమున ♦ గల్యాణదానన్నిఁకే
గతివీక్షించెదొ నాశరీరమును సం ♦ కల్పించితిన్నీకునై
నతభక్తాన్వయనీదుసేవలకునై ♦ నారాయణా నన్ను స
మ్మతితోఁ బ్రోవగ జానకీరమణ ర ♦ మ్మాదీనచింతామణీ.

నాశరీరమును నీయధీనమును జేసితిని. నీకుఁదప్ప తదితరము నకు నాహృదయరంగమునఁజోటీయను. నన్ను గాపాడు భారము నీదే.

ఉ. చూచెదనామనంబున వి ♦ శుద్ధమతిన్ భవదీయరూపము
న్నాదుమనందునీదయకు ♦ గా బహుభంగుల నీధరిత్రిలోఁ
బ్రోచెద వేనిరమ్ము నను ♦ పూర్ణకృపామతిఁ జూడుమచ్యుతా
కాచినకావకున్నకల ♦ కాలముభారము నీదెరాఘవా.

(రంగనాథం ప్రవేశించును)

రంగ—గోపన్నా ! ఒకమాఱిటు రమ్ము

గోప—(ఉలిక్కిపడి) పెద్దనాన్నగారు ! మీరెప్పుడు వచ్చితిరి ?

రంగ—ఈజాబేమో చదువుమునాయనా!

గోపన్న—(జాబు విచ్చి) మహారాజశ్రీ కంచర్ల రంగనాథం బావ గారికి

తాము వ్రాయించినజాబు చేరినది. మాయక్కయగు కామాంబకు లేక లేక యొక్కకుమారుఁడు కల్గుటయు వాని పసితనమందె వారు చనుటయు విచారకరము అతఁడైన సల్వూ రివలె కాక విరక్తుఁడై సంచరించుచుండెనని మీవలన వినుట వలనఁ గడుచింతగానున్నది మీరువ్రాసిన విషయముంగూర్చి

నేనాలోచించుచునేయున్నాను. అతని నెట్లయిన నొక్కమాఱు నా వద్ద కంపవలయును.

మాదన్నవార్తలు.

(తనలో) మాపెద్దతండ్రి గట్టి పట్టుదలయే వహించినాఁడు.

రంగ—గోపన్నా ! నీవు కతిపయ ప్రమాణముల గోల్కొండకుఁ బోయి నీమేనమామగారిని కలిసికొని రావలయును.

గోప—అయ్యా ! అట్లే పోయివచ్చెదను.

రంగ—నీకు త్రోవఖర్చునకగు వ్యయము నొసంగెదను. నీవాలస్యము సేయక పోవలయును (నిష్క్రమించును.)

గోప—అక్కటా ! నాకిదేటి సంకటము వచ్చెను. శ్రీరామచంద్రా ! నాయానందరస ప్రవాహమున కడ్డుకట్టను వైచితివా ? నేనిప్పుడు గోల్కొండ కేగిన యెడల నామేనమామ నన్నొక యుద్యోగమను ఘోరపిశాచము బారికిఁ ద్రోయక మానడు. నేనిప్పుడేమి చేయవలయును ? ఓయుద్యోగమా ! ఓసేవక స్వాపారమా ! దేశకాలపాత్రముల ననుసరించి నీచరిత్రమెంత నీచమైపోయినది.

సీ. పరమ పండితునైనఁ ♦ బడఁగొట్టి తలయూచి
విడువక యాసఁగ ♦ ల్పించినావు
చేరినతోడనే ♦ చెలఁగి నెత్తికిఁజేరి
మించిన గర్వమె ♦ క్కించినావు.
ప్రభువులు కుటిలులై ♦ పడఁద్రోసినను పట్టి
వ్రేలాడు బుద్ధిఁజూ ♦ పించినావు
సర్వనాశనమును ♦ సంకల్పముంజేయ
మంచిగా మదికిఁ దో ♦ పించినావు
గీ ధరను బెద్దమ్మ దారిద్ర్య ♦ దశనొసంగ
ధనమునకు గడ్డిఁదిన్పింపఁ ♦ దలఁచినావు

ముందునకుఁ ద్రోయఁజూర్వట్టు ♦ మందులైరి
నిన్నుఁగోరినవారు బా ♦ నిసపుతనము.

[వెంకటేశము ప్రవేశించును.]

వెంక—మిత్రమా! ఒంటిగఁ గూర్చుండి యాలోచించుచుంటి వేమి?
గోప—ఏమియును లేదు. ప్రయాణము దగ్గరకు వచ్చినది.
వెంక—ఎక్కడికి ప్రయాణము?
గోప—గోల్కొండకు.
వెంక—ఆకస్మికముగ నీప్రయాణ మెట్లు సంభవించినది.
గోప—ఇదంతియు మాపెద్దతండ్రిగారి ప్రయత్నఫలితము
వెంక—ఓహో! ఇదియాసంగతి. నీవిప్పుడేగునది మీమేనమామ గారి యొద్దకేయా?
గోప—అందులకు సందేహమా
వెంక—మీరింకమీఁద రాజకీయోద్యోగులు కాఁగోలు
గోప—చెలికాఁడా! మనోవ్యాకులముతోనున్న నన్ను మరింత వెక్కి-రింతువేల?
వెంక—పోనిమ్ము. నీప్రయాణమిప్పుడు నిలుపుకొనరాదా
గోప—మిత్రమా! అదెంతయు సరియైన యోజనముకాదు.

గీ. చిన్ననాటనుండియు నన్ను ♦ బెంచినట్టి
పెద్దతండ్రి మాటలను నే ♦ వినకయున్న
నెంతనొచ్చునో యాయన ♦ హృదయమంచుఁ
దల్లడిల్లుచు నున్నాఁడ ♦ యుల్లమందు.

అదియునుం గాక మఱొక్కసంగతి కలదు. తానీషారొక యెత్తు మామామయ్య మాదన్నగారొక యెత్తని ప్రతీతికలదు. తానిషాగారి సంకల్పమునకైన యొకప్పుడు భిన్నముండును. కాని మాదన్నగారి యాజ్ఞకుఁ దిరుగులేదు. ఆయనకు పట్టు

దలమేయున్న నేను వెళ్ళకయున్నఁ దానైనరాఁగలఁడు. పెద్దల కేలఁ గష్టము కల్గింపవలయును? నేనే వెళ్ళివచ్చెదను. అన్నింటి కిని రాముఁడే కలఁడు.

వెంక—అట్లయిన నేనును నీవెంటనే వచ్చెదను. మరల నెన్నిదినము లకుఁ గలసికొందుమో తెలియదు. మన మిత్రులతో నొక్క మాఱు కూడుకుని కోవెలకేగి రామసంకీర్తన మొనర్చి వారి తోఁగూడ నీవృత్తాంతమును జెప్పి వెడలిపోవుదము.

గోప—నీవుచెప్పినది బాగుగానున్నది.

(8 వ అనుబంధము)

(ఇరువురు నిష్క్రమింతురు)

ద్వితీయ రంగము.

(మాదన్నగారి కచేరీసావడి)

(అక్కన్న మాదన్నగార్లుపవిష్టులై యుందురు)

అక్క—సహోదరా ! నిన్నటి దినమున హుజూరు తీర్పుచెప్పిన యభి యోగములో దోషహాని నిర్ధారణసేయుట సామాన్యబుద్ధికి సాధ్యమైన కార్యము కాదు.

మాద—సామాన్యబుద్ధి కసాధ్యముకాని సూక్ష్మబుద్ధి కెంతమాత్రము సాధ్యముకాదు దురపవాద సంభూతక్లేశముచే మనోవ్యాధి పీడితుండై నిలువఁబడిన వానికిని సాపరాధుఁడై తననేరము మాసిపోవలయునని లేనిధైర్యముఁ దెచ్చుకొని నిలువఁబడిన వానికిని భేదము కనిపెట్టుట విమర్శనబుద్ధి కసాధ్యమైనకార్య ముకాదు. కనుకనే విమర్శనశక్తిలేనివాఁడు న్యాయాన్యాయ విచారణ కెంతమాత్రము తగనివాఁడు. ఇట్టి విషమసంకటము

ంయందు మనతాసీషాయొక్కబుద్ధి పాదరసమువలెనే పారుచు ఆయనవిధించు శిక్షలయందెన్నఁడును నిరపరాధులు బాధింపఁబడి యుండలేదు. పక్షపాతబుద్ధి యిసుమంతయుఁ గన్పట్టక వేమేల నాయనకు హిందువులును మహమ్మదీయులు నొక్కటే చూపు. ఏది? ఈకాలమునఁ బ్రభువులమని చెప్పుకొని పిలుపించు వారలలో నొక్కనికైన న్యాయాన్యాయ విచక్షణ మొక్కటి యే పరీక్ష వీక్షించినను

సీ. పరిపాలనపుసౌఖ్య ♦ పటిమ నెంతుమటన్నఁ
గన శోకరవములు ♦ వినఁగవచ్చు
సకలజాతిసమత్వ ♦ సాభాగ్యమా హైంద
వ జనులకును శాంర ♦ ఎంబులేదు
శాసననిర్మాణ ♦ సౌకర్యమెంతుమా
స్వార్థపరత్వంబె ♦ ప్రబలియుండె
వర్ణాశ్రమాచార ♦ పాలనమాయన్న
జాతిసాంకర్యమే ♦ సంభవించె
గీ. జనులకబ్బిన సౌఖ్యమా ♦ సన్నగిల్లె
ఎన్నలేని దరిద్రమా ♦ హెచ్చిపోయె
దీనజనములుకనులకుఁ ♦ గానరారు
అక్కటా వీరలాప్రభు ♦ లవనిలోన.

అక్క—తమ్ముఁడా! భారతీయులకు నిర్భాగ్యపుదశ పట్టుకాలము సమీపించుటచే నేటికాలమునకు భారతీయ స్వరాజ్యలక్ష్మి హైందవులవదలి తదితరులను వరించినది. అంతమాత్రమునకే పరిపాలనాది సౌకర్యములెట్లలవడును. వనిత పురుషవేషమును ధరించినంత మాత్రమున మగవాఁడగునా వాతలను వేసికొని నంత మాత్రమున శృగాలము వ్యాఘ్రమగునా మొరుగుట

నేర్చినంత మాత్రమున కుక్క మృగరాజగునా రాజ్యమబ్బినంత మాత్రమునఁ బ్రతివారును రాజులగుదురా ?

మాద—అదొక్కటియేకాదు పరిపాలనకైఁ గడంగెడివానికున్న భారము వేరెవ్వరికిని లేదు

గీ. రాష్ట్రసంరక్షణాది భా ♦ రంబువదలి
వ్యసనసప్తకంబునకును ♦ బద్ధులగుచు
రాజనామంబు తమకువ్య ♦ ర్థంబు కాగ
దినములనుపుచ్చుచున్నారు ♦ ఘనులమనుచు.

ఒక్కసామాన్య సంసారి నేరమొనర్చినయెడల దానినెట్టివాఁడును సరకుసేయఁడు. స్మరణకైనఁ గొనఁడు. అదియే ప్రభువగువాఁడెంత స్వల్పనేరమొనర్చినను అయ్యది వీధికి రాక మానదు తననోటిమాటకుఁ దనచేతి ఖడ్గమునకుఁ దనబుద్ధి నిపుణతకుఁ దనసకలజాతి సమత్వమునకుఁ దనధర్మపరిపాలనమునకు బద్ధులై యనేకలక్షలకొలఁది కోట్లకొలఁది జనులాధారపడియున్నారు. తనచరిత్రము నాదర్శముగాఁ గైకొన పెక్కుమంది రాజపుత్త్రులు, తనకథను ప్రధానకావ్యముగా వ్రాయఁ బెక్కుమందికవులు వేచియుందురు. లెక్కకు మించిన కన్నులా ప్రభువును నిరంతరము వీక్షించుచుండును. ఇట్టిస్థితియందు రాజైనవాఁడెంత సమర్థుఁడైనచోఁ దన ధర్మమ్ముల్లను నిలుపుకొని జనామోదమునకుఁ బాత్రుఁడుకాఁగలఁడో యోజింపుఁడు. నిశ్చయముగ రాజైనవాఁడు

సీ. వర్ణాశ్రమాచార ♦ పరమ ధర్మంబుల
సంరక్షణముఁ జేయ ♦ సాగకున్న
అఖిలజనామోద ♦ మైన సత్కృతముల
హితమతితోఁ జేయ ♦ నెంచకున్న

దుష్టశాసనముల ♦ సృష్టించి జనులను
బీడించువాఁ డొకఁడు ♦ వెడలియున్న
మాయఁజాలని పన్ని ♦ మొత్త్రియటంచేష్టు
బీదలపైఁగట్టి ♦ వెడలియున్న

గీ. జనవిరోధమునైనను ♦ సరకుఁగొనక
స్వేచ్ఛగా సిలనేలఁగ ♦ వెడలియున్న
నార్తజనులను బాలింప ♦ నరుగకున్న
నారకమొకాక వానికి ♦ వేగుకలదె.

అక్బరు—మన కుతుబ్షాయందు వెదకిన నిట్టిగుణము కన్పడదు. ఎంత దేశమును బాలించుచున్నవాఁడు? ఎందరు హైందవ మహమ్మదీయులఁ బాలించుచున్నాఁడు? ఎంతకీర్తిని సంపాదించెను. వానిపట్టి యిట్టివాఁ డిట్టి సన్మార్గగామియని నిరూపింపగలవాఁ డెవ్వఁడేని కలఁడా? రాష్ట్రదురవస్థ యిట్లు ప్రబలుటకు మఱియొక కారణము కలదు. ఇప్పటికి సమకాలీనులగు మహమ్మదీయ ప్రభువుల కందరకిని బ్రహ్మద్వేషము వృద్ధిఁజెందినది. ఎవ్వరైన నొకరిద్దరు కొంచెము హిందువులమీఁద నభిమానము కలవారున్నను వారలంఘిరు ఫాదుషావారి ధాటికి వెరచి తమయభిప్రాయమును వెలికి రానీయరైరి. అదృష్టమున్న సకల భోగములబ్బును కాని యాత్మగౌరవ మబ్బునా యన్నట్లు తంత్రములఁ గల్పించియో, యాశలఁ జూపియో, యిచ్చకము లాడియో, మోసముఁజేసియో, దేశమును మాత్రము స్వాధీనపరచుకొనిరి కాని యంతమాత్రముననే పరిపాలనాది సౌష్ఠవములలవడునా? ఈతత్త్వ మెఱింగిన తానిషా యా బ్రహ్మద్వేషమును వదలి రాజనీతిజ్ఞత విద్యాధురంధరత్వము రాజ్యశాసన విధానము మొదలగునవి బ్రాహ్మణుల జన్మప్రభృతి సంభవించిన ధనమని తెలిసికొని యట్టివారిని మంత్రులనుగా నుంచుకొనుటయు

వారువీరనః భేదములేక సమస్త జాత్యైక్యత కలిగియుండుటచే గోల్కొండరాజ్యము రామరాజ్యమనఁదగియున్నది. ఈసూత్రము నాది నగ్బరుచక్రవర్తియే గ్రహించెను నేఁటికి మనతానీషా యీయాచరణలోఁ బెట్టెను.

మాద—అన్నయ్యగారూ ! మీరు మిక్కిలి పొఱఁబడు చున్నారు. అగ్బరునకును కుతుబ్షాహకును చాలవ్యత్యాసము కలదు. అగ్బరునకున్న కపటము తానీషాకు లేనేలేదు. తానెంతయో హిందువులయెడ దయగలవానివలె నటించి రాజపుత్రులెల్లరు లోఁబడ యగువరకుఁ దియ్యనిమాటల నాకర్షించి వర్ణసంకరమును గలుగఁజేసిన వారిలో నగ్బరే ప్రథముఁడు. రజపూతు వంశమునకుఁ గళంకమును గల్పించిన మహానుభావుఁడితఁడే వాని ననుసరించియే వాని సామంతరాజకీయోద్యోగులెల్లరు సంచరించి "యథారాజా తథాప్రజాః" అనున్యాయమును జూపించినారు. మీరింకను పెరటిత్రోవలోనే యున్నారు. ఈకాలపు రాజకీయన్యాయాధిపతి న్యాయవాద ప్రధానామాత్యవర్గంబునకును రాజనీతికిని కొన్నివందలమైళ్లు దూరమున్నది.'

సీ. అధికారమదమున ♦ నధిపులకడఁజేరి
యతిప్రేమనిచ్చక ♦ మాడువారు
వేలకు వేలుగా ♦ వేతనంబులనంది
దేశరక్షకులను ♦ దిట్టువారు
ప్రజలస్వార్థంబుల ♦ స్వాతంత్ర్యములనెల్ల
నాశముఁగావింప ♦ నడచువారు
తమకిష్టమైన ప ♦ ద్ధతులనుగల్పించి
జనసంఘమునకెగ్గు ♦ సలుపువారు
గీ. తమకుఁగల్గిన యధికార ♦ దర్పమునను
పేదవారలఁ బీడింప ♦ వెడలువారు

ఖలులు స్వార్థపరులు మహా ♦ కఠినమతులు
మంత్రులా ! వీరు యమభట ♦ మండలంబ.

రాష్ట్రీయ పరిపాలనకు సంబంధించిన సమస్త భాగంబుల గనిపెట్టుచు ప్రజాపరి పోషణయందును దేశాభివృద్ధికర శాసన నిర్మాణమందును సమస్త కళాభివృద్ధియందును సాటిరాజ్యముల కన్నఁ దమ రాజ్యమే మిన్నయనుచు సర్వులు జయజయ ధ్వనులు సలుప రాజకీయరంగమున సంచరింపవలసిన మంత్రి వర్గము తమ ధర్మములను బరిత్యజించినపే గాక ప్రభువులకడ జనులు చెమటబోట్టునోడ్చి సంపాదించిన రక్తబిందువులవంటి రూప్యములను లెక్కకు మిక్కిలియగు వేతనముగాఁ గొనుచు రాజుల దుస్సంకల్పముల కనుకూలముగఁ బాటఁబాడుచు వారి యిచ్చవచ్చినట్లు తాళమును వాయించుచు ప్రజాధికారస్వార్థంబుల నధికారుల వశముఁగావించుటచే దేశము దరిద్రదేవతకుఁ జిక్కఁ బాటకజనము కూటికిలేమి కడుపు మాడుచుండుటచే యలోలక్ష్మణాయని యేడ్చుచుఁ దమ మొగమున దుమ్ము తూర్పాఱఁబోయుచుండ వారిమొఱ నింతైనఁ జెవులఁబెట్టక సౌధాంతరములపై మృదుతల్పములమీఁద హాయిగ దార సుతాదులతో నిద్రించునట్టి యధికారోన్మాదులు మంత్రులగుదురా ? ఎవ్వఁడైననేమి ఢిల్లీశ్వరుఁడైననేమి బీజపురాధినాథుఁడైననేమి జనసౌఖ్యమును విచారణసేయకఁ బాలించువారు రాక్షసులేకాని రాజులుకారు.

అక్క—ఆయున్మాద మొక్క రాజమంత్రులకేగాదు. వారిచే నియమింపఁబడిన న్యాయవాదన్యాయాధికారులకుసైతము మావహించినది కాని యూరకపోలేదు. ప్రపంచమంతయు నిప్పుడు కాలానుసారముగఁ దలక్రిందుగ నడచుచున్నది. ధనమునకై ప్రతివాఁడు నుచ్చనీచములను వదలివేయుచున్నాఁడు. ఎన్ని కొంపల నార్పియైన ధనమును గూడబెట్టి మేడఁగట్టినవాఁడు

మహాపురుషుఁడు. అల్పుని మొదలధికుని వరకు నోటచెప్పునది యొకటి చేయునదొకటి ఆలోచించుచున్న దింకొకటి. పరుల కుపదేశించునవి మాత్రము శ్రీరంగనీతులు. వేయేల మేమే న్యాయవాదులమని బల్లనుగుద్ది నోరువిప్పి గుండియ లదరునట్లు వాదించు పెద్దమనుష్యులకును న్యాయమునకును సంబంధ మెచ్చటను గనుపడదు.

సీ. ధనమునార్జింపఁ బో ♦ తకునైన సభలోన
సత్పురుషుఁడని ♦ చాటిచాటి
తెనదువాఙ్మయము నెం ♦ తయు నుపయోగించి
చెడును మంచిదటంచుఁ ♦ జెప్పి చెప్పి
తనకున్న నేర్పరి ♦ తనము వెచ్చించి స
జ్జనుని దండించి దు ♦ ర్జనునిగాచి
రాజసభను నిన్ను ♦ రక్షింతుననిపల్కి
చాలధనంబును ♦ సంగ్రహించి

గీ. తుదకు నభియోగమంతయు ♦ నెదుటివాని
పక్షమైపోవ నాతప్పు ♦ వానిసాక్షి
మీఁద వైచుచుఁ జరియింతురు ♦ మేటిఘనులు
న్యాయవాదులమంచు న ♦ న్యాయలీల.

ఈవిధముగఁ దరచినకొలఁది యిసుకపాతరవలె తెగని యీ దుష్పరిపాలన పద్ధతిని మనమెంతని ఖండింపఁ గలము. ఇంతకును మన పుణ్యముమంచిది గనుక మనకట్టి దుస్సాంగత్యముతో సంబంధములేని పవిత్రమైన ప్రదేశమునఁ బడుట సంభవించినది. అదియునుంగాక రాజహృదయము మంచిదైనపుడే ప్రధానుల సదుపదేశములు ఫలించునుగాని వారి చిత్తంబులూసరక్షేత్రంబులైనపుడు తక్కినవా రేమిచేయఁ గలరు ?

(ప్రవేశము, శిరస్తాదారు రంగారావు)

రంగా—జయము మహామంత్రులవారికి.

మాద—రంగారావు ! కూర్చుండుము. ఏమిపనిమీఁద వచ్చితివి?

రంగా—కొన్ని కాగితములమీఁద తమ సంతకములు కావలసివచ్చినది. అదియునుంగాక నారాయణశాస్త్రిగారు తమ యభియోగములో న్యాయాధిపతి తనకన్యాయమొనర్చెనని మొఱఁబెట్టుచుఁ దమకు విజ్ఞాపన పత్రికను బంపుకొనియున్నాఁడు. ఇయ్యదే యాపత్రిక. తత్సంబంధములగు కాగితములనుగూడఁ గొనివచ్చితిని.

మాద—ఆ యభియోగము యొక్క స్వభావము నొక్కమాఱు చదువుము.

రంగా—(కాగితముంజూచి) నారాయణశాస్త్రి యను బ్రాహ్మణుఁడు తన పెద్దకొడుకుని పోషింపక వేళకన్నంబిడక వాకిటఁ ద్రోసి వేయ నామెలంకణములు చేయుచుండుటచే జాలికలిగి వాదినైన నేను అనఁగా కొంపలమాపు సుబ్బారావు అను నేను నాయింటికిఁ బిలిచి యన్నముఁ బెట్టించితిని. ప్రతివాదియు నతని పెద్ద కొమరుఁడును నాపై క్రోధమును వహించి కసిఁదీర్చుకొనుటకై పైన నుదహరింపఁబడిన నాటిరాత్రి వెన్నెలలో బైటపరుండియుండ నెలుపలికి వెళ్ళి వచ్చుచున్న సదరు ముద్దాయిలిద్దరును నన్ను పట్టి కొట్టి నెత్తి పగులనట్లె త్రాడి చెంబుతోఁ గొట్టినారు. నాకు వేరుదిక్కులేక న్యాయస్థానమువారిని శరణుజొచ్చినాను ధర్మప్రభువులు న్యాయముచు దయచేయఁగలందులకై కోరుచున్నాఁడను.

మాద—నారాయణశాస్త్రిగారనఁగా ?

రంగా—మావీధిని కాపురమున్న గొప్పపండితులు. తమకొరకప్పుడప్పుడు వచ్చుచుండువారు.

మాద—ఓహో! ఆయనయా ? వారుగొప్ప విద్వాంసులు. అట్టివా ఁడిట్టిపని జేయడు సరియే దానికేమి తీర్పును జదువుము

రంగా—వాదికిఁదగిలిన దెబ్బ బలమైనదని వైద్యులు చెప్పినందువలన ముద్దాయీలు నేరస్థులని తోఁచుటచే వాది పక్షమునఁ దీర్పు జెప్పడమైనది.

మాద—వాదిప్రతివాదులయిండ్ల మధ్య నెంతదూరమున్నది ?

రంగా—సుమారు రెండువందల గజముల దూరము కలదు మధ్యనైదారుగురి గృహస్థులయిండ్లు కలవు.

మాద—ఆకోడలికాపేటలో దగ్గిరబంధువులెవ్వరైనఁగలరా ?

రంగా—ఎవ్వరోయననేల పిన్నతండ్రులే యున్నారు.

మాద—ఇరుగుపొరుగువారికి నింటియెదుటవారికి లేనిజాలి దూరము నున్న యితనికేలఁ గలుగవలయును ? అదియునుం గాక నా కోడలు పెన్మిటియొక్క కాపురమును వీధిని బెట్టఁదలంచినయెడల దగ్గరనున్న పిన్నతండ్రులకేల తెలియపరుపలేదు ? ఎవ్వరికిని లేని యవసరము వీనికేల ? తప్పక నిందేదియో మోసమున్నది. న్యాయాధిపతి చేసిన తీర్పును రద్దు పరచుచున్నాను. ఈయభియోగమును విచారణ సేయుటకు నేఁటికి నాలవనాటికి గడువిచ్చితిని. అన్నిఁటికినిముందా శాస్త్రిగారిని నేనెఱుంగుదును. అతఁడు కేవలము ఋషివంటి వాఁడు. తక్కుంగల కాగితములనిటు తెమ్ము. (పుచ్చుకుని సంతకములఁ జేయఁగా రంగారావు నిష్క్రమించును)

మాద—అన్నయ్యగారూ ! చూచితిరా ? తీర్పును విధించుమార్గమెట్లున్నదో ఆబ్రిహ్మణుఁడెంతయో యమాయకుఁడు. వారికి కుటుంబ కలహములుండవచ్చును. దీనివైఖరిఁజూడ యీ కోడలొక రంపరాకాసియై భర్తతో జగడమాడి పుట్టిన యింటికి లేచిపోయి తల్లిదండ్రులకడ తనను కొట్టినట్లేడ్వగా

వారే వైరమును సాధింప నారామారావుగారి కేమాత్రమో లంచమిచ్చిపంప వాదియగు సదరు రామారావు ప్రతివాదులఁ గొట్టి యాగడబిడలో తానే చిన్నదెబ్బనో తగిలించుకుని దానికి పెద్ద కట్టుఁగట్టి వైద్యులకు లంచమిచ్చి వారిచే సాక్ష్యముఁ జెప్పించియుండవచ్చును. ఇది యొనిశ్చితార్థము. అక్కటా! న్యాయమెంతలో దగ్ధమై పోయినది.

అక్క—సహస్రాక్షులవలె వేయికన్నులఁ గనిపెట్టుచున్నను మనన్యాయాధిపతులే యిట్లొనర్చుచుండ నింకెక్కడిన్యాయము.

మాద—న్యాయాధిపతులకీనాటి కాసిరు నేతిబీరకాయవలెనున్నది

సీ. ఇవిధర్మమార్గమ్ము ♦ లివియధర్మములను
సదసద్వివేకము ♦ స్వదలివైచి
లంచంబులాసించి ♦ మంచివారలనైనఁ
గఱుదోషులనుచు శి ♦ క్షలవిధించి
నైతికాచారసం ♦ చారులమనిచెప్పి
వరదండనీతిని ♦ బారవైచి
పెక్కుముఖస్తుతు ♦ ల్వేసువులేక వచించి
పైయధికారుల ♦ ప్రాపువడసి

గీ. పదవులబ్బెనుగాయను ♦ మదముకనుల
కెక్కసంతతము వివేక ♦ హీనులగుచు
సంచరించుచు నున్నట్టి ♦ సత్పురుషులె
నేఁడున్యాయాధిపతులైరి ♦ నిక్కమిదియు.

ప్రతీహారి—(ప్రవేశించి) జయము మహామంత్రులవారికి.

మాద—ఏమి విశేషములు ?

ప్రతీ—అయ్యా ! ఇద్దరు పురుషులు వయసునకుఁ జిన్నవారు తమ దర్శనమునకు వచ్చియున్నారు. ఇది వేళకాదన మూర్ఖులవలె నిలువఁబడి యున్నారు. నేలకొండపల్లినుంచి యరుదెంచినారు

మాద—వారెవ్వరు? మా మేనల్లుఁడై యుండఁడుకద. రెండవవారెవ్వరు?

అక్క—సమ్ముఖమున రాయభారమెందులకు పిలిపింపరాదా?

మాద—ఓసీ! నాకొరకెవ్వరెట్టి వేళల వచ్చినప్పటికిని వారినాలుక పగుల పలుకరాదని చెప్పలేదా? ఇంకొకమాటట్టి కార్యము నీ ప్రతిదానికి సవాకరీ యాలకింపఁగలదు. జాగ్రత్త. పోయి వారిని గొనిరమ్ము.

(ప్రతిహారి నిష్క్రమించి వారితో సేవకులతోఁ గలసి గోపన్న ప్రవేశించును)

గోప—మామయ్యగారికి పాదనమస్కారములు (నమస్కరించును)

మాద—నాయనా! "దీర్ఘాయుష్మాన్భవ" కూర్చుండుము అన్నా! నీవుకూడఁ గూర్చుండుము. (గోపన్నను దగ్గరకుఁదీసికొని) నాయనా! నిన్నుఁజూచి చాలకాలమగుటచే నేఁడు కడసంతసముగా నున్నది. ఇతఁడెవ్వఁడు?

గోప—మామయ్యా! ఇతఁడొక చిన్ననాటి చెలిమికాఁడు. ఒంటిగ నేను వచ్చుటకు సహింపక వెంటవచ్చి యున్నాఁడు

మాద—నేలకొండ పల్లెలోని మనవారిందరికిని కుశలమేనా?

గోప—పెద్దనాయనగారు మొదలగు వారందరు కుశలులే.

మాద—కుమారా! నీదినచర్య యెట్లు కడచుచున్నదో చెప్పుము.

గోప—నాదినచర్యయా! ఇటువినుండు,

సీ. చతురాననాదిదే ♦ వతలెల్ల సేవుహో
మహాదివ్యరూపము ♦ స్మదిఁదలంతుఁ
కపికులరత్నమా ♦ గానికొమరుఁడే మ
హాత్మునిగొల్చి తా ♦ నందెముదము
జనకుఁడెవ్వనిపద ♦ సరసిజంబుల నీటఁ
గడిగి సతము యశక ♦ కాయుఁడయ్యె

దశకంఠుఁడే మహా ♦ ధరణీసుబ్రహ్మ స్త్రీ
మునఁజచ్చి నిజరూప ♦ మునధరించె

గీ. ప్రమథగణ సేవితుండైన ♦ పార్వతీశుఁ
డే మహామంత్రమును బరి ♦ యించుచుండు
నట్టిశ్రీరామపాదయు ♦ గాబ్జములను
గొలిచి కడపుచుంటిని దినం ♦ బులను నేను.

మాయామానుష విగ్రహుఁడై పితృవాక్యపరిపాలన ధర్మ ములననుష్ఠించి చూపుటకై భూలోకమందవతరించిన శ్రీమన్నారాయణావతారమై దుష్టజన శిక్షణమును శిష్టజన రక్షణముఁ గావించి లోకసంరక్షణ మొనర్చిన యాపరశురామగర్వ విరాముని రవికులసోముని పరమాత్మారాముని శ్రీరాముని యనవరతము భజించుచుఁ గాలమును గడుపుచుంటి.

గాద—కుమారా ! నీవిట్లు విరాగివై తిరిగి నందువలన నింతేని లాభము లేదు. నీవృత్తాంతమంతయు వింటిని. నీకుఁ దగిన యుద్యోగ మొకటి తానిషాగారితోఁ జెప్పి యేర్పరచితిని నీవు కొన్నాళ్ళు నాకడనుండి తద్విధానమును నేర్చుకొనవలయును. పిమ్మట భద్రాచలం తాలూకా తహసీల్దారుగా నియమింపుమని హుజూరువారి యనుజ్ఞయైనది బహుజాగ్రత్తతోఁ బనుల నెల్ల వేయ్చుచు-వత్సరాంతమున దమ్మిడియైన మిగలకుండ పైకమంతయు హుజ్జూరునకుఁ బంపవలయును. దీనివలన నీరామభజనము కూడ సాగుచుండును.

ప—పెద్దలగు మీయాజ్ఞ నెన్నటికిని జవదాటువాఁడనుకాను.

గాద—అందరమును లోనికేగుదమురండు. గోపన్నా ! సమిత్రుఁడవై లోనికిరమ్ము. (నిష్క్రమింతురు.)

(తెరపడును)

తృతీయరంగము—భద్రాచల సమీపము.

(గోపన్న, వెంకటేశం, రాజభటులును ప్రవేశింతురు)

గోప—మిత్రమా! రాజభటులారా! చూచితిరా?

9 వ అనుబంధము.

సీ. తక్కోల హింతాల ♦ తాల తమాలాది
బహువృక్షరాజ సం ♦ వాహకంబు
లోకరక్షణకార్య ♦ లోలాత్మకంబైన
శ్రీరామపదయుగ ♦ చిహ్నితంబు
సంతత జపతప ♦ స్వాధ్యాయభూషిత
విమలసన్మునిగణ ♦ వేష్టితంబు
కలపాపౌఘ నా ♦ శక హేతు గౌతమీ
పుణ్యాంబుపూరిత ♦ భూషితంబు

గీ. అఖిలతీర్థవాసులకుఁ బు ♦ ణ్యప్రదంబు
పూర్వజన్మార్జితంబైన ♦ పుణ్యకర్మ
ఫలితమున భాసిలుచునున్న ♦ పర్వతంబు
పరమపావన భద్రాఖ్య ♦ గిరివరంబు.

నేఁటికి సుదినము. మహాపవిత్రమైన భద్రగిరిం జూడఁగల్గితిమి. నాపాపములెల్ల భస్మమైపోయినవి. పేదకుఁ బెన్నిధి చేకూరినట్లు నాయానందరాముని విడువక సేవించు భాగ్యము కల్గినది. నా మేనమామ నాయభీప్సితమునకు విరోధమగు తహసిల్దారీ పదవి యంటఁగట్టినను నన్నీ పుణ్యస్థలంబున కేగుమని యాజ్ఞాపించుట కొంతవరకు మేలేయైనది. (చూడ్కి సారించి) ఆహా! బ్రహ్మఘ్నాది మహాపాతక సంహారిణియై నిరంతర మంగళతరంగిణి యగు గోదావరీస్రవంతి. (చేతులోడ్చి) జననీ! పారావార సహధర్మచారిణీ!

ఉ. పాపలఁజంపుచున్ నిగమ ♦ వాక్యములన్విషనాడి దూఁగుచున్
[illegible] కడు ♦ కట్టడికృత్య మొనర్చునట్టి [illegible]
[illegible] ♦ [illegible]
[illegible]

చెలికాఁడా! రాముని [illegible] నియమి [illegible] ముకమలయందు సైతము సుఖము కన్పట్టును. [illegible] నాఁడు [illegible] కారాగృహమున [illegible] సంరక్షించుచుండు [illegible] కృపావిశేషము [illegible] దక్కి తీరియున్నది మన [illegible] గోల్కొండయం దెంతకాల [illegible] మి?

[illegible]—సుమారు రెండుసంవత్సరము లుంటిమి.

[illegible]—నాకీ రెండేండ్లు రెండుయుగములవలె తోఁచినది. [illegible] నాకు రాజ్యాంగపు [illegible] తెలుసలికివచ్చి [illegible] నదికాదు. నేఁటికి నాకు నిర్భయం [illegible] కలిగిన [illegible] నాఁదినములో

గీ. తల్లినిం గోలుపోయిన ♦ తనయునివలె
పెన్నిధిం గోలుపోయిన ♦ పేదమాఱ్ఱ
ధరణిజా మనోహరుని సం ♦ దర్శనంబు
లేక పరితపించుచునుంటి ♦ భూమిలోన.
అయ్యది నీవెఱింగినదేకదా?

వెంక—సందేహము లేదు. నీశరీరము పనియందున్నను మనస్సుమాత్రము రామునియందుండుటచే యెప్పుడు భద్రాద్రికేఁగుదునా యన్న తొందరయే నీమనమును కలవర పెట్టుచున్నట్లు నీ యాందోళనమువలన గ్రహించితిని. అదియునుం గాక శర్కరతోఁ గలిసిన క్షీరమ్ములఁ గోలువాఁడు యవాగూరసమును చెంతకైన రానీయనట్లు శ్రీరామ పాదారవింద మకరంద

వాని పవిత్రచిత్తుఁడైన ప్రస్తుత కితరవ్యాపారములన్నియు వ్య
వ్యర్థములుగఁ దోఁచును.

గోప—ప్రసాదమున జన్మించినన్ని దినములకు నేఁటికి యొక్కస
గతి మాత్రము గ్రహించితిని. ఏమందువా ?

సీ. నోరార నిరతంబు ♦ శ్రీరామ వరనామ
చింతనంబున భక్తిఁ ♦ జేయకున్న
ఘనమనోవాక్కాయ ♦ కర్మములనాశ్రిమ
హూపార్చనము సేయ ♦ నోపకున్న
జన్మంబు తరియింప ♦ సతతంబు జానకీ
నాయకస్మరణంబుఁ ♦ జేయకున్న
చేతులారఁగ దాను ♦ శ్రీరామపదయుగ
ళ్ములను బూజింపవె ♦ డలకయున్న

గీ. నమితభక్తిని రాము ది ♦ వ్యాలయమున
కేఁగి యా దేవదేవు వీ ♦ క్షింపకున్న
జన్మమెత్తినఫలమేమి ? ♦ జగతిలోన
శ్వానకుక్కుట మార్జాల ♦ సంతతివలె.

కావున నీశనైన దశరథనందనుని నమ్మి సేవించిన వాని
న్నటికిని చెడిపోరని ప్రతివాఁడును నమ్మవలయును.

(కొందరు భూస్వాములును, రైతులు ప్రవేశింతురు.

భూస్వా—బాబయ్యగారూ ! దండాలండి.

గోప—కర్షకులారా ! భూస్వాములారా ! మీరందరిట్లకారణ వాత్స
ల్య భావమున నన్నెదుర్కొన వచ్చుటచే నాపై మీకుఁగల
యపారాభిమానము తెల్లమగుచున్నది నేను మీకెంతయు
గృతజ్ఞుఁడను. నేటినుండియు మనమందర మిదేరీతిగఁ గలసి
మెలసి శ్రీరామచంద్రుని సేవించుచు ధర్మబద్ధులమై సంచరిం
వలయును, న్యాయమార్గమునకుఁ గట్టుపడవలయును.

భక్త రామదాసు.

సన్మార్గమగు వ్యవ ♦ సాయవృత్తిని సస్య
ములను బండింపుఁడో ♦ పుణ్యులార
దైవ గోబ్రాహ్మణ ♦ దయకుఁ బాత్రులరౌచు
నవనిఁ జరింపుఁడో ♦ యనఘులార
గట్టులకి పసిరు ♦ పెట్టుకొనెదు వేళ
జగడమాడకుఁడు భూ ♦ స్వాములార
ప్రభువులకిచ్చు సం ♦ పన్నికరము స
త్వరమె చెల్లింపుఁడి ♦ వౌకులార

గీ. భక్తజనముల రక్షింపఁ ♦ బ్రతినఁబూని
నట్టి శ్రీరఘురాము పా ♦ దాబ్జములను
భక్తితోఁగొల్చినను మీరు ♦ ముక్తియందఁ
దలఁచి సేవింపుఁడీ మీరు ♦ ధన్యులార.

మఱియు సోమిత్రులారా! మీయందరితో నింకొక్క సంగతిని మనవి చేసుకొనుచున్నాఁడ సావధానముగ నాలింప వలయుచు.

అధికారమబ్బెగా ♦ యను గర్వమువహించి
పెఱవారిని బరాభ ♦ వింపఁజాల
దీనజనులపైన ♦ లేని శిస్తులఁగట్టి
పెక్కుగతుల బాధ ♦ పెట్టఁజాల .
పరులు నాసాయము ♦ న్బడయఁగోరిన యెడ
నింతైన లంచమ్ము ♦ నెన్నఁజాల
అలపరిధానామాత్యుఁ ♦ డైన మాదన్న నా
మేనమామ యటంచు ♦ మానసమున

గీ. దలఁచి స్వేచ్ఛగఁ జరియింపఁ ♦ దలఁపనెపుడు
రమ్యగుణధాముఁడైన శ్రీ ♦ రామమూర్తి
సాక్షిగా వచింపుచునుంటి ♦ సత్యమిదియు
సోదరులవలె మిమ్ములఁ ♦ జూచువాఁడ.

ఇందులకు వ్యతిరేకముగ నడచితినేని రామునిపాదములకుఁ దప్పినట్లని ప్రతిజ్ఞఁ గావించుచున్నాను.

ఒకఁడు—స్వామీ! నీవెవ్వఁడవో మాపాల దేవుఁడవుకాని వేరొకఁడవుకావు. ఇంతవర కుపకారము చేసినను చేయకపోయిన నిట్టి మాటలాడినైన మామనస్సును జల్లపరచినవాఁడేడిబాబూ! నీవు సంఘముగ నూరేండ్లువర్ధిల్లి మావంటిదీనులఁ గాపాడుము.

వెంక—జానపదులారా! మీరావిషయమున నింతనొక్కి చెప్పనక్కర లేదు. నాచెలికాఁడు కరుణారసపూరితుఁడు. సత్యప్రియుఁడు. ధర్మాత్ముఁడు. అట్టిమామిత్రుని పరిపాలనలో మీతాలూకా కెంతమాత్రము రాజకీయ సంబంధమగు కష్టమేమియును సంభవింపదు. మీపనిపాటలను మీరు చేసికొనుచు హాయిగఁ గాలముఁ గడపవచ్చును.

ఇంకొకఁడు—అట్లయిన మాకింకేమి కావలయును. చవుడున్నభూమిఁ కుంచెడుగింజలు పండుటలేదు. కావలసిన మీరు చూచుకొనవచ్చును. ఏయేటికాయేడే నీటి యిబ్బందిబాబూయని యెంత యేడ్చినా రెట్టింపు శిస్తెక్కువగా నిచ్చుకొమ్మనేవాఁడేకాని మామొఱాలకించు నాథుఁడేడి?

వెంక—లేదు ఇఁక మీకాభయమక్కర లేదు.

గోప—మిత్రమా! మనము హరినామకీర్తనముతో గౌతమిని స్నానమాడి గిరిమీఁదనున్న దేవదేవుని సందర్శించుకుని విడుదుల కేగుదము. మిత్రులారా! పురవాసులారా! రండు పోదము

(10 వ అనుబంధము)

(తెరపడును.)



గల్గించి తగిన సాధనములచే వానిని ఫలవంతముగాఁ జేయుటచే తాలూకాపైన మూఁడురెట్లెక్కువ శిస్తు చెల్లుచుండెను. మునుపటివారు వచ్చి ఏభూముల కెక్కువశిస్తుఁ గట్టిరో వానిని మరలఁ బరిశీలించి యహంకార ప్రధానులై మునుపటివారు చేసిన పద్ధతులను ఖండించి యాభూముల మంచిచెడ్డలను మంత్రులకు వ్రాసి యనవసరముగ నన్యాయముగ విధింపఁబడిన శిస్తులను దీసివేయించెను వేయేల ఈతాలూకాలోనున్న ప్రజలలో నాయనవలన నుపకారమునందని సంసారి కానరాఁడు.

మాధ—ఇంతయుపకార మొనర్చుచున్న మీతహాసిల్దారుగారికి వారుగాని క్రింది యుద్యోగీయులుగాని కట్నముల సమర్పించుట యేమైనఁ గలదా?

వసం—రామ రామ! ఆమహానుభావుఁడు స్వప్నమందైన లంచమను మాటను విననొల్లఁడు. గ్రహించుట యెట్లు సంభవించును? ఆయన హృదయ మెఱుంగని యే యజ్ఞానియైన లంచముం గొని వచ్చినయెడల వానిని గట్టిగ మందలించి నాకీయఁదలంచిన ద్రవ్యము రామాలయమున కర్పింపుమని చెప్పఁపునే కాని దమ్మిడియైన చేత ముట్టఁడు.

మాధ—ప్రస్తుతము వారి దినచర్య యెట్టిది?

వసం—బ్రాహ్మీముహూర్తమున లేచి శీతలోదక స్నాతుఁడై జపానుష్ఠానములఁ దీర్చుకుని వాల్మీకి రామాయణమును బారాయణ మొనర్చుచుండ మరియొక శాస్త్రిగా రర్థము చెప్పుచుండును. ప్రాతఃకాలమునఁ దొమ్మిదిగంటలవరకిట్లేయుండి తదనంతరము రెండుగంటల కాలము రాజకార్యములఁ జక్కబెట్టుకొనును. పిమ్మట లేచి మాధ్యాహ్నిక కృత్యములఁదీర్చి యతిథిజన పరివృతుండై భోజనముఁ జేయును. సర్వకాలసర్వావస్థలయందాయన సీతాకాంత స్మరణానంద మగ్నుఁడై యుండును. వింటివా!

వేయికాలములకు మాకీ మహానుభావుఁడే తహాసిల్దారుగా నుండవలయునని తాలూకాలోని జనులెల్లరుఁ దమ యిష్టదైవములకు మ్రొక్కుచున్నారు.

మాధ—నేఁడు వారింటనేమో గందరగోళముగా నున్నది.

వసం—నేఁడు వారింట శ్రీరామ పట్టాభిషేక మహోత్సవము జరిగినది. దానికిఁ బెద్ద బ్రాహ్మణ సమారాధనము జరుగుచున్నది. దానిదేకావచ్చు నాకోలాహలము.

మాధ—ఔరా! మాతహాసిల్దారుగారి చర్యలపూర్వములై యతి విస్మయ ప్రదములుగా నున్నవి. ఎంతలో నితఁడెట్టివాఁడయ్యెను. అదృష్టమన నిట్లుండవలయును. యీ యభ్యుదయముంగాంచి సంతసించుటకా తల్లిదండ్రుల కదృష్టము లేదుకదా?

వసం—ఇదంతయు నిట్లుండె నాదంపతులయన్యోన్యానురాగమతి విభ్రమాశ్చర్యప్రదము. ఆయమ్మ నిరంతర పతిసేవాతత్పర. అపర సావిత్రియని యెల్లరును గొనియాడుచుందురు.

మాధ—భగవంతుఁడు మాణిక్యముల నొకప్రక్కకు మసిబొగ్గుల నొక్క ప్రక్కకుఁ జేర్చునన్న సామ్యమిట్టిదే

వసం—ఉండుము. రాజభటుఁడు పరువెత్తుకొని వచ్చుచున్నాఁడు

(రాజభటుఁడు రోజుచు ప్రవేశించును.)

మాధ—ఏమోయి! అలాగునఁ బరువెత్తుచుంటివి?

రా. భ—నన్నిప్పుడాపకుము. రాజవైద్యునికడ కేగవలయును.

వసం—ఆవివరమేమో మాచెవినివైచి వెడలిపోఁగూడదాయేమి?

రా. భ—బ్రాహ్మణులు భోజనములు చేయుచుండ మాతహాసిల్దారుగారి కుమారుఁడు నిద్రనుండి లేచి తల్లిగారికై కన్నులునులుపు కొనుచు వంటయింటికి వచ్చి పొరపాటున నప్పుడే ప[illegible] వేడిగంజి గుంటలోఁ బడెను. శరీరమంతయుఁ బొక్కినది. నో[illegible]

వెంక—అక్కటా! ఎంతసంతోషమెంతదుఃఖముగా మాఱినది.

శార—బ్రాహ్మణులు పరిషేచనమ్మొనర్చిన యొకించుక కాలమునకు నేను వంటయింటఁ బనిజేసికొనుచుంటిని. యీలోపుగఁ బరున్నవాఁడు లేచిఁ అమ్మాయని రోదనముఁ జేయనారంభించెను చేతినున్నపని పూర్తికామి వెంటనే రాఁజాలకఁ బోలేనైతిని. తుదకు నాయనయే లేచి కన్నుల నలుముకొనుచు నాకై వంటయింటిలోనికివచ్చి నిద్రమత్తునఁ గ్రిందఁజూడక యప్పుడే వార్చిన వేడిగంజ గుంటలోఁ బడెను.

గోప—ఆ! ఏమంటివి? తుదకు బలవన్మరణమే సంభవించెనా తండ్రి! ఆ వేడికి నీశరీరముడుకుచుండ నెంతకొట్టికొంటివో యెంతబాధపడితివోగద!

వెంక—శ్రీరామదాసు వినినకొలఁది శరీరము నీరైపోవుచున్నది.

శార—నేను వెంటనే పరువెత్తి నాచేయి మాడుచున్నను లక్ష్యముపెట్టక బిడ్డను గుంటలోనుండి పైకిదీసి యొడలు తుడిచి శరీరమునకుఁ దైలమునుపూసి పరుండఁబెట్టి వైద్యులకు వార్తనంపితిని కాని వారు రాకమునుపే నావెపొకమాఱు చూచి పెద్దనిద్దురఁ జెందెను. హాతండ్రి! నాబిడ్డా! నిన్నువదలి నేనొక్కనిముసము నిలువఁగలనా.

గోప—(శవముపైబడి) నాయనా! నిన్ను గన్నవారికేమిగతిఁ బల్కితివి?

గీ. తనయ! త్వదుత్త దివ్యతి ♦ ర్పణపవిత్రి
జీవహామృతిపానము ♦ జ్జేయునున్న
మాదువాంఛల నన్నిటిన్ ♦ మంటఁగల్పి
నీవుదివిఁజేరముందేగి ♦ నావెకొడుక.

శాన—అక్కటా! నీవింత స్వల్పకాలములో నాగర్భమున దావాగ్నిం దరికొల్పెదవని నేననుకొనలేదుగా కొడుకా?

సీ. చిట్టయేడ్పే ప్పుచుఁ ♦ జివ్వున నే తెంచి
యాకలేయని యెవ్వ ♦ రడుగువారు
వచ్చియురానట్టి ♦ పల్కులతో నాకు
గొప్పసంతసమును ♦ గూర్తు రెవరు
పాణిద్వయమ్మును ♦ పైకెత్తి అమ్మన
న్నెత్తు కొమ్మనుచు నం ♦ దిత్తు రెవరు
మాటిమాటికి నాదు ♦ కైటచాలునవచ్చి
యెవ్వరుముద్దులం ♦ దిచ్చువారు
గీ. కట్టుకొంగున ముఖమును ♦ గప్పుకొనుచు
చెలఁగిదోబుచ్చులాడెడి ♦ శిశువులెవరు
పాపపైనమీఁటినా ♦ పక్కలోన
బాలునెడఁబాపి నేనెట్లు ♦ బ్రదుకుదాన.

గోప—అక్కటా ఎంతలో సర్వనాశనమగుచు వచ్చె

గీ. తాతగార్లతో బోల్పఁగఁ ♦ దగినవాఁడు
వత్సరశతకమ్ములలోన ♦ బ్రదుకువాఁడు
వరయశముఁ దెచ్చుననుచు దై ♦ వజ్ఞులెల్ల
పల్కినటువంటి వాక్యము ♦ బద్ధమాయె.

స్వామీ! శ్రీరామచంద్రా! నాకిట్టియవస్థను సంఘటించితివా? పుత్రశోకాగ్నిచే మ్రగ్గుమనియే నానుదుట లిఖయింపఁ జేసితివా నీభక్తునింత చిన్నచూపునఁ జూచెదవా కాంతా! కట్టుకొంగున నిప్పును గట్టినట్లు నీవెంత కాలమునుండి యీ యగ్ని హోత్రమును భరించితివి?

శార—ఈకార్యము సమాప్తమగువప్పటికి విప్రభోజనములు సగము వరకైనవి. నోరాఱ యేడ్చిన యెడల జరుగుచున్న సత్కార్యమునకు విఘ్నము కల్గునేమోయను భయమ్మున కడుపులోని మం

ట వెలికి రానీయక యందలి భాగమును మీకుఁ బంచీయక నేనొక్కర్తుకనే యనుభవింపవలసి వచ్చినది

వెంక—ఆహా! ధర్మపత్నీ నీవ యిట్లుగా యుండవలయును మానో నాయని ధర్మకార్య దీక్షాలోకస భంగము కాకుండు భయయోగముం బుత్రమరణ శోకమునైన గ్రస్తమున భగవం కార్యవిఘ్నముఁ గానీయని యీనా మానో ధైర్యముకడనంపగా నీయుము.

గోప—హా జానకీపతీ! నిన్ను నమ్మికుని దినములఁ గడుపుచున్న నాపై ననా నీయుపేక్షాభావము.

వెంక—మిత్రమా! ఇంచుక ధైర్యముం దెచ్చుకొనుము. నీధర్మ పత్నికి ధైర్యముఁ జెప్పుము.

(కబీరుదాసు ప్రవేశించును.)

కబీ—వత్సా! రామదాసా! ఏమినీయజ్ఞానము. శ్రీరాముఁడు భక్తులపై నెప్పుడైన నుపేక్షాభావము వహించునా? ఎంతతప్పుఁ దలంచితివి!

వెంక—(నమస్కరించి) మహానుభావా! వీరిదుఃఖమునార్ప నావశము కాకున్నది. తమ దివ్యబోధామృత రసము నించుక వీరిపై దల్లి యూరడింపవలయును మిత్రమా! మీయాచార్యులగు కబీరు దాసులవారు వచ్చియున్నారు. కన్నెత్తిచూడుము.

గోప—(చూచి) సద్గురూత్తమా! విచ్చేసితిరా! శ్రీరామ పట్టాభిషేకమహోత్సవము తుదకీ విధముగఁ బరిణమించినది.

కబీ—వత్సా! ఏమి నీయజ్ఞానము. సత్వగుణమూర్తియైన రామచంద్రునకు మనపైని యాగ్రహమెన్నటికైన కలుగునా? మనకు సంభవించెడి కష్టములన్నియుఁ గర్మానుసారములని యెఱుంగవా? ప్రపంచకమున బుట్టుటమొదలు దేహత్యాగమువరకు

మనా మనుభవించు కష్టసుఖములన్నియుఁ గర్మానుభవములే కాని యీశ్వర సంకల్పముకాదు. మనము కర్మమువలన పుట్టితిమి. పుట్టి కర్మలఁ జేయుచుంటిమి తుదకు శరీరమును వదలినను మనలకు సంభవించిన కర్మము మాత్రము వదలదు. కావున బుద్ధిమంతుఁడైనవాఁడు తత్కర్మ బంధమోక్షణమునకు భగవత్సేవఁ జేయవలయును. కాలముగడచినకొలఁది రాముని యందు తన్మయత్వజ్ఞానము కలిగిన యనంతరము కర్మఫలము పరిపక్వమై తుదకు శుష్కించి రాలిపోవును. సూర్యోదయాన తెరము నశించెడి తిమిరమువలె మన కనుల నాశ్రయించి యున్న భ్రమయనుపొర యూడిపడిపోవును. మన యజ్ఞానము నశించును. మధ్యసంభవించెడి యీకష్టములన్నియు భగవంతుఁడు మనకొరకై కల్పించిన యవాంతర పరీక్షాపత్రములని యెఱుఁగుము. పుట్టువేసున దెప్పుడుకలైనో గిట్టుటనునది దాని వెంటనే యుండును. పుట్టువలేనిదే నాశనములేనిది. దానినే కనుంగొనవలయును. ఈచనిపోయిన శిశువు పూర్వమెందరి తల్లిదండ్రులకు బిడ్డఁడై జనించెనో ముందు వీనిస్థితి యెట్లగానున్నదో మనమెట్లు నిర్ణయింపఁగలము? కనుకనే జ్ఞానికి మమకారముండదు. దేహాభిమాన మంతకుముందే లేదు. పరస్వకీయ భేదములఁ బాటింపడు. సంసారభోగ వాంఛాంకూరమును మునుపే పెల్లగించి వేయును. లోకమున కాతఁడు లేనివాఁడు వింటివా? అట్టి స్థితికల్గుటయే జీవితమునకుఁ బరమావధి. నీవెప్పుడీవిశ్వము నాయాధ్యాత్మిక దృష్టితోఁజూతువో నికప్పుడంతయును లేనట్లు కనపడును. స్వప్నగత వృత్తాంతమువలె తోఁచును. కావున నాయనా! నీవింక దుఃఖమును వదలుము. రాముని మరువకుము. నీ వొక్కనిముసమైన రాముని భజనమున కాలస్య మొనర్పరాదు. దినములు క్రమముగ నడచునప్పుడు ధైర్యముతో నుండుటొక గొప్పకాదు. కష్ట

ములు కల్గినప్పుడు మనస్థైర్యమును చక్కబట్టినదే గొప్పది.

మఱియు నో రామదాసా! యిటువినుము

సీ. కాలమున మన్నఁగా ♦ నలిగిన విసుకతి
బహుళసంప్రాప్తి నొం ♦ ప్పారినట్లు
కరగినయంత బం ♦ గారంబు బాగుగ
వస్తుస్వరూపమై ♦ వంగినట్లు
సానఁ దోమినఁగాని ♦ మాణిక్య మనినిర్మ
గమకాంతిచేతఁ గ ♦ న్పడని యట్టుల
తరచినసేకాని ♦ దధిఘృతంబొప్పారయ
క్షీరమ్మునను బయ ♦ ల్వెడలనట్లు
గీ. కఠినమైన కష్టంబును ♦ గలుగఁజేసి
రక్షకుండైన యట్టిశ్రీ ♦ రామమూర్తి
సాధుహృదయ పరీక్షను ♦ సల్పి తుదకు
దివ్యఫల మొసంగుననుచుఁ ♦ దెలియవలెను.

ఇట్టి జ్ఞానమును కష్టసమయములయందే కడుదీక్షతో సంపాదించవలయును.

గోప—మహాత్మా! ధన్యుఁడనైతిని. పరమ పవిత్రమైన తమ యాశ్రయమును గుర్తెఱింగియు మరల మందుఁడనైపోతిని. అజ్ఞానమాక్రమించినది.

వెంక—ఆహా! ఈమహాత్ముఁడు కేవల మవతార పురుషుఁడనియే గ్రహింపవలయును.

శార—ఈభక్తాగ్రగణ్యుని యుపదేశము వినుచున్నకొలఁది నాశోకమేమయ్యెనో తెలియకున్నది.

కబీ—రామదాసా! కింకర్తవ్యతా శూన్యుఁడవైన నీకొక్క యుపదేశంబిచ్చెద నటాచరింపుము. వారొకకాలమున నయోధ్యలో

విప్రబాలకుఁడొక్కఁడకాలమృత్యువాతఁబడిపోవ నాతల్లిదండ్రు లాబాలుని కళేబరమును గొనిపోయి రామచంద్రుని కొల్వు కూటపువాకిటఁ బడవైచి యేడ్వఁగా కరుణాయత్తచిత్తుఁడై రాముఁడా బాలుని బ్రదికించెనని రామాయణమున జెప్పఁ బడియున్నది. కాన నీవుకూడ నీసుతుం గొనిపోయి భార్యా ద్వితీయుండవై రామాలయంబునఁ బడవైచి నిరాహారుండవై నిష్కల్మషమైన నిశ్చలమైన చిత్తంబుతో రాముని ధ్యానించు చుండుము. రామాయణగాథయే నిజమైన యెడల నిబిడ్డఁడు తప్పక పునర్జీవితుఁ డగును. తథ్యమని నమ్ముము. అనపేక్షి తాన్య క్రియాంతరుఁడవై రాముని శరణముఁబుము.

గోప—ప్రేయసీ! మనపాల దేవవాక్కు శ్రుతిగోచరమైనది రమ్ము పోదము. చెలికాఁడా! నీవుకూడ రామాలయంబునకురమ్ము.

కబీ—వత్సా! తప్పక నీవట్లేచేయుము. నేను మిమ్ములను రామా లయ ప్రవేశముఁ జేయించి పిదప నాదారినేగెదను.

గోప—చిత్తము. (శిశువు నెత్తుకొనును.)

కబీ—మన మిచ్చటనుండి రామసంకీర్తనముతోడనే పోవలయును

(11 వ అనుబంధము.)

(అందరు నిష్క్రమింతురు.)

తెరపడును.

తృతీయరంగము—రామాలయము.

(గోపన్న, శారదాంబ, వెంకటేశలు ప్రవేశింతురు)

గోప—(శిశువు నడ్డముగాఁ బరుండఁబెట్టి జపించుచుండును.)

శార—లోకైకరక్షకా! శ్రీరామచంద్రా! జగన్మాతా! జానకీ! ఈ దీనురాలి నను్గ్రహించి పుత్రభిక్షమిడుము.

రెంక—రామా! దైత్యవిరామా! రావణకుంభకర్ణాది దైత్యప్రముఖ గర్వనిర్వాపహా! నాచెలికానికి సంభవించిన యాపదంబాపి కాపాడుము.

గోప—దేవదేవా! దయాపరిపూర్ణ సుస్వభావా!

ప. చిన్నతనంబాది ♦ శ్రీరాము నీదివ్య
పాదసేవనుజేయ ♦ లేదె రామ
లోకవార్తలవీడి ♦ లోకేశ నీదగు
కథలనే వింటిని ♦ గాదె రామ
నిరతంబు నోరార ♦ నీదివ్య నామమే
స్థిరమతి జపమొన ♦ రీతినిరామ
జననీజనకులేగ ♦ సతత మీవేయని
నెమ్మదిఁ దలఁచితి ♦ నిగద రామ
గీ. తల్లిదండ్రుల విడిచి బాం ♦ ధవులరోసి
సౌఖ్యసంతతుల వదలి ♦ సంతతంబు
వేగతుల నిన్ను స్మరియించు ♦ విషయమైన
స్మరణకునురాదె లోకేశ ♦ జానకీశ.

తండ్రీ జానకీరమణా! అనన్యథాగతికుఁడనైన నాయందా నీకుఁ గ్రోధము. నీచే యిట్లుపేక్షించిన నన్నెవ్వరు చేపట్టుదురు? నేనెవ్వరి పాలుకావలయును? నాకేదిదిక్కు?

మ. జయమోరాఘవ రామచంద్ర కరుణా ♦ సాంద్రాహరీయంచు నే
భయభక్తుల్వెనివైన మానసమున ♦ న్బల్మాఱు ధ్యానింప వి
స్మయమైన న్జనియింపదా యెగద రా ♦ మా! నీకు నానేరమే
మొ యనంతానుతభిక్షుబెట్టుము స్వయం ♦ భూ దీనచింతామణీ.

రామా! దాసులపై నీకున్న యభిమానముచు వెల్లడించుటకిదే మంచితరుణము.

—♦ దండకము. ♦—

శ్రీ జానకీనాయకా లోకసంత్రాణశీలా! సదాభక్తపాలా సదానందరూపా నినున్నమ్మియున్నట్టి దాసుండ నీపాదపద్మంబులేనాక దిక్కంచు బాల్యంబునందే మదిన్నిల్పితిన్జేసి యున్నాఁడ నీనామపారా యణన్నేస నేఘన్యతిం బొందఁ గాంక్షించుచుంటిన్సదా దేవ నీదాసుఁ డనానేకఘోర కష్టంబులన్నిక్క యల్లాడుచున్నాఁడు నీకన్నదిక్కెవ్వరున్నేరటంచు న్బ్రసాదింపు మంచున్ విలోకించు చున్నాఁడు నయాక్షిధా దృష్టి నా కైంకరింపఁగ నేనేరముల్జేసితిన్ నాథనాథా సదానందరూపా సుహామీన రూపుండవై సోమహయగ్రీవుసన్జంపఁగాలేదె కూర్మావ తారుండవై మందరంబెత్తఁగాలేదె క్రోడంబవై యాహిరణ్యాక్షుమర్దింపఁగాలేదె ప్రహ్లాదుఁగావన్ నృసింహావతారుండవై భక్తవాక్యంబు పాలింపఁగాలేదె దేవేంద్రుని న్స్వర్గమం దుంపఁగానెంచి తద్దేవతామాతృ గర్భంబునన్బుట్టి నిన్వాఁడనుండంచు లోకుల్నుతింప న్బలిం గాంచి పాదత్రయస్థాన సంప్రాప్తిసంబొంది రెండింట భూవ్యోమ మార్గంబులంగొన్న యావిశ్వరూపుండ వీవేకదా దుష్టరాణ్మండలిం జంప వైరంబునం దీర్చికొన్నట్టి యాజామదగ్న్యుండవై సూర్యవంశంబునం బుట్టి లంకేశునిం గూల్చియున్నట్టి పట్టాభిరాముండవై దేవకీగర్భజాతుండవై ధర్మసంస్థాపనం జేసి బుద్ధావతారంబున న్మౌనమున్దాల్చి కల్కిస్వరూపుండవై లోకసంరక్షణన్జేసి యాధర్మతత్త్వంబును న్పాడు కాకుండఁగాఁ బ్రోడి శిష్టాళిరక్షించి దుర్మార్గులన్దేశ విద్రోహులన్ధర్మ సంహారులన్గూల్చి దీనాత్ములై నిన్ను దిక్కంచు వేఁడాడు భక్తావళిన్సత్కృపాదృష్టి వీక్షించి నీసన్నిధిం జేర్పవా దేవదేవా సదానుస్వభావా భవత్పాద పద్మంబులన్నమ్మియున్నట్టి నన్నుత్త్రిదానంబునన్గాచి చేపట్టుమో శ్రీరమాహృద్విహారా నమస్తే నమస్తే నమః

(12 వ అనుబంధము.)

(బాలుఁడు లేచును. అందరు నానందబాష్పములతో వాని నెత్తుకొందురు.)

శార——మహాప్రభూ! రామచంద్రా! నాబిడ్డను తిరిగి నాకొసంగితి వదియే పదివేలు.

వెంక——ఆహా! నాచెలికాని నిశ్చలభక్తి నేటికిఁగదా తెల్లమయ్యెను. ఎంత దృఢభక్తి! భగవంతునకు మిత్రునిపై యెంతపరమానుగ్రహమున్నది?

గోప——(ఆనందాశ్రువుల విడుచుచు) ఆహా రామచంద్రా? కరుణాసాంద్రా! నీకరుణ నేనేమని కొనియాడుదును. నీపరమానుగ్రహమున కెంతని సన్నుతింతును. కల్యాణరామా! నీభక్తవాత్సల్యమును నేఁడుగదా చూపించితివి?

మ. పరమానందమయుండవై పరుఁడవై ♦ భక్తార్తిసంహారివై
పరమేష్ఠిపురుహూతమౌని శివదే ♦ వస్తోత్రపాత్రుండవై
చిరభక్తి న్భజియించుభక్తులనొగి ♦ జేపట్టు నీలీలలే
మరకేగంటిని నామదిక మరువ రా ♦ మాదీనచింతామణీ.

ఆహా! ధన్యోస్మి ధన్యోస్మి. నేనెచ్చటనోయుంటిని. ఏమిది! నాచిత్తమింత వివశమందుచున్నదేమి? నేనేమిచేయుచుంటినో, యెచ్చటనుంటినో గుర్తెఱుంగ లేకుంటిని. నాహృదయమున కేదియోవిభ్రమము గల్గుచున్నది. నాకన్నుల కనంతములైన ప్రదర్శనములు కనఁబడుచున్నవి అసమాన తేజోమూర్తులు, తులసీవనమాలాద్యలంకృతులు, రమాసుందరీ నివాసయోగ్య విశాలవక్షస్థలులు గోచరమగుచున్నారు. ఇదేలోకము? దేవలోకమా మానవలోకమా? లేక వైకుంఠము కాఁబోలు. ఆహా! జగజ్జేగీయమానమై కోటిసూర్య ప్రభాపటలసమన్వితమై యనంతకోటి బ్రహ్మాండములను వెల్గింపఁజేయు దివ్యతేజఃపుంజము కట్టెదుట ప్రత్యక్షమగుచున్నది. ఆహా! ఏమి దివ్యస్వరూపము. హారామా! రామా!

శార—(దగ్గరకేగి) ప్రాణేశ్వరా ! అదియేమి ? అట్లుపడియున్నారు. అన్నా ! చూచుచు నూరకుందువేమి? నీచెలికాఁడు స్పృహఁదప్పి యుండెనే కారణమూహింపుమా ?

వెంక—(నాడినిజూచి) అమ్మాయీ ! ఏమియును భయములేదు. గుండెలు కుదుటపరచుకొని కుఱ్ఱవానిని దగ్గరకుఁ దీసికొనుము. చెలికానికేదియో విచిత్రస్వప్నము వచ్చినది. నేనుపచారములసల్పెద. (అట్లొనర్చును.)

గోప—(తటాలునలేచి) రామా ! రామా ! కల్యాణరామా ! ఆత్మారామా ! జానకీరామా ! ఏదియేదీ ? నీదివ్యరూపమును మరియొక్కమాఱు చూపుము.

"శా. శ్రీరాజిల్లెడి మోముతో యొడలిపై ♦ జీరాడువస్త్రంబుతో
కారుణ్యామృత మొల్కునేత్రములతో ♦ కల్యాణదేహంబుతో
సారౌన్నత్య విభూషణావలులతో ♦ శాంతస్వరూపంబుతో
రారానన్గనుమింక నొక్కపరి శ్రీ ♦ రామా ! మహీజాధిపా."

వెంక—(పట్టుకుని) మిత్రమా ! ఏమంటివి ?

గోప—వెంకటేశం ! నారాముఁడేడీ ? యిప్పుడిచ్చటకు వచ్చియుండెనే. యెక్కడికేగెను ?

వెంక—నెచ్చెలీ ! నీవవతారపురుషుఁడవు గనుక నీకట్టిస్వప్నము వచ్చెనుకాని నావంటిపాపికి రామదర్శనము లభించునా ?

గోప—వయస్యా ! ఇది కలయేయగునా ? అయ్యో ! నిక్కమేయనుకొంటిని. దానికేమిగాని లెమ్ము. వేగమే రామాజ్ఞ నొనర్పవలయును.

వెంక—రామాజ్ఞ యెట్లున్నది ?

గోప—రాముని యనుమతి యిట్లున్నది. భక్తవర్యా ! మాకీభద్రగిరిపైని తమ్ములదమ్మక్కయను భక్తురాలు పూర్వము తానొక

తాళపత్రకుటీరము మాత్రము నిర్మించి చనిపోయెరు. నీవిప్పుడే మాకు గర్భాలయగోపుర ప్రాకారద్వార మంటపాదులఁగట్టించి మమ్ముఁ దెచ్చి ప్రతిష్ఠఁజేయుము. నీకు శుభమగునని పల్కి యంతర్ధానుఁడయ్యె. నీవిప్పుడే సరస్తాదారుకడకేగి సర్కారు ద్రవ్యమును గ్రామములనుండి యంతయుఁ దెప్పింపుమనియు పౌరులకిడుఁడు ద్రవ్యము కైంకర్యమునకు చందాను పంపుమనియు వచించెను. ఆ తెనవారు సర్కారు సొమ్మును వెచ్చించి పని ప్రారంభింపవలయును.

పొక — ఏయన్నా! నీ మాట కర్తవ్యమే కాని,


గో — ఏమట్లు సందేహించుచున్నాఁడవు? ఇది రామాజ్ఞ. మఱి కాద రాదు.

పొక — మువింటికేగి భుజించిన వెనుక దీనింగూర్చి యాలోచింతము.

గో — (శాలువచే రామునకు మ్రొక్కించి) స్వామీ! జానకీరమణా! సర్వదా నిదాసునిగ రుణింపుము. (అందరు రామధ్యానముతో నిష్క్రమింతురు.)

(తెరపడును.)





ఓమ్

శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః.

భక్త రామదాసు

అను

రామదాసు విజయము.

చతుర్థాంకము — ప్రథమరంగము.

(శిరస్తాదారగు రంగారావు తనయింటిసావడిలో కూర్చునియుండును.)

రంగా — ఛీఛీ. సేవకావృత్తివలన జీవించుటకన్న నధమయోగము వేరొకటిలేదు. ఎన్నిదినములు కాలుసేతులు విరుచుకుని పనిజేసినను కొంచెమైన ఫలములేదు. అబ్బబ్బా. రానురాను నాకీ వెట్టిచాకిరితో నడుము విరిగిపోవుచున్నది. అది యేమిపాపమో కాని యెంత కష్టపడి పనిచేసినను పైయధికారులు క్రింది యుద్యోగియులపై కొంచెమైన దయఁజూపరుగద. ఎంతవరకును మాకాయుష్యము, మాకారోగ్యము, మాకు ధనము మీకు ఋణమన్నట్లు వారి యధికారపు చెలామణియేమో, వారి లాభములేమో, వారి భాగ్యములేమో, వారి ముఖస్తుతులేమో, యిచ్చకములాడి కొంపల నింపుకొనుటయేమో తప్ప

క్రిందివారి గొడవయే వారి కెంతమాత్రము పట్టకున్నది. పేరు నకుఁ బెద్దయుద్యోగియులమని చెప్పుకొనుటయు వేలకొలఁది జీతంబులను, ప్రజల కష్టార్జితంబును బలాత్కారంబుగ లాగి కొని యనుభవించుటయు సమయము దొరకిన మావంటివారి నేడ్పించుటయు వారి పనియైయున్నది అమ్మకొట్టదు, విరుచు కుని తిననివ్వదన్నట్లు కరవుకాలమునఁ దమవలనముట్టు జీతపు రాళ్ళవలన పొట్టలు గడువమి మాపాట్లు మేము పడుచున్నను కనిపెట్టి ఏనాల్గు రూప్యంబులకో కక్కుర్తి పడినారమనువంక నొక నెలజీతమును విరుగఁగోసి చిన్న నాపొట్టకు శ్రీరామరక్ష యను సామ్యముగ నేదియోయొకవంకను రాజుల కన్నులుకప్పి యాద్రవ్యమును తాము తినుచున్నారు. ఇంతకన్న యన్యాయ మేమికలదు. ఒక్కొక్కప్పుడు నీనౌకరీ నాకక్కరలేదని రాజీనామా యిత్తుమాయన్నంత కోపమువచ్చును. కాని ప్ర యోజనములేదు ఈయున్నదొక్కటియు నూడిన కుటుంబ సంరక్షణ కూతకోల పడిపోయినదన్నమాటే. సాటిలేనిమేటి కులవిద్యలను వదలి యెఱకాసపడి చేపలు వలలోఁ దగుల్కొ న్నట్లు బానిసప్రవృత్తికై రాజభాష నభ్యసించిన నాకీ శిక్ష కావలసినదే ఎన్నితడవలు ప్రధాన మంత్రులపేర నర్జీ వ్రాసి కొన్నను దానివిషయమై విచారణకుంగొనిరాకఁ ద్రొక్కిపెట్టి యడిగినపుడెల్ల నిదిగో యదిగో యని కాలక్షేపముం జేసె దరు. కలిగినవాఁడు కాలుతీయుసరికి లేనివాని ప్రాణములు పోయినట్లు వీరు మాయర్జీలను తిరిగి విచారణఁజేసి మాజీత ములను వృద్ధిఁజేయించునప్పటికి మేము మాపితామహుల కడ కేగవలయును కాఁబోలు. మన కష్టమువంటిదే పేదవారల కష్ట మని ధనికులందరును తలంచునంతటి స్థితియే మనకు వచ్చినచో దేశమిట్టి దురవస్థకెందుకు లోఁబడును? తలంచినకొలఁది రాజ కీయ రంగమందిటి

న్నవి పోనిమ్ము పికితో మనకేమి? మనకష్టమంతయుఁ దానీషాగారితో మొఱఁబెట్టుకొందమని యాలోచించినను నదియుఁ బ్రయోజన శూన్యముగనే కన్పట్టుచున్నది. కారణమేమన వారిది నవాబుదర్జా. అయన చిత్తవృత్తి యెప్పటికెట్లుమారునో యెవ్వరికిని దెలియదు. మనస్సును కనిపెట్టి సంచరించని యెడల వానిపని పూర్తియైన దన్నమాటే. ఎన్నివిధముల యోజించినను శ్లేష్మమునఁబడ్డ యీఁగవలె మనోవ్యాధిచే కొట్టుకొనవలసినదేకాని వేరాధారమేమియుఁ గానరాదు. ఈ విధముగ గత్యంతరములేక మే మేడ్చుచుండఁ గరవులో యధికమాసమువలె యీబ్రాహ్మణమంత్రుల యధికారమొకటి మాకు ప్రక్క పోటుగ నుండిపోవుచున్నది పేరునకుఁ దానీషా ప్రభువుగాని శాసన నిర్మాణమును పరిపాలనాది విధాయక ధర్మచర్యయందును సకలరాజ్యాంగతంత్రము నడుపుటయు మొదలుగాఁగల సర్వాధికారము లీబ్రాహ్మణులవేయైయున్నవి. వార యదృష్టమేమో. వారు ప్రభువుతో నేమాటఁజెప్పినను దానికి వ్యతిరేకము లేదు అదియునుఁగాక ముమ్మాటికి నిబ్రాహ్మణులు తాముతినలేరు, మరియొకరు తినుచున్నఁజూచి యోర్వలేరు. నిజమును యోజించినయెడల వెనుకటి యధికారులే ధర్మప్రభువులు. వారికీ ముందు వెనుక వివక్షతలుగాని తక్కినవారేమి చేయుచున్నారో యను పరిశీలనగాని యుండెడిదికాదు. ఆదినములలో కరణములు అనఁగా గ్రామాధికారులు కట్టలనుచంకఁబెట్టుకొని జమాబందికొఱకు రాఁగానే పైకి పంపవలసిన జరుగురుగల కాగితములను పంపకఁ ద్రొక్కిపెట్టి బతిమాలియో, మామూలనియో, బెదరించియో యెట్లైననేమి ? నాలుగైదువందల రూప్యములకుఁ దక్కువ కన్నులఁ జూచెడివారముకాము. నేఁటికీ బ్రాహ్మణమంత్రులు మాకు

మైనది. గోల్కొండ సామ్రాజ్యమంతయుఁ దానీషా పేరున వీరు కొనవ్రేళ్లఁ బరిపాలించుచున్నారన్న నింకేమనవలయును. అబ్బా! వీరి యతిశయమును వీక్షించినకొలఁది కడుపులో మండుచున్నది. ఒక్కవీరనుమాటయేమి? ఏసంస్థానమున బ్రవేశించినను తమ బుద్ధినైపుణ్యమున సామ్రాజ్యమును సేకరించి ప్రభువులకు సమకూర్చి రాజులను లోఁబరచుకొనుటలో నీబ్రాహ్మణజాతి, అందులో నీనియోగిశాఖవారగ్రగణ్యులై యున్నారు మాజాతికి మొదటనుండియు విద్యాభిమానము కలిగి తగిన జాగ్రత్తయే సంభవించినయెడల మాకిట్టియవస్థ సంభవించెడిది కాదు. ఈజన్నిగట్టుల తెల్వితేటలకా యౌరంగజేబేసరి చూచినబాపని మట్టివేయనెంచునట హౌరా! ఎంతస్వమతాభిమానము. ఎంత పరశ్రేయాసహనము. ఒక్కయుద్యోగమునకు నావకాశము కల్గినయెడల మావంటివారెంతమందియున్నను వదలి యొక్క బ్రాహ్మణున కంటకట్టుచుందురు. తినుటకుగతిలేని మేనల్లుఁడు చూడరాగా వానికిభద్రాచలముతాలూకా తహసిల్దారుగా నియమించిపంపిరి. ఇంతకాలమునుండి కనిపెట్టుకుని యున్న మావోటమన్నే. నాకడుపులోనిమంట కింకేకారణము కావలయును? ఇఁకఁజాలును. న్యాయమునకిది కాలముకాదు. ఏదియైనఁ గృత్రిమోపాయము నొకదాని నాలోచింపవలయును. మంత్రులిద్దరును గ్రామాంతరములకు జమాబందీకి వెడలియుండుటచే తానీషాగారితో వీరిపై కొండెములు పలుకుటకిదియే మంచితరుణము. కాలవిలంబనమైన యెడల కార్యవైపరీత్యము కలుగును. అదియునుగాక నావులించినఁ బ్రవులెన్నుజాతి యిగి. నోటిలో నూవుగింజనాననివారెవ్వరైన యీవృత్తాంతమును వారిచెవులోనూదిరా నాకున్న యీనౌకరీసైత మూడిపోవును. ఈదినమున తానీషాగారి

ర్యారంభ మెట్లొనర్పవలయును? (ఢఫేదార్ ప్రవేశము.)

డఫే—బాబూ దండాలండి.

రంగా—నీవెప్పుడు వచ్చితివోయి భద్రాచలమునుండి ? అచ్చటివి శే షములేమి ?

డఫే—నేను నిన్న వచ్చితిని. భద్రాచలమున నేను విన్నదొక్కటే విశేషము.

రంగా—ఏమిటది?

డఫే—మనకెందుకు బాబూ ! దానిసంగతి

రంగా—అదేమో చెప్పుమనిన యనుమానింతువేల ?

డఫే—తిన్నగా తెలియని దానిని వెల్లడిచేయఁ గూడదు.

రంగా—నేనుమాత్ర మింకొకరితో చెప్పఁబోదుననుకుంటివా ! నీకా భయమువలదు.

డఫే—అట్లయిన చెప్పెద రహస్యముగా నుంచవలయును సుమండీ ! లేకున్న మంత్రులతో పని

రంగా—నీకాభయమువలదు.

డఫే—గోపన్నగారికి రాముఁడు కలలోఁ గన్పడి తనకు గుడిఁగట్టించుమని చెప్పగా నతఁడు తనవద్ద డబ్బులేమి సర్కారు ద్రవ్యమును ఖర్చుపెట్టి పని పూర్తిఁజేయించి దానిని ప్రజలవలన వసూలుచేసి పంపుటకై చందాలను పంపినాడని గ్రామమంతయుఁ బ్రతీతిగా నున్నది. నేనక్కడనున్న దినములలో మహావైభవముగ నుత్సవములు సాగుచున్నవి. ఇదియేనేను విన్న పెద్ద విశేషము.

రంగా—ఇదియా ! అయితే మనకెందుకులే యాగొడవ నాతులోని కేగ సమయమగుచున్నది. నీవుకూడ పోయి రేపురమ్ము.

షహే—చిత్తము (నిష్క్రమించును.)

రంగా—ఇదియాసంగతి. భద్రాచలందస్తు యిదివరకే రావలసియుం డెను. ఆలస్యమగుటకు కారణమిది సహేతుకముగనే యున్నది. ఇంకేమి. ఇదియొక్కటుండ వేరుమార్గముంకై వెదకికొనుటయేల. ఈతరుణము వదలిపెట్టరాదు. నేనీదినముననే సమయము జూచుకుని తానీషాగారితో మంత్రులిర్వురు గోపన్నయుఁ గలసి రామాలయమనువంక నానులక్షల రూప్యములను సంగ్రహించిరని పలికెద. హుజూరునకుఁ దెలియకుండ వారి ద్రవ్యము వెచ్చింపుటయను నేరముండియే యున్నది గదా? దైవము రక్షించిన నాయీకల్పనము సాగకుండునా? సాగినదా రొట్టె నేతిలోఁబడినదన్నమాటే. దీనితో మంత్రులకు స్థానభ్రష్టత్వము, రామదాసుగారికి కారాగృహప్రాప్తియు నాకు భద్రాచలంతాలూకా తహసిల్దారీపదవియు ఇదే మార్గము. (వెళ్ళును.)

(తెరపడును.)

ద్వితీయరంగము—తానీషామహాల్.

(హుక్కాను బీల్చుచుఁ దానీషా గూర్చుండియుండును.)

తానీ—ఎవరక్కడ?

సేవకుఁడు—(ప్రవేశించి) హుజూర్! హాజర్ ఆదాబ్ బందగీ హాజరత్.

తానీ—శిరస్తాదార్ రంగారావు సాహెబ్కులేరే ఆ.

సేవ—హుజూర్కా హుకుం బరాబర్. (నిష్క్రమించును.)

తానీ—ఏమో యను కొందురుగాని ప్రపంచమున రాజ్యపాలన మొనర్చుటకన్న కష్టము వేరొకటిలేదు. న్యాయబుద్ధిని భూమి

నేలవలయునని తలంచువారికి సుఖమనునది లేదు. సామాన్య జనమంతయు రాజుంగాంచి వారికేమి ? మహారాజులు. సకలైశ్వర్యములు, భాగ్యభోగ్యములు కలవారని వచించుచుం దమ యదృష్టమునుగూర్చి తిరస్కరించుకొను చుందురు. కాని యొక్క కూలివానికున్న మనశ్శాంతియు, నానందము రాజైన వానికి లేదనుసంగతి వారెఱుంగరు. విరహిణి విరోధియగు ప్రాణిమాత్ర శాంతుసివలె ధర్మప్రభువగు రాజుకూడ నొకానొక ప్పుడు జననిష్ఠురములకుఁ బాత్రుఁడుకాక తప్పదు. దేశకాల పరిస్థితులే యిట్లు మార్పుఁ జెందియుండ యిప్పటి మానాటి మహమ్మదీయ ప్రభువుల పరిపాలన విధానమంతయుఁ గడు విచారకరముగా నున్నది. తంత్రములు జాతి మత వైరములే వీరి పాలనకుఁ బ్రధానసూత్రములుగాఁ గన్పట్టుచున్నవి. ఖడ్గ ముఖముననే జనులఁ బాలింపవలయునని వీరిసిద్ధాంతము. ఎంత విపరీతము. కంచెయే చేనుమేసినట్లు రాజే యధర్మమునకుఁ బూరఁబడుచుండ రాజ్యముకు శాంతియు, జనులకు సుఖమెక్కడిది ? ఏయేజాతుల కేధర్మములుకలవో రాజైనవాఁడు గుర్తెఱింగి వారాధర్మములఁ దప్పక నడపుచున్నారో లేదోయను యంశమును గనిపెట్టవలయును! అందులకుగా నొక యుద్యోగుని నియమించి మితిమీరిన వారిని శిక్షించునట్లు చేయవలయును. ఇదంతయు శూన్యమగుటయేగాక మీఁదుమిక్కిలి యగ్రవర్ణముల నధమవర్ణములలోనికిఁ దాఱుమాఱుఁ జేయుచు స్వధర్మమును గంగలోఁ గల్పుచున్నారు. ప్రజాపరిపాలనయే యింతలక్షణముగనుండ నిఁక ప్రజోపయోగకర శాసన నిర్మాణమందెంత బద్ధమత్సరులై యుందురో వేర నుడువనక్కర లేదు. మరియొక్క సంగతి. సకలజాతి సమత్వమును గల్గియుండుననియు, సకల రాజ్యాంగ సంరక్షణమందు దారితెరినవారును బుద్ధికి బృహస్పతి సమానులైన యక్కన్న మాదన్నగార్లను

నేను మంత్రిలముగా నుంచితిననియు సాటివారికి నాపై క్రోధము వృద్ధియగుచున్నది. కానిమ్ము దానికి నేనేమిఁచేయఁగలను. సాటివారితో విరోధము కల్గునని దేశము నన్యాయముగఁ బాలింపవచ్చునా ? అయ్యాదెన్నటికిని పనికిరాదు దైవము మెచ్చినదే మెచ్చుటగాని జనుల మెప్పులతో నాకు నిమిత్తమెంతమాత్రమును లేదు.

సేవకుఁడు—(ప్రవేశించి) ఆదాబ్ బందగీ హాజరత్.

తానీ—క్యాహువా ?

సేవ—సర్కార్ ! శిరస్తాదార్సాహేబ్ ఆయాహై.

తానీ—భీతర్భేజ్దో.

(సేవకుఁడు నిష్క్రమింప రంగారావు వచ్చి సలాముచేసి నిలువబడి యుంఢును)

తానీ—రంగారావ్ ! కూర్చుండుము.

రంగా—(కూర్చుని) దేవరవారి యనుజ్ఞయేమి ?

తానీ—ఈసంవత్సరపు జమాబందీ లెక్కలేవి ?

రంగా—హుజూర్ ! చిత్తగింపవలయును. (ఎదుటనుంచును)

తానీ—(తిరుగవేసి చూచుచు) అన్ని తాలూకాలనుండియు రావలసిన ద్రవ్యమంతయు బొక్కసమునకుఁ జేరినదా ?

రంగా—అంతయును వసూలైనది. ఒక్కరూప్యమైనా మిగులలేదు.

తానీ—ఇంక నేతాలూకాయైన దస్తు పంపుటయందు వెనుక దిగఁబడియున్నదా ?

రంగా—(తనలో)ఇదేసమయము గ్రంథములోనికి దింపుటకు.(ప్రకాశముగా) ఇంకను భద్రాచలం తాలూకా ఖజానా హుజూరుకుఁ జేరలేదు.

తానీ—కారణమేమో నీకుఁ దెలియునా ?

రంగా—నాకేమియుఁ దెలియదు.

తాసి—మంత్రులు వెడలిపోయిన తర్వాత నీవేమైన తాఖీదున్వ్రాసి పంపియుండలేదా?

రంగా—పంపియుంటినిగాని దానిసంగతి యంతయుఁ జాలకలదు.

తాసీ—ఏమాసంగతి?

రంగా—దానివివరమేమో నాకుఁ దెలియదు.

తాసి—ఓయీ! అర్థముకాకుండునట్లు మాట్లాడెదవేల? సరిగా చెప్పుము.

రంగా—సర్కారువారికి మామాటలయందు విశ్వాసము లేనపుడు మేమేమని మనవిచేసికొందుము? మంచికాని చెడుకాని మంత్రులే చెప్పవలయునుకాని మామాటలేమియుఁ బనికిరావు. అంతకు మిగిలివచ్చినయెడల మాయుద్యోగమునకు నీళ్ళు వదలుకొనవలసినదే.

తాసీ—ఓయీ! నీ తికమకలు నాకర్థముకాలేదు. మాకొకరియందభిమానముకాని, విరోధముకాని లేదు. అనుపమానధీ విశేషజ్ఞులగు మంత్రులపై విశ్వాసముంచుట తప్పందువా?

రంగా—మీవిశ్వాసమునకుఁ బ్రతిఫలముగా వారేమిచేయుచున్నారో తమకుఁ దెలియునా? అందలి మోసమున్ను తామిప్పటికైనా కనిపెట్టఁగల్గితిరా?

తాసీ—నేఁడు క్రొత్త ప్రసంగముల మొదలుపెట్టుచున్నాఁడవు. బొమ్మన్నజీర్లేమి? మన్నేమి మోసముచేయుటేమి? ఇది కడు చిత్రముగా నున్నది. నీకును వారికిని విరోధమున్నదా యేమి?

రంగా—క్షమింపవలయును. నేనికమాట్లాడను. వ్యర్థసంభాషణముఁ జేసి యాబ్రాహ్మణులపై తమకున్న విశ్వాసమును బోఁగొట్ట

తలంపను. సంస్థానములోని ద్రవ్య మెంతమంది సంగ్రహించు కని పోవుచుందురో వారిలో నీవొకడవు.

తాని—నీప్రసంగమంతయు పృష్ఠతాడనము దంతభగ్నమన్నట్లున్నది. ఒక విషయమై మొదలుపెట్టి చివరయొక దానిలోనికిఁ దెచ్చితివి? ఇంతకుఁ గావలసిన సంగతికి సమాధానము రాలేదు. ఎందులకీ యూక దంపు? నీకదంపులో నున్న దంతయుఁ జెప్పుము. ఇది సర్వ్యార్థ్యముం తెలిసినదా?

రంగా—భద్రాచలం తాలూకా తహసిల్దారుగా నెవరో తమకుఁ దెలిసియే యుండును?

తానీ—తెలియును. మాదన్నగారు తనకుఁ దగ్గరవాఁడనియు యోగ్యుఁడనియు చెప్పి తాసిలికా యుద్యోగ మిప్పించెను. పేరు గోపన్నయని జ్ఞాపకము.

రంగా—నే వింటినది వచింపుచున్నాను. ఈసంవత్సరము హుజూరునకు రావలసిన యారులక్షల రూప్యములు రామార్పణమై పోయినవి.

తాని—(అదరిపడి) ఏమది? మరల వచింపుము.

రంగా—ఆతహసిల్దారుగాడు ఖజానాకుఁ జేరవలసిన యారులక్షలను వెచ్చించి రాములవారికి గుళ్ళు, గోపురములు కట్టించినాఁడట.

తానీ—మాయనుమతిని పొందక మా ద్రవ్యమంతయు వెచ్చించినాఁడా? అంత నిర్భయమా?

రంగా—వలయునెడల తామకూడ పరిశీలించి కనుగొనవచ్చును. లేకున్న పంపవలసిన గడువు దాటిపోయినను రొక్కమంతయు హుజూరున కెందువలన రాలేదో.

తానీ—తెల్గుమంత్రు లుండగనే యీవార్త నీకుఁ దెలియవచ్చెనా? లేక వారూరకేగిన పిమ్మట తెలిసెనా?

రంగా—వారు గ్రామాంతర మరిగిన పిదప నాకీసంగతి తెలిసినది. తా మెవ్వరియందు నమ్మకముంచి ప్రవర్తించు చున్నారో వారిచే నిర్దేశింపఁబడినవాఁడే యీగోపన్న. ఇట్టివానియందు మాదన్నగారికి నమ్మక మెట్లు కుదిరెనో తాము యోజించితిరా?

తానీ—అది యేమంత పెద్దసంగతి? ఇంతవరకు తెలుగుమంత్రులకీ సంగతి యింకను దెలియలేదు. తెలిసిన వారిట్టూరక యుండరు.

రంగా—సర్కారు వారికాభిప్రాయ మక్కరలేదు. వారికిఁ దెలిసినను వారా గోపన్నగారి విషయమై యేచర్యఁ జరుపరు.

తానీ—నీవు చెప్పునది మాకెంతమాత్రము నచ్చలేదు. నేనింతవఱకును నా సర్వాధికారములును వారికిచ్చి స్వేచ్ఛాపరముగా కాలముఁ గడపుచుంటిని. ఈక్షణమువరకు వారు నా కెట్టి ద్రోహముఁ జేసియుండలేదు. నాకెట్టి యనుమానమైన జనింపలేదు. నీవు చెప్పువానివలన మాకు మహోపకారమే కలిగినది. ఇట్టిస్థితిలో కొండకు వెండ్రుకను ముడిపెట్టినట్లు తహసీల్దారుగు రాజధన మపహరింప నయ్యది నీవు మంత్రుల కల్పితమని వారిపైఁద్రోయఁ జూచుచుంటివి. ఒకవేళ మాదన్నచే పంపఁబడినవాఁ డగునా కాదా యని నీవు ప్రశ్నింపవచ్చును. దానికిని సమాధానమున్నది. యోగ్యుఁడనిచెంచి యుద్యోగ మిప్పింప నాదురాత్ముఁడు మృత్యువును వెంటఁబడి పిలిచినట్లు దుష్కార్య మొనర్చి ప్రభుకోపమునకుఁ బాత్రుఁడై యుండెను. అంతమాత్రమున మంత్రుల తప్పవచ్చునా! యినుముఁగూర్చి యగ్నికి సమ్మెట దెబ్బలన్నట్లు క్రిందివాఁడు స్వయముగఁ జేసిన నేరమునకు మంత్రులను శిక్షింపుమందువా?

రంగా—క్షమింపవలయును. అవతరించిన ధర్మస్వరూపులగు దేవర వారికి పరహృదయము లెంతమాత్రము గోచరము కామి

యట్లు తలంచుచున్నారు. ఈ తహాసిల్దారుగా రెవ్వారో కారు మంత్రులకు మేనల్లుఁడు. ఈయనతల్లి మంత్రులకుఁ దోఁబుట్టువ దీనిని కప్పిపుచ్చి దగ్గరివాఁడని నౌకరీ యిప్పించిరి. అదియునగాక మంత్రులకీవిషయమేమియుఁ దెలియదంటిరి.. మేనమామల కెఱుఁగరాకుండ నాలుఁగులక్షల రూపాయలను స్వేచ్ఛగ వెచ్చించుటకా బాపనికి సాహసముండునా? ఉన్నను గుళ్ళు కట్టించుటకార్లక్షలు కావలయునా? దీనింబట్టి నిజమెంతవర కున్నదో మీరే యోజింపవచ్చునే?

తానీ—ఏమేమీ! ఇదొకవింతగా? బొమ్మన్నవజీర్లకతఁడు మేనల్లుఁడా? నాకీసంగతి నేఁటివరకుఁ దెలియదు. ఎంత సాహసము. కానిమ్ము మించినదేమియునులేదు. అక్కన్న మాదన్న గార్ల సంగతినిఁగూర్చి తర్వాత యోజింతము నీవీక్షణమే తాఖీదువ్రాసి మామోహరు వేసి గోపన్నను నిల్చున్నవానిని నిల్చున్నట్లు ఖైదీగా మావద్దకు గొనిరాఁదగు దూతలం బంపుము

రంగా—(తనలో) భళీ! ఇప్పటికిఁ గృతకృత్యుఁడ నైతిని. (ప్రకాశముగా) చిత్తము. నేనిప్పుడే యాపనిని నెరవేర్చుచున్నాను. (వెళ్ళును.)

తానీ—ఔరా! ఇంతమోసము సంభవించునని కలయందైనఁ దలంచితినా? సమస్తాధికారములు వారిపైననుంచి నేను విశ్రమించియున్నతరి బొమ్మన్నవజీర్లు నన్ను మోసపుచ్చఁ జూచుచున్నారని నేఁటికి వినుట సంభవించినది ఇది నిశ్చయమా! అబద్దమా యను సంగతిని నిర్ణయింపవలయును ఈకార్యము వీరిప్రోత్సాహవశమున జరిగెనా లేక గోపన్న స్వబుద్ధివలనఁ జేసియుండునా యను నిశ్చయమును గ్రహింపక యీశిరస్తాదారు మాటపైని తొందరపడరాదు. వారు జమాబందినుంచివచ్చిన

వెంటనే యీసంగతిని విచారణ సేయవలయును. ఈగోపన్న తమ మేనల్లుఁడను విషయము వారు నాతో మొదటనేచెప్పక పోవుటకు హేతువేమో? ఇదియొక విచారణీయాంశమే. ఇంక గోపన్నవిషయమై కొంతమందివలన భద్రాచలం తాలూకా తహాశిల్దారు భక్తుఁడని వినియుంటిని మాదప్రియ్యొక పాలుఁడు తనపొట్టకూటికై గాక దైవకార్యమున కుపయోగపరచు టెంత యు మంచిదేకాని దాని నిజమెట్లు తెలవలయును? ఏదియె ట్లున్నను రాజధర్మము ననుసరించి కఠినముగ దండించియె తీర నగును లేకున్న ప్రతివానికిని ధనము నెగవేయుటకిదే యా ధారము కన్పడుచుండును. ఆగోపన్నను సర్కారుధనము వెం టనే చెల్లించిన వదలెద లేకున్న తగినట్లు దండింపక తప్పదు. (నిష్క్రమించును)

(తెరపడును.)

తృతీయ రంగము—గోపన్నగారి గృహము

(గోపన్నయు, వెంకటేశము, నుపవిష్టులై యుందురు)

గోప—చెలికాఁడా! రామాజ్ఞను సాంగముగా నిర్వర్తించుటచే నా కిప్పుడు నిర్భరానందము కలుగుచున్నది.

వెంక—సదానంద స్వామిప్రియ్య పరిపాలకుఁడగు రాముని కార్యమునం దానందముకాక వేరేమియున్నది?

గోప—సీతా రామలక్ష్మణ ప్రతిష్ఠ బాగుగ జరిగినదా? కార్యసమ యమందు లోపమేమియు రాలేదుకద?

వెంక—దైవసంకల్పానుసారముగా జరిగినకార్యమునకు లోపమెచ్చట నుండి వచ్చును?

గోప—పౌరులందరును యథాశక్తిని స్వామి కైంకర్యమునకు చం దాల నిచ్చిరా?

వెంక—ఇంతవరకును ఖర్చుపడిన ద్రవ్యములో సెస్మిదవ భాగమైన పూర్తికాలేదు. నీవెట్లు ధైర్యమును వహించియుంటివోగాని నాకున్న భయమునకు మితిలేదు.

గోప—నీభయకారణమేమి ?

వెంక—పురజనులు మూఁదిత్తురనునమ్మకముతో రాజధనమును వెచ్చించితి వింతకన్న నేమికావలయును? నాభయమునకుఁగారణము.

గోప—మిత్రమా! నీ వెంత వెఱ్ఱివాఁడవు ?

మ. వరవంశంబునఁబుట్టి బ్రాహ్మణుఁడనై ♦ భక్తాను దాసుండనై
పరమాసక్తిని గ్రంధజాలముల సం ♦ భావించి యాసక్తితోఁ
చిరవాంఛన్బరియించి మ్లేచ్ఛునకునై ♦ శ్రీరాము వాక్యంబుల
న్బరిపాలింపఁగలేని నాజననమే ♦ వ్యర్థంబుకాదే సఖా!

సకల జగన్నాటక సూత్రధారియై సమస్తక్రియాచరణ సమర్థుఁడైన శ్రీరాముని సంకల్పానుసారముగ జరుగు కార్యములకు మనమా కర్తలము. ఆదేవుని యనుమతిలేక రెప్పనైన వాల్పఁగలమా. రాజధనమును వెచ్చించినది నేనేకాని వెచ్చింపఁజేసినది నేనుకాదు శ్రీరామచంద్రుఁడు. ఆ మహానుభావుని యిచ్ఛాశక్తికి జగమే తలక్రిందగుచుండ మనలెక్కయేమి ? అట్టి దేవదేవుని వదలి యొక్క యవనాధీశ్వరుని శాసనమునకా మనము భయపడవలసినది. తానీషాయని నీవేమో పలుమారు లతనిం దలఁచికొని భయపడు చున్నాఁడవు కాని ప్రభువును మనుష్యుఁడే కాని మానవాతీతమైన వ్యక్తికాదు. జనులందరును గౌరవించునది, వారుభయపడునది రాజనామమును వహించిన మానవునకుఁగాదు. తత్సింహాసనమునకు లోఁబడుచున్నారు. ఆశక్తి యా స్థానమందున్నదికాని మానవునియందు లేదు.

వెంక—అట్లయిన మానవునకాపదవి యెట్లువచ్చినది ?

గోప — పాలితుల సంపూర్ణాంగీకారమున వచ్చినది. పాలితుల సహాయము ను బడయకుండఁ బాలకుఁడు చేయియైనఁ గదల్పఁజాలఁడు. మనమందరమును వేర్వేరు మార్గముల నాప్రభునకుఁ దోడ్పడుచుండుటచేత నే రాజుయొక్క నటనము ఫలించుచున్నది. మనము వేతనములని వానివలన నెలనెలకుఁ బరిగ్రహించు ద్రవ్యమంతయుఁ బర్యాంతరమున మనద్రవ్యమును మనమే తినుచున్నవారము. అంతియేకాని రాజుల కష్టార్జితము పైసయైన లేదు. రాజుల బొక్కసమంతయు జనుల కష్టార్జితమని తెలిసికొనుము.

వెంక — అట్లయిన ప్రభువిత్తమని యెందుకు పచింపవలయును?

గోప — దానికొక కారణముకలదు. ఎవనిని రాజుగా మనమెంత కాలము గౌరవించి యాపీఠమున నిల్పుచున్నారమో యంత కాలము జనులందరు వాని యనుమతిని పాలింపవలయును. అంతియేకాని మనకిప్పుడు సంపూర్ణమైన దైవశాసనమును బరిపాలించుపట్ల నెవ్వరికిని భయపడవలసిన యక్కరయే లేదు. ప్రభువైనవాఁడీ పరమార్థమును గ్రహింపక మనకుఁ గష్టముల నిచ్చునందువా? అవశ్యము వానిని బరిగ్రహింపవలసినదే. కారణ మేమన,

గీ. కష్టతతులెన్ని వచ్చినఁ ♦ గలఁగకుండ
చిరమనస్స్థైర్యమును దాను ♦ చిక్కఁబట్టి
దైవవిధి నొనర్చుటయె త ♦ ధ్యంబటంచుఁ
దలఁచి సంసిద్ధులై యుండ ♦ వలయు నరులు.

ఇదియే నానిశ్చయాభిప్రాయము.

వెంక — పరులకు మాత్రముపదేశింపవచ్చును కాని స్వవిషయమున నాచరణలోనికిం దెచ్చుకొనుట కష్టము కారణమేమన, రాజు తలంచుకొనిన దెబ్బలకుఁ గొదువలేదన్నట్లు నిన్నిప్పుడు

కరిన శిక్షలకుఁ బాల్పడఁజేయుననుకొనుము. పిమ్మట వృత్తాంత మెట్లున్నను ముందు నీకు బాధయేమైనఁ దప్పునా?

గోప — వెంకటేశా! నీమాటలు వినిన నాకు నవ్వు వచ్చుచున్నది. నానాఁటికి నీయజ్ఞానము మితిమీఱుచున్నదేమి? సకల సేనా సమేతుఁడైన రాజు చేయఁజాలని కార్యమున్నదాయని నన్ను ప్రశ్నించుచున్నావా? నిజమునకు నిన్ననవలసిన పనిలేదు. ఇదంతయుఁ గాలమహిమ. దానివలననే.

చ. జపముఁ జేయమాని కడు ♦ సాహసవృత్తిఁ జరించి క్రుద్ధుఁడై
తపము నొనర్పఁ బాపమను ♦ దానిని బోయి కుమార్గగామియై
కపటమనస్కుఁడై కలుష ♦ కార్యములందె మనస్సునిల్పుచు
న్గృపణుఁడటంచుఁ బేర్వడ ని ♦ కృష్టుఁడు బ్రాహ్మణుఁ డయ్యె నేఁటికిన్.

మన హృదయగోళము దంతశ్శ్వాతమైయున్న మహాశక్తిని స్వాధీనముఁ జేసికొనలేక కులధర్మాచరణమును గోతిలోఁ బడఁద్రోసి హైన్యమునకొడిగట్టి నీచపు జీవనమొనర్చుచున్న మనవంటివారికి రాజదండనమన్న భయముకలుగక మానునా?

శా. కాలంబైన జపంబొనర్పక నిరా ♦ ఘాటంపు షట్ఛాస్త్రివా
చాలత్వం బెడఁబాపి భూస్థలి వసం ♦ స్కారంబునార్జించి వే
దాళిన్గాలను బెట్టు నీచులగు సం ♦ ధ్యాహీనులౌ కర్మచం
డాలుర్బ్రాహ్మణనామధారణిఁ గ ♦ ట్టా! యాత్మవిజ్ఞానులే?

వెనుకటి దినములయందలి బ్రాహ్మణులకును నేఁడు మనకుఁ గన్పట్టుచున్న బ్రాహ్మణులకును పోలికయే లేదు. ఆనాఁటి విప్రమండలిని దిరస్కరించుటయుఁ దిరిగి యభివృద్ధినందుటయు నెక్కడిది? వారాధ్యాత్మిక బలసంపన్నులు తపోబల విరాజితులు, వేదాధ్యయన నిరతులు వేదాంగపారఁగతులు కనుకనే చక్రవర్తులైనవారు వారిపాదధూళిని నిరంతరము శిరమునఁ దాల్చుచుండెడివారు. తమ పాలనలోనున్న వైదిక

కర్మావలంబులకుఁ దగిన వసతులనిచ్చి వారిచే నే సేవకవ్యాపారముఁ జేయింపక వారిధర్మములను సంరక్షించుచుండెడివారు. అట్టివారిప్పు డెక్కడనున్నారు ? ఆరాజులును లేరు. ఆవిప్రులును లేరు. అయాత్మశక్తి ప్రకాశము లేదు. ఇదియొక కాలము తెలిసినదా ?

సీ. జగమునఁ దులలేని ♦ సద్యశస్సాధన
కనువైనమార్గమీ ♦ యాత్మశక్తి
శాశ్వత మోక్షంపు ♦ సౌధమున్జేరఁగ
ననువైన మార్గమీ ♦ యాత్మశక్తి
కామాది శత్రువ ♦ ర్గములను గెలువఁగ
ననుకూల సాధన ♦ మాత్మశక్తి
శత్రుదత్తములైన ♦ సకల కష్టమ్ముల
నాక్రమింపఁగనీయ ♦ దాత్మశక్తి
గీ. అట్టి యాధ్యాత్మికజ్ఞాన ♦ మవనిలోనఁ
దెలిసికొనలేక వ్యర్థులై ♦ దేబెలగుచు
తమకుఁగల్గిన హీనంపు ♦ దశకుఁ దామె
హేతువైయుండఁ గీర్తిఁ గాయిం ♦ కెటులఁగల్గు.

ఆశక్తిని సంపాదించిన వానినేప్రభు వేమియుఁజేయఁజాలఁడు. ఒక వేళపీడించినను దత్పీడ లేమియు వానినంటవు. కావున వేరు సందియమండి శ్రీసీతారామ పాదారవిందములఁగొల్చుచుందము. రానున్న యాపదలు వలదన్న పోవు. శరీర మెన్నివిధములఁ బోషించినను మట్టిలోఁ గలయక మానదు. కానున్న పనులు కాక మానవు. ఆమహాత్ముని దయ యొక్కటుండవలయునుగాక. కొండవలె వచ్చిన యాపదలు బెండువలె తేలిపోవును.

వెంక — అట్లయిన నీయభిప్రాయము బ్రాహ్మణులు తమ ధర్మముల

నన్నింటిని నెప్పుడు విసర్జించిరో యదియే దేశాభ్యుదయనాశ నమునకు ప్రథమదుశ్శకునమని తేలినది. అంతేయా ?

గోప—సందేహమేమి ? మొదల పారులు కొంచెము తోడ్పఁజూపించిరి. వారి ననుసరించి తక్కుంగల కులములన్నియుఁ బయలు దేరినవి. తిలలవాపము తిలకోక పీడికెడన్నట్లు ప్రతివాఁడును కొంతభాగమును పంచుకొనియే యున్నాఁడు. కాని బ్రాహ్మణులు కులముంకే గాక ప్రతికార్యమునకు ముందడుగువై యుండుటచే నీవిషయమందుకూడ నగ్రతాంబూలము వారికే యిచ్చిరి. ఈకాలమున బ్రాహ్మణుఁడు తలపెట్టని కార్యమేది?

సీ. కులము లేకమ్మగఁ ♦ గలుపఁగ మదినెంచి
పనిజేయువాఁడె యీ ♦ బ్రాహ్మణుఁడు
వర్ణాంతరవివాహ ♦ పరమభాగ్యంబును,
బ్రాపింపఁ జూచునీ ♦ బ్రాహ్మణుండు
మద్యపానమొనర్చి ♦ మద్యక్రయమునకై
బయలుదేరెడివాఁడె ♦ బ్రాహ్మణుండు
న్యాయవాదినటంచు ♦ నన్యాయసాక్ష్యము
న్బల్కించువాఁడె యీ ♦ బ్రాహ్మణుండు
గీ. తనకుఁగల్గిన చండాల ♦ తను మరచియు
జాతిఖండాలురను విప్ర ♦ జాతిలోనఁ
గలుపఁగాఁ జూచువాఁడె యీ ♦ బ్రాహ్మణుండు
బ్రాహ్మణుఁడు చేయఁజాలని ♦ పనులుకలవె.

న్యాయవాదినని పెద్దపెద్ద బిరుదావళితో వెలపొడుగు దుస్తులతో న్యాయస్థానమునకేగి వాది ప్రతివాదులచే నసత్యములఁ బల్కించువాఁడు తానే. బ్రహ్మవేత్తలైన మహామునుల శృతివాక్యములకుఁ దన దుష్పాండిత్యముచే లేని యర్థములఁ గల్పించి జనులను దుర్మార్గములయందుఁ బ్రవేశపెట్టువాఁడు

తానే. సాంఘికశక్తి, దేశభక్తియుఁ గావలయునని పల్కుచు మహాసభలలో రంగస్థలములనెక్కి యుపన్యాసములనిచ్చి కార్యసమయమునఁ దొంటచేయి చూపించువాఁడుతానే. ఈవిధముగ సర్వతోముఖపాండిత్యమును బ్రకటించుచు కుడియెడమ భేదముల విసర్జించి పల్కుచుండుటచేతనే బ్రా [illegible] తక్కిన వర్ణములవారికంతె తేలికయైనది. కావున మనము నిశ్చలచిత్తముతో బాహ్యవృత్తులను సైతముమరచి రాముని ధ్యానించితిమా మనకది సకలకష్టసంహారము. సకలాపదోద్ధారకము. ఇప్పటికైన నీశంక వదలినదా ?

వెంక—నీవేమో చెప్పుచున్నావుగాని నాహృదయమింకను గుదుట పడలేదు. నిన్నటిరేయి నాకు చెప్పరాని దుస్వప్నములు వచ్చినవి. నామనమంతకుఁ గలఁతనందుచున్నది.

గోప—మిత్రమా! ఏటికి నీకంతభయము. నన్నేమిచేయుదురు? మించివచ్చిన చెఱలోఁ బడవేయుదురనియేగదా నిశ్చయముగ నాకట్టిభాగ్యము రావలయునుగాని పరమానందముతో రామభక్తి సామ్రాజ్యమున గంతులు వైచుచుందును కారాగృహమన దోషులకది చెఱసాలకాని యనపరాధులకది పరీక్షాగృహమే. మానవునకు భక్తినివృద్ధిఁ జేసికొనుటకును, తాపత్రయేషణత్రయమును వదల్చుకొనుటకది యత్యంతోపయోగకరము.

(తెరలో సందేహమేమి)

అదిగో నాప్రేయసి గృహకార్యభారముఁదీర్చి యిటు వచ్చుచున్నది.

(శారదాంబ ప్రవేశించును.)

శార—నాథా! ఏమనుచుంటిరి? చెఱకేగుటయే శుభప్రదమనియా! ఇంక నందఱకు సంశయమేమైన కలదా ఏభగవంతుఁడు మన

కు నష్టపుత్రఫలము నొసంగి స్వప్నసాక్షాత్కారము ననుగ్రహించెనో యట్టి రామభద్రుని యెడతెగక భజింపనవకాశము చిక్కుచుండ మనకింతకన్న భాగ్యము కలదా నిజముగ మనకట్టి యదృష్టము పట్టవలయును కాని మోక్షసామ్రాజ్యమప్పుడు కరతలామలకమే మీరేమియు దిగులందవలదు. మనపాల దాశరథి యున్నాఁడు

గోప—అర్ధాంగి వైనందులకుఁ జక్కఁగ వచించితివి

వెంక—ఆహా! ఇట్టినవితాము తల్లులు పూర్వజన్మకృత పుణ్యవిశేషమునఁగదా భార్యగా లభింపవలయును.

సేవకుఁడు—(ప్రవేశించి) అయ్యా! తానీషాగారి వద్దనుండి జవానులు వచ్చియున్నారు.

గోప—ప్రవేశపెట్టుము.

(ఇద్దరు యువనభటులు ప్రవేశము.)

యు-భ—మారాజ్! సలామాలేకుం. ఇద్దో తానిషాగారి హుకుం పట్కావస్తుండాము (ఇత్తురు)

గోప—(చదువుకుని) ప్రియసీ! మిత్రమా! నేనిప్పుడు నిశ్చయముగ ధన్యుఁడనైతిని.

వెంక—మిత్రమా ఏమది ?

గోప—మరేమియును లేదు నన్ను ఖైదీనిగాఁ గొనిరమ్మని తానీషాగార యనుజ్ఞ యైనది.

వెంక—అక్కటా! అనుకున్నంతయు నైనది. ఈవార్త యింతతొందరగా నచటికెట్లు పోయెనో ?

గోపన్న—వెంకటేశం ; ఇందు రహస్యమేమున్నది ? తెలిసినమాత్రమున మనకు భయమేమి ?

శార—(తనలో) కడుపునఁ బిడుగు వడినది కాని ధైర్యమును మాత్రము వదలరాదు.

వెంక—చెలికాఁడా! దుర్గంధ భూయిష్టమైన యాకారాగారమున
నెట్లు కాలమును వెళ్ళించెదవు?

సీ. ఘర్మాంబుపూరదు ♦ ర్గంధదూషితపు దే
హమ్ముమవాసనలతో ♦ నవసియుండ
మలమూత్రములచే ను ♦ రలని దుర్గంధంబు
మొనసినానానాళ ♦ ములనుముంప
తైలపాయికలచే ♦ త జనించు వాసన
బ్రహ్మరంధ్రంబును ♦ బగులఁగొట్ట
తరణి చంద్రులనైన ♦ దర్శింప నొల్లని
యట్టిహీనస్థితి ♦ నడఁగఁద్రొక్క
గీ. కావరంబున దుర్వార ♦ గర్వమునను
రాజభటుఁడైన నిందింపఁ ♦ బ్రాణములకు
ఘోరపరిత్యక్త నరకమై ♦ చేరియున్న
కారనేరీతిఁ గాలము ♦ గడుపఁగలవో.

గోప—మిత్రమా! నీవెంతయుఁ దప్పుఁదలంచితివిసుమా. చెఱసాల
యన నేమనుకొంటివి? దానికై యింత భయపడెదవేల.

సీ. నిరతంబు శ్రీరామ ♦ నిర్మలనామ పా
రాయణనొసఁగుఁ గా ♦ రాగృహంబు
బాహ్యవృత్తులఁ ద్రోలి ♦ భక్తినార్జించెడి
ప్రజ్ఞనొసంగుఁ గా ♦ రాగృహంబు
తాపత్రయేషణ ♦ త్రయముఁ బారఁగఁద్రోలి
రక్షించుచుండుఁ గా ♦ రాగృహంబు
సుస్థిరులను చిత్త ♦ శోధనమ్మొనరించు
రమ్యసాధనము కా ♦ రాగృహంబు
గీ. భక్తవర్యుల నిశ్చయ ♦ భక్తినెల్ల
ధైర్యవంతుల మానస ♦ స్థైర్యమెల్ల

నిర్ణయముఁ జేయ నిలిపిన ♦ నిలయముకద
యరసిచూడఁగ కారాగృ ♦ హంబు సఖుఁడ.

(వాకిట ధ్వని వినవచ్చును)

గోప—వెంకటేశం! ద్వారమున నాయల్లరియేమో తెలిసికొని రమ్ము.

వెంక—(వెడలివచ్చి) నిరువచ్చిన యాపదం దెలిసికొని కొందరు వ హితులు, భూస్వాములు వచ్చుచున్నారు. (అంతలో రహితులు మొదలగువారు ప్రవేశింతురు.)

యు. భ—లౌడిమూరాజ్! శరీకర్నేకు హుకుంనహా.

గోప—భలులారా! కోపింపకుఁడు. నేను సిద్ధుఁడనై యున్నాను.

భూస్వా—బాబూ! మాతండ్రి! నన్మెవ్వరికప్పగించి పోవుచున్నావు నాయనా! మాకేమిగతి? నీకడుపునపుట్టిన బిడ్డలవలె నన్నుఁ గాపాడిన నిన్నువదలిపెట్టి మేముండగలమా నాయనా.

ఒకడు— సీ. పంట లేదని నీవు ♦ పదముల నేఁబడిఁ
గరుణఁబ్రోచిన నిన్ను ♦ మరువఁగలనె

ఇంకొ— కరవుకాలములోనఁ ♦ గరములఁ దగ్గించి
ప్రీతిఁజూపిన నిన్ను ♦ విడువఁగలనె

మరియొ— నీసేవకులనెల్ల ♦ నీబిడ్డలంబోలె
కరుణఁజూచెడు నిన్ను ♦ మరువఁగలనె

ఒక రైతు— ప్రతిదినంబున రామ ♦ భక్తి ప్రబోధము
నలిపెడి నిన్ను ఏ ♦ దలఁగఁదరమె

గీ. దుష్టదైవము మానోట ♦ దుమ్ముఁబోసి
గతివిహీనులఁగాఁజేసి ♦ కడకు నిన్ను
గఠిన శిక్షలపాల్జేసెఁ ♦ గాదె బాబు!
నిన్నువదలిన మేమింక ♦ నిలువఁగలమె.

గోప—మిత్రులారా! నాయందు మీకున్న యపారవాత్సల్యమున కెంతయుఁ గృతజ్ఞుఁడను. నేనేమిచేసితినని నన్నింత యుగ్గించె

దరు? ఊరడిల్లుఁడు. నాకువచ్చిన భయమేమియును లేదు. కావలయునని చేసికొన్నదానికిఁ జింతిల్లరాదు. మీయందరితో నొక్కటి వచించుచున్నాను.

సీ. దైవాజ్ఞఁ జేయుచే ♦ తథ్యంబనుచు నమ్మి
కష్టంబులకు నోడిఁ ♦ గట్టినాఁడ
రామవాక్యమ్మనే ♦ నామనమ్మున నమ్మి
పరిభవదూషణలఁ గొంగుఁ ♦ బట్టినాఁడ
విధ్యుక్తమును నెఱ ♦ వేర్పుటకై నేను
పరిభవిత్తమును స్వయ ♦ పఱచినాఁడ
సీతామనోహరు ♦ సేవాఫలమునకై
కారాగృహముఁ జేరఁ ♦ గడఁగినాఁడ

గీ. దైవసన్నిధికిం జేరఁ ♦ దలఁచి బుద్ధి
పూర్వకమ్ముగఁ జెఱలకుఁ ♦ బోఁదలంచు
రామదాసుఁడనై నట్టి ♦ నామనమున
బాధలేకీతి స్మరణకు ♦ వచ్చునయ్య.

ఒకఁడు—బాబూ! మీబాధను మేము చూడఁజాలము. మేముకూడ మీవెంటనే వచ్చి తానీషాగారి కాళ్ళపైబడి యాఁడబ్రంతెయు మాతలలఁ దాకట్టుపెట్టియైనదెచ్చి మిమ్ము విడదల్చుకొందుము గాని, మీరు లేనిదే మా మొక్కనిమునను నిలువఁగలమా? ఈపదేండ్లనుండి మీవలన మేముకష్టించి యార్జించినదంతయు మీకే ధారవోసెదము.

గోప—కూడదు. మిత్రులారా! మీకీ కార్యము తగదు కష్టమైనను సుఖమైనను నాకుగా నేర్పడినది నేననుభవింపనేవలయు నాకుగా మీరు నెచ్చింపఁ దలంచినది శ్రీరాముల కైంకర్యమున కర్పించి యాదేవుని యుత్సవములఁ జేయించి నేను లేనిలోపము రాకుండఁ జేసిన నాహృదయము నిర్భరానందముఁజెందును

ఇంక వారు నాకిడుబాధలా ! శ్రీరామనామ కవచము నా హృదయమునకు నవయవములకు నాటి కప్పఁబడి యున్నంత వరకు వారిడుబాధలు నన్నేమియు నంటవు. ఇదియే యిందలి పరమార్థము. మిత్రులారా ! నాయీ కడపటిమాటలను మన్నింపుడు.

సీ. దాక్షిణ్య శూన్యులై ♦ దండములేఁబూని
ప్రక్కనరములూడ ♦ బాదుచున్న
కుమనస్కులై తుపా ♦ కి మడమల్వెన్నునఁ
బూనికతో మోపి ♦ పొడుచుచున్న
కరుణ యించుక లేక ♦ శశలను జేఁబూని
క్రొత్తనెత్తురుకారఁ ♦ గొట్టుచున్న
పసల క్రాగెడి ♦ జలమును మొగముపై
చర్మమూడునటులఁ ♦ జిల్లుచున్న
గీ. దైవసేవయె సత్కార్య ♦ తత్పరతయె
జీవనముగాఁ దలంచెడి ♦ శ్రేష్ఠతముని
మానసంబెన్నఁగా లవ ♦ మాత్రమేని
వెరుభావంబునందదు ♦ వెరువదవని.

మీరింక గృహముల కరుగుడు రామునిదయవలన క్రొలఁది కాలములో మిమ్ములను జూడఁగలను.

(కన్నీటితో వెళ్ళుదురు.)

య. భ—ఉరో. జల్దీఉరో. (చేతికి సంకెలలు దొడగుదురు.)

గోప—వెంకటేశం ! నాకనుజ్ఞయా ?

వెంక—నేనెచ్చటి కేగుదును. నీతో నుండువాఁడనేగాని వేరుకాదు.

గోప—చెలికాఁడా ! నామాటవినుము. నీవుకూడ నావెంటవచ్చిన దారాపుత్త్రపరిరక్షణమున కాధారములేదు. కావున నా యర్ధాంగిని బిడ్డతో నీవశముఁ జేయుచుంటిని. నీవు నావెంట రావలదు.

శార—హా! మీచరణదాసి మిమ్ము వదలి యొక్కనిముసముండునా? మాదిగులు మీకేమియు నక్కరలేదు. రాముని దయవలన మీకష్టము గట్టెక్కిన యెడల నన్నా గోల్కొండలో జూచెదరు. నిశ్చింతగ నిర్భయముగ రాముని వేడుకొనుడు మీబిడ్డకేమియు భయములేదు. ఇంత విశాలప్రపంచకమున నానిరోషింప నవకాశము దొరకకపోదు. అదియునగాక పవిత్రమైన శ్రీకృష్ణ జన్మస్థానమున కేగుచున్న మీరుణాత్రియ సంస్మరణము పనికిరాదు. రాముఁడు మీయాశయములఁ బాలించుగాక. పోయిరండు.

గోప—అట్లయిన సరియే.

14 వ అనుబంధము.

(భటులతో నిష్క్రమించును.)

వెంక—అక్కటా! రాజహస్తగత ద్రవ్యమును స్వీకరించుట పాపమని రెఱింగియు సేవకవృత్తికిలోఁబడి పాపశకలముల గ్రహించినట్లా ధనమును గైకొనినందులకు నామిత్రుఁడు తగిన ఫలితమనుభవింపఁ బోవుచున్నాఁడు. ప్రభువిత్త మెంతకలుషితమైనది.


సీ. మానాభిమానము ♦ ల్మంటఁ గలసిపోవ
మద్యపానముఁ జేయ ♦ మరులుకొల్పి
మోహియఁజాలము మేము ♦ మొఱ్ఱోయనుచు నేడ్వ
బీదలఁ బన్నుకై ♦ వేచివేచి
ఎద్దియోమిషఁబన్ని ♦ యేదోవిధంబుగ
జనులను ధనముకై ♦ సాగఁదీసి
పాపవ్యయంబులఁ ♦ బ్రజలపై విధియించి
వారీయకున్న కొం ♦ పలనెయమ్మి

గీ. తమ ధనాగారములనింపఁ ♦ దత్తరపడు
పుణ్యపాప విమర్శన ♦ బుద్ధిలేని
ప్రభుల విత్తంబుకంటెను ♦ వసుధలోన
మధుకరాన్నమపేక్షింప ♦ మంచికాదె.

అమ్మా! ధైర్యము వహించి లోనికిరమ్ము. కర్తవ్యము నాలోచింతము.

(తెరపడును.)





ఓమ్.

శ్రీ మేధాదక్షిణామూర్తయే నమః.

భక్తరామదాసు

అను

రామదాసవిజయము.

పంచమాంకము—ప్రథమ రంగము, తానీషా కొలువుకూటము.

తానీ—రంగారావ్! భద్రాచలం తాలూకా తహసిల్దారుసంగతి యేమయ్యెను?

రంగా—హుజూరువారి యాజ్ఞననుసరించి నాఁడే తాకీదునువ్రాసి జవానులను భద్రాద్రికిఁ బంపియుంటిని

తానీ—ఎన్నిదినములైనది?

రంగా—నేఁటికి పదిదినములైనది ఖైదీని గొనివచ్చియున్నారు. సెలవైనఁ బిలిపించెదను.

తానీ—పిలిపింపుము.

రంగా—ఎవరక్కడ?

సేవకుఁడు—(ప్రవేశించి) హుజూర్! హాజర్.

రంగా—మొన్నటిదినమున భద్రాచలమునుండి కొనివచ్చిన ఖైదీని హాజర్ పెట్టవలయును.

(సేవకుడు వెళ్లి సంకెలలతోనున్న గోపన్నను ప్రవేశపెట్టును)

తానీ—నిందితునిపై మోపఁబడిన నేరమేమి?

రంగా—సర్కార్! వినవించేసికొనెద (కాగితమును చదువును.)

ఇతఁడు బ్రాహ్మణుఁడు పేరు గోపన్న. ఇంటిపేరు కంచర్ల వారు ఈయన మనమంత్రులైన యక్కన్న మాదన్నగార్లకు మేనల్లుఁడు. మంత్రులయొక్క ప్రోత్సాహమువలన నీయనను సర్కారువారు భద్రాచలంతాలూకా తహసీల్దారుగా నియమించి పంపఁగా సదరు గోపన్నగారు గడచిన సంవత్సరమువరకుఁ గనుభయభక్తులతో నుద్యోగముఁ జేయుచు నీసంవత్సరము తాలూకామొత్తంమీఁద హుజూరుఖజానాకుఁ జేరవలసిన యారులక్షల రూప్యములను సర్కారువారి యనుజ్ఞగైకొనక స్వతంత్రముగ వెచ్చించి రామాలయ గోపుర ప్రాకారములఁ గట్టించెను. గాన నితఁడు రాజద్రోహియని నిర్ధారణముగుటచే ప్రభుసన్నిధికిఁ గొనిరాఁబడెను.

తానీ—నిందితుఁడా! ఇందులకు నీవేమిచెప్పెదవు?

గోప—మీశిరస్తాదారు చదివినదంతయు నొప్పుకొనియున్నాను.

తానీ—నీవు మాద్రవ్యము నేటికి వెచ్చించితివి?

గోప—శ్రీరామచంద్రునకాలయాదులఁ గట్టించుటకు వెచ్చింపవలసి వచ్చినది.

తానీ—నీకట్లుచేయుట కెవ్వరాజ్ఞయొసంగియున్నారు?

గోప—సకలజగత్ప్రభుండగు శ్రీరామచంద్రుఁ డనుజ్ఞనిచ్చియున్నాఁడు.

తానీ—అన్యా! మీరగ్రజన్ములు. మీరలెఱుంగని ధర్మములులేవు రాజులవద్ద సేవకులెట్లు మెలంగవలయునో మీకుఁ దెలిసియే యున్నదిగదా మాద్రవ్యమునెట్లు స్వతంత్రముగ వెచ్చించితివి?

గోప—మీరన్నదంతయు నిజమే. సర్వమెఱింగియుండియుఁ జేయక తప్పినదికాదు. దైవవిధానమునకుఁ దిరుగున్నదా?

తానీ—అంత తప్పైనపని యేమికల్గినది ?

గోప—ఆ మాలయ నిర్మాణ కార్యమనియు రామాజ్ఞ యనియు నే నీకెకుముందు వచించియుండలేదా.

తానీ—అన్యాయకరమై యధర్మప్రతిపాదకమగు కార్యము నొనర్చుటవలన నీకుఁ శాపము కలుగదా ?

గోప—దైవప్రీతికరమైన కార్యము నొనర్చుటచే పాపము కల్గునని నేఁడు క్రొత్తగ వినుచున్నాను

తానీ—చాలు చాలు. నీవాక్ప్రౌఢిమకు బీగము వేయుము రాజద్రవ్యమును స్వేచ్ఛగ వెచ్చించిన ద్రోహివి. నీకు పాపము లేదేమి? ఇట్టి కల్లబొల్లి మాటలఁ బల్కినఁ బ్రయోజనము లేదు.

గోప—మీరన్న దెల్లయు సూత్రమును క్రమము కాదు. నేను పోషించు రాజునకెన్నఁడును ద్రోహ మొనర్చి యుండలేదు. ప్రభువు మంగళమునకే నేనును వ్యతిరేక మొనర్చి యుండలేదు. రాజధనములో గవ్వయైనను నా స్వాస్థ్యంబునకుఁ గాని యనర్థకరముగఁ గాని వ్యయపఱచి యుండలేదు అట్టి నన్ను మీరు ద్రోహి యని నుడివితిరి. నేనెట్లు ద్రోహినైతిని ?

తానీ—(క్రోధముతో) నిర్భాగ్యుఁడా ! నీవు ద్రోహివి కావా నీ వెవ్వరి యనుజ్ఞం గైకొంటివి ?

గోప—ఇదివర కనేకమార్లు చెప్పియున్నాను. మరల వచించుచున్నాను రాముని యనుజ్ఞం బొంది యీకార్యము నొనర్చితిని. మీ రాజ్ఞకు మేమెట్లు బద్ధులమైతిమో యట్లే సకలలోక ప్రభుండును సర్వాంతర్వ్యాపితుండును సమస్తక్రియాచరణ సమర్థుండును నగు రామాజ్ఞకు మీరందరును బద్ధులు గావలసినదే

తానీ—ఓహో ! నీ మాటలెంత యానందకరముగ నున్నవి ? లోకములో మహానుభావులు పెక్కుమంది యుండ రాజాధిరాజులు

చక్రవర్తులుండ నీవంటి పేదవారునకుఁ బూటకూటికి గతిలేని వానికి రాముఁడు కనపడి తనకాలయముఁ గట్టుమని చెప్పెనఁట! ఇంతయును లోకులను గన్నుఁగప్పవలయునని నీవు పన్నిన పన్నుగడయని నేను తెలిసికొనలేననుకుంటివా? ఇఁక నిట్టి సంటి మాటలవలన నుపయోగము లేదు. నీవు మాద్రవ్యము నంతయు నిచ్చెదవా? లేక మాశిక్షలకుఁ జిక్కెదవా? ఇప్పటకేమైన గడవు కావలయునా?

గోప— అయ్యా! పరమేశ్వరుని సంకల్పమేనాఁటి కెట్లుగానున్నదో యెవ్వరెఱుంగుదురు? నాకు మీయెదుటనే కాను ఎవ్వరియెదుట నసత్యము లాడవలసిన యగత్యము లేదు. నా మాటయందు మీకు నమ్మకము లేకున్న పోనిండు నేనందులకుఁ జేయవలసిన దేదియును లేదు. నాకు దానివలన నొకలాక లాభముకాని, నష్టముకాని లేదు. మీరు నాకు గడువీయవలసిన యవసరము లేదు. నేఁటిస్థితియందు మీధనము నొసంగఁజాలను. మీయిచ్చవచ్చినట్లు చేయవచ్చును, భగవద్భయమును విసర్జించి సంభాషించు పరిముఖులతో నేనధికముగా ప్రసంగించి నాకాలమును వ్యర్థముగఁ గడుపఁజాలను.

తానీ—అట్లయిన నీసంగతియేమో పూర్తిగఁ గన్గొనవలసినదే. నేఁటినుండియు నీవు మాధనమును పూర్తిగఁ జెల్లించువరకును కఠినమైనశిక్షల నొసంగుచుండెద. నీరాముఁ డెట్లడ్డమువచ్చునో చూచెదను.

గోప—యవనాగ్రేసరా! బ్రహ్మానందము కలిగెను. నాకీజన్మమున నీవంటి హితుఁడు, బంధుఁడు, పరమోపకారి వేరెవ్వఁడును లేఁడు సంసార తాపత్రయమునుండి తప్పించి దైవచింతన కవకాశ మొసంగుచున్న నీదయకు నేనేమందును? కాని నేను బుద్ధిపూర్వకముగఁ జేసిన నేరమొక్కటి కన్పించుచున్నది. దానికిది శిక్షగఁ దలంచి కాలముగడపెద.

ఉ. పట్టెడుపొట్టకూటికయి ♦ బ్రాహ్మణకర్మముఁ బాడొనర్చి యి
ప్పట్టున స్వీయధర్మములఁ ♦ బాసినదా పరకీయసేవచే
నెట్టన నేటమున్గితిని ♦ నేనొనరించిన దుష్కృతమ్ము చే
పట్టక మానునే జగతిఁ ♦ బాయునె కర్మఫలాప్తి దేహికిన్.

దీనికిఁ బ్రాయశ్చిత్తక్రియ నిరంతర రామనామధ్యానమే కాని వేరు కాదు. కావున నాకుశీఘ్రగతిని సెలవిమ్ము. నాకై నీవు నియమించిన ప్రదేశమునఁ గూర్చుండి నాయిలవేల్పును బాడుకొనెద.

తానీ—(తనలో) ఏమి యీయాశ్చర్యము ? విపరీతముగానున్నదే ! కాని మ్రింకను చూడవలయును.

రంగా—భటులారా ! మీరీక్షణదీని గొనిపోయి చెఱసాలలోనుంపుడు

గోప—రామా !

14 వ అనుబంధము.

(గోపన్నను కొనిపోదురు.)

ద్వితీయరంగము—చెఱసాల

15 వ అనుబంధము.

గోప—రామచంద్రా ! కరుణాసాంద్రా ! జగదేకపూజ్యా ! అపారమైన భవదీయ దివ్యప్రభావమును గుర్తెఱుంగశక్యముగునే బ్రహ్మాదులకసాధ్యుఁడవగు నిన్ను నేనా తెలిసికొనగలవాఁడను మహానుభావా ! నీదయను సంపాదించుటకై నేను సమస్తమును విసర్జించితిని. దారసుతులపై గలమోహమును బరిత్యజించితిని. ఐహికభోగానుభవము నంతకుముందే వదలించితిని. నాకిట్టి తరుణమున నీవుగాక వేరెవ్వరుదిక్కు ?

మ. సురసంఘంబులపై మునీశ్వరులపై ♦ క్షోణీమహాదేవిపై
వరప్రహ్లాదునిపై సురారిబలిపై ♦ భక్తాన్వయశ్రేణిపై

పరమాప్తుండగు వాయునందనునిపై ♦ వాత్సల్యమున్బూఁపుచీ
కరయన్నారె మె ప్రోవఁగాననుచుహే ♦ శాదీనచింతామణీ.

లోకరక్షకా! నాహృదయమును బరీక్ష జేయు తలంపేమైనఁ గలిగియుండునా ? నీకట్టిసంకల్పముకల్గుట న్యాయముకాదు. కారణమేమన చరాచరహృదయాంతర్యామివగు నీపరీక్షకు నేను నిలువఁగలనా దేవదేవా! నన్ను జేపట్టి కృతార్థునిజేయుము.

(ఇర్వురు పహరాజవానులు ప్రవేశింతురు.)

ప్రథ—అరేఅల్లా ఎంతాఘూచారం వచ్చిందిరా ఖైదుఖానేకు వచ్చిందీ మొదల్ ఖుదాకీనాంలే రోతాహై మాబొక్కే జోహార్ చోంకు తల్సిందీలేదు. క్యాసబబ్?

ద్వితీ—ఔర్ ఏక్ బాత్ హై రే. హిందూహారోజ్ ఆదా శేర్చావల్ హింత సమ్మక్కప్ప కుచ్చిదేతేనే. కైసాఖాతాహై? ఎంగాంగు టూడురా? అయినా కైసే వహాంతక్ బచ్తేహై. ఎగరక్ అన్నకు దెప్పేసీ బందాఖుదాము త్మరహనా నూలుంహోతాహై కైసారహతాహై బాబా. క్యాసబబ్? నాకీగొప్ప ఆశ్చర్యంవుండీ.

(రంగారావు ప్రవేశించును.)

రంగా—ఓహో! రాజద్రవ్యాపహారియగు రామదాసుగారు కారాగారంబున బాధనము ననుభవించుచున్నారు. రామదాసుగారూ! హుజూరు ద్రవ్యముగూర్చి యేమిచెప్పితిరి ?

గోప—ఓకన్నచాకీ! నీయుద్దిష్టపు మాటలను నాతో నాడకుము. మాతాతసాగారి ద్రవ్యమునుగూర్చి నన్నడుగకుము. రాము నడుగుము.

రంగా—హుజూరుసొమ్ము ననుభవించున్నంతవరకు మీతానీసాగారా! నేఁడు మాతానీసాగారైనా రేమి ? ఆరులక్షలు మ్రింగినవాఁడవు నీవును మేమడుగవలసినది రాములవారినా ? అట్లనే

తొందరపడకుము. నీబ్రాహ్మణాధికార మడుగంటినను రాజ
సము మాత్రము నశించలేదు. ఎవ్వరోయిజవానులు!

ప్రథ—జీ! క్యాహుకుం.

రంగా—వీనిని వెలుపలికిఁగొనివచ్చి ముక్కోణమునకంటఁగట్టి కొర
డాలతోఁ గొట్టవలయును. దానితో వీనినోరడఁగి పడియుండె
నా సరిసరే. లేకున్న కోటముందరనున్న పెద్ద యినుపగుండును
దెచ్చి మెడపైబెట్టి యీమధ్యాహ్నము వేళ మిడిమెండలో ఇ
సుకనేలల నడిపింపవలయునని సర్కారువారిహుకుం. తెలిసె
నదా?

ప్రథ—హుజూర్కాహుకుం బరాబర్సేస్తాం.

రంగా—జాగ్రత. తప్పితిరా మీచొక్కకీలూడిపోవును. (వెళ్ళును.)

గోప—ఈశాసనప్రయోగము కలిప్రభుత్వమును మరపించుచున్నదే
కాకను రేమి. నీచులకు నవీనాధికారమబ్బినయెడల వారియధి
కారపు చెలామణి యిట్లుగాక వేరెట్లుండగలదు? "పెరుగుట
విరుగుటకొఱకే" యనున్యాయము దీనిననుసరించియే పుట్టఁ
బడినది కానిమ్ము. ఎవ్వరెట్టిశాసనమును విధించిన నాకేమి.
రామనామము నాహృదయమున నాటుకుని యున్నంతవరకు
నన్నేమియుఁ జేయఁజాలవు.

ప్రథ—అరేఖాడ్కే షానా కష్టంతియటాస్కే వచ్చిఁదివోయి.

ద్వితీ—భాయీ నసీబ్మే కైసాలిఖాహై వైసాహోగా.

(పోయిముక్కోణమును తెచ్చును.)

ప్రథ—(గోపన్నను దానికంటఁగట్టి కొట్టుచుండును.)

గోప—హా రామచంద్రా! మాంపాహి మాంపాహి.

(16 వ అనుబంధము.)

"ఉ. తప్పులెఱుంగ లేక దురి ♦ తంబులఁ జేసితినంటినీవు మా
యప్పవు కావుమంటినిఁక ♦ నన్యులకే నుదురంటనంటి నీ

కొప్పిదమైన దాసజను ♦ లొప్పినబంటుకు బంటనంటి నా
తప్పులనెల్ల సైపగదె ♦ దాశరదీ! కరుణాపయోనిధీ ”

17 వ అనుబంధము.

ప్రిథ—(రోజుచూ) యాఅల్లా! పర్వద్దిగార్. మైక్యాకరుం? మార్నే మార్నే హమారేహాత్ ఘాయల్హోగయా. సేతుల్మంటా యెత్తాయి. హీడ్కి హమ్మాఅయ్యా తెల్సిందిలేదు.

ద్వితీ—అరే దివానా! ఖైద్‌ఖానామే క్యొంరోతాహై ఊర్కే ఎందీకి హేడుస్తావ్ రే. నీకీయెల్లీ తానీషామహారాజ్కి పైర్పర్పడ్కే అయి తానీషా! సర్కార! హమారాదిల్‌ఖుష్ హోయాహై అంటే నదీఖుద్దీ గడ్డీమేసిందీ హుజూర్ మేరా తక్సీర్మాఫ్కర్నాచాహియె మైహుజూర్కాబేటా హుంకహాకే కాళ్ళమీదాపడి యేడ్వావోయి. తానీషామహారాజ్ నీకీపానం యిస్తాడు

గోప—భటులారా! ఏటికిట్లాడెదరు? సకలక్రియాచరణ సమర్థుండైన రఘురాముఁడుండ రక్షణకై యొరుల నాసింపవలయునా?

గి. దిక్కులేనివారలకు నే ♦ దిక్కటంచుఁ
జాటుచుండెడి శ్రీరామ ♦ చంద్రు విడలి
నన్నుగాపాడుమని యొక్క ♦ నరుని వేడ
వలయునే యట్లొనర్పఁ బా ♦ పంబుకాదె.

కాపాడిన దాశరథి కావవలయునుగాని మీతానీషావలన నేమగును? అదియునుంగాక దైవస్మరణనుజేయు నోటను మానవుని వేడఁజాలను నాకర్మఫలితమును నేననుభవింపనే వలయు

ప్రథ—నిదీఘాచారం నెత్తిమీదా కొడ్తావుంటే మాకీ యేమ్టిాసెయ్యవాలా? బాయీ! కిల్లేకేసామ్నేరహానేవోబడాగోలాహై లే ఆవో

ద్వితీ—ఏక్లహజేమే లాదూంగా (వెళ్ళి యిర్వురిచే మోయించి తె ప్పించును)

ప్రథ—(గోపన్న మెడలపై బెట్టి) చలోరే చలో.

గోపా—

18 వ అనుబంధము.

గోప—మహానుభావా! కాలము గడచినకొలఁది కష్టమధికమగు చున్నది. దేవా! నేనొనర్చిన నేరమైననేమి? జ్ఞానహీనుఁడనై చేసితినే యనుకొనుము. క్షమింపుమని నీపదములపై బడితిని కదా. రారాదా రక్షింపరాదా. గజవరదుఁడవనియు ప్రహ్లాద సంరక్షకుఁడవనియునిన్ను పురాణంబులు వాకొనుచుండ నిశ్చ యమునుకొని నీశరణుఁజొచ్చితిని. గాని నీభక్తవత్సలత్వ మెచ్చ టికో పోయినది.

"మకరినేలిందిహాళిక్కి ద్రౌపదికిఁ గో ♦ కల్దెచ్చియిచ్చింది ద
బ్బర కాకాసురుని నట్టాక్షమునఁజే ♦ పట్టెందబద్ధ బహా
శిఁణన్నన్నగవానితమ్మునకురా ♦ జ్యంబిచ్చుటల్కల్లి యి
త్తరి నన్నేలిన నిక్కమీకథ లసం ♦ తా జానకీనాయకా."

(17 వ అనుబంధములోని 2 వ చరణము.)

(భటులు గోపన్నను నడిపించుచుండఁ దెరపడును.)

తృతీయ రంగము—తానీషా మందిరము.

(తానీషా కూర్చుండియుండును)

తానీ—ఇది కడువిచిత్రముగ నున్నది చిరకాలమునుండి నాకుమిత్రు లై మదీయ రాజ్యలక్ష్మికి సైదోడులవలె సంచరించు చతురు లగు మంత్రులేమి ద్రోహచిత్తులగుటేమి. నేనీవార్తను నమ్ము దునా నమ్మకుందునా? ఎట్లు నిశ్చయించుటకును సాధ్యముకా

కున్నది. వారు నాద్రవ్యము నపహరింపవలయునను కోర్కె కలవారే యైనయెడలఁ జిరకాలమునుండి సర్వాధికారమున రాజ్యమును శాసించుచున్నప్పుడు సమయమే లభింపకుండెనా? నాకెన్నఁడైన వారిపై నిట్టియపోహ ముదయించెనా! నేఁడేల యిట్టిసంశయము కలిగెను?

గోపన్న నామేనల్లుఁడని మాదన్న నాతోఁ జెప్పియుండలేదను సూత్రమొకటి రంగారావు చెప్పినవాదమున కాధారముగానున్నది. కాని యదేమి గొప్పయాధారము? ఉద్యోగీయులయొక్క యోగ్యతలే నాకవసరమున్నదికాని వారల పరస్పర బాంధవ్యములతో నాకవసరమేమి? తగినంత యవసరము రాలేదు. మాదన్న నాతో తమ బంధుత్వమును వెల్లడింపలేదు దాన మంత్రిలోప మెట్లగును? వారికంత ధనవాంఛయే కలిగినయెడల దొంగతనముగ సంగ్రహించవలసిన ప్రారబ్ధమేమి? యన్నడిగిన నేనిచ్చియుండనా! ఇంతకాలము నారాజ్యమును శాసించుచు నాయాజ్ఞఁ బాలించుచు నావలన సర్వతంత్ర స్వతంత్రపదవినందిన మంత్రులు నాహృదయమును గనిపెట్టఁజాలరా? కావున నిదేదియును సరియైన యాలోచనముకాదు. దూరమాలోచింపక రంగారావు మాటలపై యాధారపడి తొందర పడరాదు. నిజమునిలుకడమీఁద బయల్పడక మానదు. ఏదియెట్లున్నను గోపన్న యారులక్షలు ఖర్చుపెట్టినది స్థిరమని న్యాయస్థానమున నిశ్చయింపఁబడుటచే తగిన శిక్షను విధించితిని. కాని యతనిమనోధైర్యమునుజూచిన నచ్చెరువగుచున్నది. గోల్కొండతానాషాహ కుతుబ్షాహయొక్క చెఱసాల యన నెంతెంతవారికిని సింహస్వప్నమువలె భయంకరముగఁ గన్పట్టును. అట్టి నాకారాగారమన్నను నేనువిధించిన కఠినశిక్షలకు నతని హృదయమించుకైన వెరచినటుగాని చలించినట్లుగాని కన్పట్టదు సంతసముతో నీశిక్షలననుభ

వించుచున్నాఁడనని పల్కుచు నగుమొగముతో వెడలిపోయెను. అతఁడొకవేళ నిష్కళంకమగు దైవభక్తి కలవాఁడైనను లోకముకొఱకైన శిక్షింపక తప్పదు. ఇతనినొక్కని దయఁజూచి వదలితినా ప్రతివానికి నిదేమార్గ మాదర్శమగును. కొంతకాల మిట్లేయుంచి తానుచేసినది తప్పని యొప్పుకొని క్షమింపుమనిన వదలవచ్చును. ఎవరిక్కడ ?

సేవకుఁడు—(ప్రవేశించి) ఆదాబ్ బందగి క్యాహుకుం ?

కుతు—శిరస్తాదార్కులే ఆ

సేవ—హుజూర్కాహుకుం బరాబర్ (వెళ్ళును.)

(రంగారావు ప్రవేశము.)

రంగా—[సలామును జేయును.]

కుతు—రంగారావ్! గోపన్న వృత్తాంతమేమి ?

రంగా—ఏమని చెప్పుదును. స్వార్జిక మెప్పుడిచ్చెదవని నేనడుగ నిర్లక్ష్యముతో నొకగంటకు నన్నడుగవలదనియు రామునడుగు మనియు జవాబుచెప్పెను. ఆతని కిప్పటికైనఁ బశ్చాత్తాపము కలుగలేదు.

కుతు—ఏమి! అతనికింకను బశ్చాత్తాపము కలుగలేదుగా ?

రంగా—లేదు. అతనికా చింతయేలేదు. కారాగారమందు పెండ్లికొడుకువలె కూర్చుని బ్రహ్మానందముగఁ గీర్తనలను బాడుకొనుచున్నవాఁడు.

కుతు—అట్లయిన నింక యజాగ్రతగ నుండరాదు. రేపటినుండియు నీవు మాయాజ్ఞ మీరక మేము విధించు శిక్షల నతనికొసఁగుచుండవలయును.

రంగా—చిత్తము.

కుతు—మరియొక సంగతిని వినుము. శిక్షలవేయించు సందర్భమునఁ బ్రాణహానికరములగు పనులఁ జేయకుము.

రంగా—సర్కారువారియాజ్ఞ. (నిష్క్రమించును.)

షతు—ఇతఁడెవ్వరో సామాన్యుఁడగు శిక్షితునివలె కన్పట్టడు. ఇది తుదకెట్లుగాఁ బరిణమించునో తెలిసికొనవలయునని వాంఛ కలుగుచున్నది. బ్రాహ్మణుఁడుగదా చేసినది దైవకార్యము కదా యపి నామనమింకను కరుణారస పూరితమగుచుండె. కాని లాభములేదు వీని ధీరత్వమెట్టిదో కనుంగొనవలసినదె. (నిష్క్రమింపఁ బెరపడును.)

చతుర్థ రంగము—చెఱసాల.

[గోపన్న కూర్చుండియుండును.]

గోప— (19 వ అనుబంధము)

మ. వరకంజేక్షణ నీదుదివ్యగుణము ♦ ల్వర్ణింపఁగాఁజాల సుం
దరమా నీదుమనోహరాంగమును సం ♦ దర్శింపఁగాఁజాల నీ
చరణాబ్జంబుల నమ్మినాను జగదీ ♦ శా భక్తసంత్రాణ నా
తరమా నిన్ననికిఁక న్గరుణ గా ♦ దా కీనచింతామణీ

ప్రధ—అరేభాయీ! హిదీ గొప్పహోక్షర్యవుంది. ఎంతాబడా గోలా హైరే? చారద్మీ ఉప్పర్కే ఎత్తడాన్కే గుంజాల్దిలో ప్రయాయ్. హీడ్కీ హాయూషం కుచ్చ్ నహి. హమ్కబాజీ! ఈమనస్కీకాడు నహీంతో హింతా తాఖత్కే వుంటాడువోయి?

ద్వితీ—యేఅద్మీకైరే షైతాన్వుండాడ. లేక్పోతే అయిసా భైట్కా గానాబజానా హర్వఖత్ ఖుదాకే అంటే రామ్డూకే నాంపర్ది లగాక్నా కభీనహి హెూతా. ఎప్డూ లేదూరాభాయీ. తుం చుపర్హెూ మైపూచుంగా (గోపన్నను జూచి) అరే బామ్మన్! నీకీ సైతాన్వుండాదీ లేక్పోతె పిసాసీ పట్టిందీ సెప్పూవోయి. నీకీ ఖొట్టేదెబ్బల్కీ మూదిహాణ్ళు గడ్డడా గడ్డడా అవుతాయి మాబాప్కీనాం నహీలేతేహై. క్యాసబబ్ బోలో?

గోప—భటులారా! మీకుఁగారణము కావలయునా. జన్మమెత్తిన పిమ్మట మనము దేవుని దయనుగదా సంపాదించుకొనవలయును. ఈకనపడుచున్న యనంతకోటి జీవరాసియంతయు నాయన యనుగ్రహమేలేకున్నఁ గన్నైనఁ దెరువఁగలదా. నోరువిప్పి మాట్లాడఁగలదా. ఆదేవుని యనుగ్రహ బలమువలనగదా మనమందర మేదోయొక విధముగ జీవించుచుఁ దిరుగాడుచుంటిమి. నిరంతరము కరుణారసపూరితుఁడై మనఁ గాపాడుచున్న యాభగవంతుని గష్టములు వచ్చినప్పుడు తలంపకుండుట న్యాయమగునా? అతఁడేగదా మానవులఁ గష్టకూపమునుండి యొడ్డుఁజేర్పఁగలవాఁడు. అట్టివానినా మరచుట. యువర భటులారా! మీకొక్క పరమరహస్యముం దెల్పెద నాలింపుడు. దేవదేవుఁడగు రాముని నమ్మినవారెన్నటికిని జెడరు. మఱియుఁ ద్రికరణశుద్ధిగా

చ. మనమున రాముఁ జేసిలిపి ♦ మాటలరాముని బోధసేయుచున్
దనువును రామసేవలకుఁ ♦ దానతి భక్తినొసంగి శ్రద్ధతోఁ
గనులను రామరూపమును ♦ గాంచుచుఁ దత్స్మరణానుభూతిచే
తను పరిపూతుఁడై యొసఁగు ♦ ధన్యునికీయిల బాధకల్గునే.

కావున నజేవిధముగ నేఁటికి నాహృదయ మంతరంతకు రామాధీనమైపోయినది. నన్ను మీరు దూషించుచున్నారో భూషించుచున్నారో నేనేమియు నెఱుంగను. నాకు మీరిగు బాధలన్నియు సహ్యములై యున్నవి. కష్టములు హెచ్చినకొలఁది శరీరము తేలిక యగుచున్నది. ఇట్లుండుటకుఁ గారణమేమో గ్రహించితిరా? రామనామధ్యానమే నన్నిట్టిస్థితికిఁ దెచ్చినది. దానిమాహాత్మ్యమునొక్కింత వక్కాణించెద నాలకింపుడు.

సీ. కష్టజీవులనెల్లఁ ♦ గడతేర్చు మంత్రంబు
వ్యాధిసంఘంబుల ♦ బాపుమందు

పాపకాంతారము ♦ న్సరిమాస్ఫుదావాగ్ని
విబుధచిత్తకమల ♦ భృంగమరయ
భవబంధములఁద్రెంచు ♦ వాడిఖడ్గంబు
కళ్యాణములనిచ్చు ♦ కల్పతరువు
కామాది శత్రుసం ♦ ఘములఁదోలెడి శక్తి
దురితసంఘంబుల ♦ పరమవైరి

గీ. ధరణిఁ దాపత్రయమును ద ♦ గ్ధమ్ముఁజేసి
వాంఛితమ్ముల నొసఁగుచు ♦ భక్తవరుల
నెల్లవేళలఁ గాపాడ ♦ నెంచుచుండు
రామనామ మాహాత్మ్యంబు ♦ భూమిలోన.

అట్టి మహాదివ్యౌషధమును సేవించుచున్న నాకే బాధయు ను లేదు.

ప్రిథ—భాయీ ? హిఢ్కీ మాటాయింకే కలేజా నిరూఅయిపోతాయి. నాకీ జబాన్సే బాత్నై నికల్తేహై.

(రంగారావు ప్రవేశించును)

రంగా—ఈభటులు వీనితోనేమో ప్రసంగించుచున్నారు. ఇంతనిర్భయమా ?

ద్వితీ—అరే! ఉహోరే శిరస్తా నారాయాహై వోహంకు దేఖ్నేసే జాన్ చల్జాయగా.

రంగా—పాపాత్ములారా! ఖైదీలతో నింత స్వతంత్రముగ మాట్లాడుచున్న మీసంగతిని తాసీమాగారితో చెప్పెదను.

ప్రిథ—(వడకుచు) నై మారాజ్ నై నై. హోఢ్కీ యేదూ్వా మాకీ యింటాయి.

రంగా—ఓరీ! మీకు జీవితాశ లేదా ?

ద్వితీ—యేమ్బిమా రాజ్ ? జాన్! జాన్కా జరూర్ హంకు బహుత్హై

రంగా—మీరా! ఖైదీని గొనిపోయి నేలపై పాతబడిన వాడిగల కత్తులపై నడిపింపవలయును ఇందులకు వ్యతిరేకముగ నడచినచో మీప్రాణములు మీవి కావు. (వెళ్ళిపోవును.)

పరిధ—అవ్ రే [illegible]డిబొమ్మన్! ఆజ్ తుంహారే జాన్ జానేకా వఖత్ [illegible]యా. (ఈవలకులాగి చేతులను విరిచికట్టుదురు)

గో—

(20 వ అనుబంధము)

[illegible] క్తమందారా! జానకీహృదయసంచారా! పరమపా[illegible] [illegible]! [illegible] రక్షింపకున్నాడవు? [illegible] కష్టంబులను [illegible] లనా [illegible] మ్ము. నన్నేలుకొనుము.


"శ్రీ [illegible] మదనుగ్రహం [illegible] మత్స్వామినం మత్సుఖం
మత్తాతం [illegible] మమవరం మోహాంధవిచ్ఛేదనం
మత్పుణ్యం [illegible] బాంధవజనం మజ్జనవం మన్నిధిం
మత్సిద్ధిం [illegible] సర్వకర్మ సుకృతం రామంభజే తారకం."

[17 వ అనుబంధములోని 3 వ చరణము.]

[భటులు గోపన్నను కత్తులపై నడిపించుచుండ నవి భూమిలోపలికి గ్రుంగిపోవును.]

[తెరపడును.]





శ్రీ మేధాదక్షిణామూర్తయేనమః

భక్త రామదాసు

అను

రామదాసు విజయము.

షష్ఠాంకము—ప్రథమ రంగము. భవానీమాతయొక్క గుడి.

(యోగినీ వేషధారిణియగు శారదాంబ కూర్చుండియుండును)

శార—　　　(21 వ అనుబంధము)

మ. అకటా యేగతినోర్చుదాననికనా ♦ యాత్మేశుఁడాకారలో
వికటాకారులు మ్లేచ్ఛసేవకులు తన్ ♦ బీడింప నెట్లుండెనో
వికలంబయ్యెను నామనంబు వరదా ♦ వేదాంతవేద్యా ప్రభూ
యకలంకా రఘురామ కావఁగదవ ♦ య్యా దీనచింతామణీ.

హా! రామచంద్రా! నాగతి యింతకుఁదెచ్చితివా? నా కన్నులెంత పాపమును జేసికొనుచున్నవి. పుట్టినది మొదలు కష్టమునుసదెఱుంగని నాప్రాణేశ్వరుఁడా యమకూపమునఁజిక్కి చూచుదిక్కులేక రక్షించుతోడులేక పలుకడగండ్లకులోనై యెంతకష్టపడుచున్నవాఁడోగదా! రామా! ఈ నిర్భాగ్యు రాలి నేమిచేయఁదలంచితివి? ఆనాఁడంత పెద్ద యినుప గుం

డును నానాథుని మెడపైఁబెట్టి నడువవేమని యవనభటులు కొరడాలతో వీపునఁగొట్టుచుండ వీక్షించియు నాకన్నులు కాలిపోకున్నవే నాగుండియలు బ్రద్దలుకాకున్నవే నా ప్రాణములు పోకున్నవే సూనరుఁడు మేకలను గోయునట్లనుదినము నామనోహరు నాదురాత్ములు బెత్తములతో యొడలు తట్టుదేర వాయఁగొట్టుచుండిరికాఁగోలు. హా! నాకేదిగతి. నే నెచ్చటికేగుదును. నన్నెవ్వరు రక్షించువారు. నాయిష్ట దైవమును నాప్రాణధనమును నాకెవ్వరిచ్చువారు. దైవమా! నీ భక్తుఁడే. రామచంద్రా! నీ దాసానుదాసుఁడే చిన్నతనము నుండియు నిన్నునమ్మినవాఁడే. తనకున్న సర్వస్వమును నీ కర్పించి కట్టుగుడ్డలతోఁ జెఱకేగినవాఁడే. రాజధనమను సంకోచమైన లేక నీకర్పించిన నిష్కళంకమనస్కుఁడే. అట్టివాని పైననా నీకాఠిన్యము? జానకీపతీ! నానాథుఁడే నేరమొనర్చెనని యింత విషమపరీక్షను సల్పుచుంటివి? కాదుకాదిది యంతయు నాపాపమే. నేనొనర్చిన దుష్కృతమే నన్నిప్పుడిట్లు వేధించుచున్నది. హా హా! దుర్భరము దుర్భరము చూడఁజాలను నామనోహరుని యవస్థలను గనఁజాలను. నా కేయాధారమును దొరుకలేదు. నాహృదయాధిష్ఠానదేవత నాసంతోషమునకు మూలకందము నాయిలవేల్పు నాసంతోషము నా బలము నాతేజస్సు నాప్రియమనోహరుఁడు నాపసుపు కుంకుమనునాకుఁ దెచ్చియిచ్చు నాథులులేరు. నాయానందధామము నాకట్టెదుటఁబెట్టు పుణ్యాత్ములు కానరారు. నాప్రాణేశ్వరునికి బంధవిముక్తిని గలుగఁజేసీ నన్నుద్ధరించు దీనబాంధవులులేరు. యీపాపపుజీవితమేల? నాహృదయేశ్వరుని బాధలను చెవులారవినుచుఁ గన్నులారఁ జూచుచు బ్రదికియుండుటకన్న హేయమింకొకటికలదా? ఓరామా! నాయపరాధములను క్షమింపుము. ఓకాళీ! భవానీ మాతా! నీ కట్టె

దుట నాప్రాణపంచకమును సీకర్పించుచుంటిని. ఈయుపహార మును గైకొని నానాథునిశీఘ్రముగ బంధవిముక్తుని జేయుము. వారియపకీర్తిఁ దొలఁగింపుము. ఎన్నిజన్మములయందైన నా మహానుభావుఁనే నాకుఁ బతిగా నొసఁగుము ప్రాణేశ్వరా! మీ యనుజ్ఞఁగైకొనక మీయెడబాటుఁజూడఁజాలక శరీర పరిత్యాగ మునకు సిద్ధపడుచున్న ఈ దీనురాలి కడపటివందనములఁ గై కొనుఁడు నేనిప్పుడే ఈముందరనున్న యగాధకూపమునఁగూలి ప్రాణముల వదలెదఁగాక. (నూతిలోని కురుకఁబోయత్నింప నాకస్మికముగా కబీరు ప్రవేశించును.)

కబీ—సాధ్వీ! సాహసమును మానుము నీవంటి ధైర్యవతి కట్టకడ కాలము తెగను.

శార—(చూచి) స్వామీ! తామెక్కడనుండి వచ్చితిరి? నా యుద్యమ ప్రయత్నమును వీరెట్లు ఎఱింగిరి?

కబీ—నీవు ముందీవలకురమ్ము. (శారదాంబ వెనుకకువచ్చును.)

శార—తండ్రీ! మీరు సంకల్పసిద్ధులనలె నున్నారు.

కబీ—బిడ్డా! నీకిదితెలుగునా? మరణించుటయన్నను జీవించుటయన్నను నియుష్టమువచ్చినట్లే జరుగునని తలంచుచుంటివా? రామాజ్ఞ యెట్లున్న నట్లుజరుగునుగాని నీవా కర్తవు? ఎంతపిచ్చిదానవు?

శార—తండ్రీ! నన్నేటికి మరల్చితిరి? నేనేమిచూచుకొని జీవింప వలయును? ఒక్కక్షణమైన నాయిష్టదైవముయొక్క కష్టము ను జూడఁజాలను. చూచి భరింపఁజాలను. ఏక్షణమున కేదు ర్వాక్యము వినవలసివచ్చునోయను భయము నాహృదయము న గట్టిగ నాక్రమించినది నాకీసుమంగలీమరణమే శ్రేయ స్కరము నన్నడ్డగింపవలదు!

కబీ—అమ్మాయీ! మరల యజ్ఞానమునఁ బడుచున్నదానవు. నాఁడు నేనుచెప్పినదాని నప్పుడేమరచితివి. సుమంగలీ మర

ణము శ్రీయస్కరమే కాని యాత్మహత్య నరకహేతువను సం గతిం వదలివైచితివి లేనిపోని యశ్లీలములం దలంచుకొను చుండుట మంచిదికాదు. నామాటవినుము.

శార—నాం కేమి వినవలయును? నేంటికిం బదునొకటివత్సరములైనది. నాదురవస్థ కేనాంటికి నంతము లేకున్నది.

కరి—బిడ్డా! ధైర్యమునువహింపుము. నీభర్త కర్మఫలితము ననుభవించుచున్నాండు. భయపడక కొలందిదినములు సహింపుము. నిన్నాదుండు నీకడకు రాంగలండు. "ప్రారబ్ధంభోగతోనశ్యేత్" అనునట్లనుభవించినగాని ప్రారబ్ధము నశింపదు. నీవారాధించు పార్వతియే నీభర్తనొసంగగలదు. రమ్ము. లోనికేగుదము.

(నిష్క్రమింపం దెరపడును.)

ద్వితీయ రంగము—చెఱసాల.

(గోపన్న కూర్చుండి యుండును. యవనభటులు పహరా నిచ్చుచుందురు.)

గోప—(22 వ అనుబంధము)

మ. నరసింహా కృష్ణ దేవదేవ వరదా ♦ శాంతస్వరూపా నిరంతరలోకత్రయపాలకా దనుజహా ♦ ర్తా విశ్వసృడ్వందితా తరమే నీదుమహాప్రభావగుణము ♦ న్నాత్రిన్విచారింప నీ చరణాబ్జంబులనమ్మితిన్భవహర ♦ శ్రీ దీనచింతామణీ.

స్వామీ! దశకంఠగర్వభంజనా! నానాంటికి నీదయ దూరమైపోవుచున్నదేమి తండ్రి? నిన్ను దయామయుండని పల్కుచుందురే అయ్యదసత్యమా లేక యిది నాపాపమా! ఆర్తత్రాణపరాయణుండవనియు కరుణారసపూరితుండవనియు నిన్ను వాకొనుచుండ వింటినిగాని యింత కఠినాత్ముండవని నేనె

న్నఁ జెఱుంగను. రామా! నీకై యెంతయో శ్రమపడితిని సంసారమును లెక్కింపనైతిని. రాజద్రవ్యమును గొంకైన వదలి నీకైంకర్యమున కర్పణఁ జేసితిని. నీకై దారాపుత్రాదులపైనున్న మమతను విడనాడి కారాగారమునఁ బలుకడగండ్ల కొడిఁగట్టితిని. అట్టి నన్ను చిన్నచూపునఁ జూచుచుంటివి. నీతలపుననైన నన్ను స్మరింపనైతివి. నిన్నువినా యన్యదైవంబుల నెఱుంగనే. యట్టినన్నేలఁ గావవు? కటకటా నీవు మోసకాఁడవు. నేను నీకేమి తక్కువఁ జేసితిని?

సీ. ఆలయమంటప ♦ హర్మ్యగోపురముల
మించినభక్తిఁ గ ♦ ట్టించలేదె
విలువకల్గినయా వి ♦ విధములౌ కాన్కలఁ
బ్రేమతోఁ దెచ్చి య ♦ ర్పించలేదె
సర్వాంగములకెల్ల ♦ స్వర్ణాభరణముల
శ్రద్ధతోఁ దెచ్చి యొ ♦ సంగలేదె
సీతమ్మ తల్లికి ♦ చింతాకు పతకము
న్బదివేలుపెట్టి నే ♦ భక్తితోడఁ
గీ. దెచ్చియీయంగఁ గులుకుచు ♦ దిరుగుచుంటి
వెవరిసొమ్మని నీమది ♦ నెంచినావో
యింతనిర్దయఁ బూనిన ♦ నెటుసహింతు
రమ్యగుణధామ లోకాభి ♦ రామ రామ.

(23 వ అనుబంధము.)

నేనేమి నేరమొనర్చితినని నన్ను వీక్షింపకున్నాఁడవు.

"ఉ. దాసినచుట్టమా శబరి ♦ దానిదయామతి నేలినావు నీ
దాసుని దాసుఁడా గుహుఁడు ♦ తావకదాస్యమొసంగినావు
జేసినపాపమో వినుతి ♦ సేసినఁ గావవు కావుమయ్య నీ
దాసులలోన నేనొకఁడ ♦ దాశరథీ కరుణాపయోనిధీ."

ఆర్తరక్షామణీ! భక్తచూడామణీ! కాలవిలంబన మొన ర్పనిఁ దాళఁజాలను.

(రంగారావు ప్రవేశించును.)

రంగా—నేఁటికి దాదాపు ద్వాదశవత్సరములు దగ్గరకు వచ్చుచున్నట్లున్నది. కాని యీరామదాసు మాత్రము రామస్మరణమును మానినట్లుగాని చేసినది తప్పని యొప్పుకొనినట్లుగాని కన్పట్టదు. అక్కడికిని లోకభీకరములగు శిక్షలనే యొసంగుచుంటిని మంత్రులు వచ్చి చిరకాలమైనను తానీషా వారిని చూచినట్లుగాని నేను చెప్పినదానిని విచారించినట్లుగాని కన్పట్టదు. ఇదంతయుఁ జూడగా ప్రభువునకే నామాటల యందవిశ్వాసముదయించెనేమోయని యనుమానముగా నున్నది. ఇదియే నిజమైనయెడల నాకొంప మునింగినదన్నమాటే. అక్కన్న మాదన్నగార్లు కూడ తానిషాగారిచర్య కద్భుతపడుచున్నట్లే వినుచుంటిని. దీనియంతమెట్లు పరిణమించునో యనునది దురూహ్యముగా నున్నది. దీపముండగనే చక్కబెట్టుకొనుమాను నట్లు నాకసితీఱ నింకొక్క కఠినశిక్ష వేయించెదను. ఎవరోయి భటులు ?

(యవనభటులు ప్రవేశింతురు)

ప్రథ—క్యామారాజ్ ! క్యాహుకుం ?

రంగా—మీరీక్షణమే దీని బైటికిఁ దీసికొనివచ్చి కణకణలాడుచున్న కొద్ది నిప్పులగుండమును తయారుఁజేయించి యందీతని యరగంట వరకుఁ ద్రొక్కించుచుండవలయును. పమ్మట మరల ప్రాణములతో నీవలకువచ్చెనా చెఱలోనుంపుడు ఇందులకు వ్యతిరేకముగ నడచితిరేని మీగుండెలలో నిద్రించెందెదను. జాగ్రత. (నిష్క్రమించును.)

ద్వితీ—అరే అల్లా! హెంతా ఘూచారంరోజు వచ్చిందిరాభాయీ

హిక్కడ్కీ ఈడ్కీ జమీన్పర్నమ్మక్ బరాబర్ హోగయా. హింకాయేడ్డా బత్కుతాడూ. కైసా జీతేహైరే?

ప్రధ—అరే! చుప్రహో హంక్యాకరేంగే తూజాకర్సబ్సామ్నే కారాగ్తుమార్కరో.

(ద్వితీయుఁడు నిప్పునుగొనివచ్చి ముందరనున్న ప్రదేశమున పెద్దగుండమును తయారుచేయును)

ప్రధ—అరే దివానా! నీకేయిగీ యేంబుద్ధిరా! సర్కార్కీ సామ్నా! హెంద్కూతీన్నాపూరా సువ్వర్. అరేబొమ్మన్! నాదీమాటా యిసోఁ. మై అజ్జాకర్కిరస్తాదార్సా హేబ్సేకహుంగా నీకీ తానీ షామహోరాజ్కే కాల్లమీవాపడీ రోదన్కరో తాసిషా సర్కార్! జమీన్పర్రహనే మూ్రసాపర్వర్దిగార్ మేరాతక్సీరా ఘ్కాగ్నాచాహియే. మైఆపాశేటూహుఁకహకే రోదన్కరో తానీసా ఖుదాకేమాఫిక్ వుండాడు నీకీపానయిస్తాడు. ఖాలీ హెంద్కూ సచ్చిజాతావ్.

గోప—(చెవులు మూసుకుని) రామరామ ఎంతటి పాపపుమాటవినవలసి వచ్చెను? యవనభటులారా! మీరిట్టిమాటల నాడవలదని నేనిదివరకు మీతో వచించి యుండలేదా? చచ్చుటకైన నంగీకరింతునుగాని ధామార్పణముగ శరీరమును గొనిపోయి మీయవనరాట్పదంబులఁ బడవేతునా? చేసినపాపముల నేమో చేసితిని. మిగిలినకాలమైన పరమార్థమునకుఁ బాటుపడవలదా? నాతో మీరావిషయమును ముచ్చటించవలదు. మీరెన్నిబాధలనైనఁ బెట్టుచుండుఁడు. నేనిట్టే యనుభవించుచుండెదను.

ప్రధ—అచ్ఛా! నీకీఖుష్టంపూరాతినాలీవుంటే మాకి యేట్టీసెయ్యాలా! (ద్వితీయునితో) క్యారే! క్యాహుదా?

ద్వితీ—సబ్తయారుహై. నజ్దీకాగయేతో శరీర్జలాతేహై.

ప్రిధ—ఆ వేఁ గోడీబొమ్మన్. (ఇరువురును గోపన్నను చేతులు విరిచి కట్టి నిప్పుదగ్గిరకుఁ దీసికొనిపోయి యందుఁ దొక్కించు చుందురు.)

గోప— (24 వ అనుబంధము.)

హా! రామా! రక్షింపుము రక్షింపుము. అనాథుఁడను, అజ్ఞుఁడను నీవాఁపుఁ గోరినవాఁడను బ్రదికియున్నంతకాల ము నీమాహాత్మ్యమునే చాటుకొనుచుఁ బ్రదుకదలంచిన వాఁడను స్వామీ! నా మనవిని వినుము

"ఉ. ఖండనభీయుఁడా ర్తజన ♦ బాంధవుఁడుజ్వల బాణతూణ కో
దండకళాప్రచండ భుజ ♦ తాండవకీర్తికి రామమూర్తికి
రెండవసాటి దైవమిఁక ♦ లేఁడనినేగడఁగట్టి బేఁకా
దాండద దాండదాండ నిన ♦ దంబు లజాండమునిండమత్త వే
దండమునెక్కి చాటెదను ♦ దాశరథీ కరుణాపయోనిధీ."

"శా. స్వాధిష్ఠానసరోరుహే ప్రిఁఖలస ♦ ద్బాలాంత వర్ణాశ్రయం
బ్రహ్మగ్రంథి మహాన్నతే కరతలే ♦ శ్రీకుండికా మాలికాం
పీఠే రత్ననిభం పరాభయకరం ♦ వాణీయుతం బిభ్రితం
సాక్షాద్బోధ మనన్య మంగళకరం ♦ రామం భజే తారకం."

(17 వ అనుబంధములోని 4 వ చరణం)

ప్రిధ—(గోపన్న నీవలకులాగి) అరే కైసాఖుగాబ్ది నాయాహై మన పానాల్కొరక డాస్కి వచ్చాడు. నాదీ ఖాలూసేతుల్మండిపో తున్నాయి. యెహిఅద్మీనహి. సైతాన్ లేక్పోతే హింతమంటా లోఁపడి యెల్గాబత్కుతాడు.

ఖ్వతీ—మేరాహాత్భి జల్గాతేహై. మైక్యాకరుం? సర్కార్కానమ్మక్ ఖానేసే అయిసా తక్లీఫ్మేపఢ్నాహువా? సామ్న్మాతిన్నందుక్కి నౌకరీ సెయ్యాలీలేదూ?

ప్రథ—అరేబేఖూఫ్ జాన్సె లేగయేతోభీ నౌకరీ కర్నాహై ? హాఁకు నౌకరీ నహీహోనా తోభీ కుఛ్ప్యాసహి ఫకర్హోకర్ గ్లీక్లీమే భీగ్నాంగ్నా బహుత్సెహై త్తొహై హైకు దేనే తనఖా ఆటుర్ సేహై, ఏక్సైవా నోకర్ నహీం, కాఁకు దేఖ్నేసె అయినాత కిఫ్లైమూజ్గొవాహరా నాహై రోజ్ ఉటార్పెపైమైనే నాలో హూ బవ్వోంవి బైనా బత్నా ఘూంఘూ ఖరాబ్ హోగయాహా హై తూరోజ్ ఘస్నేసు ఖుదానేమ బైరాక ర్తూం హమ్ఫక్త్ జా మైయహాఁజర్పోజా ప్రంగా ? (అని పరుగిడి కనుకను)

ద్వితీ—మైభీఘుర్జావు గా (గోపన్నను లోపలనుంచి వెలుపల తాళము ను దగల్చి నిష్క్రమించును.)

గోప—(ఆయాసము నభినయించుచు) అక్కా! రామచంద్రా! ఏమియీతాపము ? ఒడలుడు కెత్తుచున్నది. కాలుచేతులు వణకుచున్నవి పరంధామా ? ఇంకనైనను నీకు దయరాలేదు. అయ్యో! ఎంతవిపదమగ్నునిఁ జేసి నల్పుచుంటివి ? ఇంత దయా విహీనుఁడవై పోయితివి ? నావిషయమై నీవింత కాఠిన్యము వహించితివి? నీవిట్టివాఁడవని నేనెన్నఁడేని తలంచితినా ఎంతనిర్దయ కలిగినది ? కాదు కాదు రామా నాకే బుద్ధి ప్రమాదము కలిగినది నావలన నేదియో మహాపరాధము సంభవించినది. కనుకనే నీవు నన్ను రక్షింపమానితివి. నా యదృష్టహీనతకు నీవేమి చేయఁగలవు ?

మ. వరభక్తిన్నిను గొల్చువాఁడనవని ♦ న్స్వాంతస్థదృష్టి న్నిరం
తరము న్నామముచున్గడు వాఁడవని పై ♦ దల్పుల్ నాలించియు
న్నిరవాంఛన్గడు కష్టపాలుల సదా ♦ చేయించినా నేమియె
వ్వరుతప్పింపఁగలారు నాగతిని దే ♦ వా దీనచింతామణీ.

కావున నీకీయుపేక్షాభావము కలిగినది. కాని నాతప్పేమో తెలియపఱుపకున్న నేనెట్లు నీదయకుఁ బాత్రుఁడనుకాఁగలను?

స్వామీ? నీసంకల్పమును దెలిసికొన నాతరమా! నానేర మేమో నేను గుర్తింపఁజాలను. నీవు వచింపవు నాకష్టమీడేరదు. ఇఁక నాగతియేమి? నిన్నింకఁ బ్రార్థించిన లాభములేదు లోకమునందు తండ్రి గట్టిగ దండించినప్పుడు కొమరుఁడు తల్లి చాటున కేఁగుటయు నాయమ తనభర్తతోఁ జెప్పి బిడ్డని గావఁగుట సహజమైయున్నది కావున నేను నిదేవిధముగ నాతల్లియైన జానకీదేవి నాశ్రయించెదను. తల్లికైన నించుక దయ రాకపోదు. తల్లీ! దాసపసంకల్పవల్లీ! నీనాథునితో వచించి నన్నుద్ధరింపుము. నీమనోనాయకునితో నీ దీనుని మొఱాలకింపుమని హెచ్చరింపుము. తల్లీ! నీవీక్షణమే నావిషయమై నామాహాత్మ్యనితో వచింపుము.

బాహుయుగళముచేఁ • బరిరంభమునొనర్చి
మక్కువఁ జెక్కిలి • నొక్కువేళ
అంకమునఁ జేర్చి • యతిమోహమగ్నుఁడై
హెచ్చైన ప్రేమము • దెచ్చువేళ
భరతశత్రుఘ్నాది • పరివారమంతయుఁ
బ్రక్కఁగైవారము • ల్పలుకువేళ
తతహంసతూలికా • తల్పము దుండి ని
ద్రనువీడి లేచెడి • తరిని తల్లి

గీ. నీదుహృదయేశ్వరునితోడ • నాదుకష్ట
ములను విన్నపముంజేసి • పలువిధముల
నీదు దాసానుదాసుఁడు • నీడనున్న
వాఁడటంచును తల్లిరో • పల్కుమమ్మ.

(25 అనుబంధము)

తల్లీ! జగన్మాతా! నీవొక్కదానవు గట్టిగఁ బట్టుపట్టినచో నన్నుద్ధరింపఁగలుగుదువు నాయాగామిసంచిత ప్రారబ్ధములను ఒటాపంచలు చేయఁగలవు. నీకృపయే మావంటిదీనుల కాధా

రము. చతుర్దశభువన పరిరక్షణచణమగు భవదీయ మందహా
సోత్ఫుల్లవికసిత సుందరవదనారవిందమే ననుఁబోలువిపన్నులకు
మోక్షసౌధారోహణాధారమగు సోపానము లోకమాతా!
సంకల్పమాత్రమున జగములనిచ్చవచ్చినట్లొనర్పఁగల యిచ్ఛా
శక్తి క్రియాశక్తి జ్ఞానశక్తి మయమైన చిత్స్వరూపిణివి నీవు
కావా! నీయభీష్టమునకాటంకమున్నదా నీవుతలంచినయెడల
కానిపనియొక్కటి కలదా ఓ ప్రకృతిస్వరూపిణీ! ఓ యోగ
మాయాదేవీ! ఈయనంతకోటి జీవరాసియంతియు నీమాయ
చే మోహితమగుచున్నది. అట్టే నన్నుగూడ నీవలలోఁ బడ
వేయక మదీయోద్ధరణోపాయమేమైన నన్నయెడల ననుగ్ర
హింపుము. అక్కటా! నేనెంతమందమతిని. సమస్తమున
కును నాథుఁడై కారణభూతుఁడై ప్రేరకుఁడై వెలుగుచున్న
పరమేశ్వరుఁడగు శ్రీరామచంద్రుఁడే నన్నుపేక్షించియుండ
నాదేవునాధారముగఁ జేసికొనియుండు సీతాదేవి నన్నుగాపా
డునా. లాభములేదు. ఈయనాథునకెవ్వరును దోషురారు.
ఈదీనుని మొఱాలకించు వేల్పులెవ్వరును లేరు. ఎందునను
గొఱఁగాని ఎవ్వరికినిఁ బనికిరాని ప్రయోజనశూన్యమైన వ్యర్థ
మైన యీశరీరమును వహించుటేమిలాభము? జీవములను
బరిత్యజించుటయే సర్వోత్తమము. దానికేదిమార్గము? విష
భక్షణముఁ జేసి చచ్చిపోవుదమనుకొన్నను వెలుపలినుండివచ్చు
మార్గములేదు. (ఆలోచించి) ఇట్లుచేసెదను. ఆ శ్రీరామచం
ద్రునకు నామానసరంగమున నొక్కమాఱు పూజసల్పి యా
మహాత్ముని యనుజ్ఞనడిగి యోగమార్గమున వాయువును నిరో
ధించి ప్రాణానిలంబును వదలెదను. రామా! తారకనామా!
ఎన్నిజన్మములెత్తినను నాకు నీభక్తియే లభింపఁ జేయుచుం
డును. నిన్నువదలను. (26 అనుబంధము.)

(కన్నులనుమూసికొన తెరపడును.)

తృతీయరంగము—ప్రవేశము, ప్రకృతి
(27 వ అనుబంధము.)

ప్ర—అనంతకోటిజీవరాసుల కాధారభూతమై తరుశిలాది స్థావరములకును మానవజంతుపక్షి క్రిమికీటకాది జంగమములకు నిలయమై జననమరణాద్య వస్థాసమేతమై సుఖదుఃఖాది బహువిధరసాస్పదమై నానావికార సమన్వితమైన యీవిశ్వరంగ నిర్మాణమున కాధారభూతనై సంకల్పమాత్రమున సర్వప్రపంచమును దలక్రిందుగ నొనర్చుచు నాగామిసంచిత ప్రారబ్ధాద్యనేకములగు మిషలఁ గల్పించి మానవలోకముఁ గలంచి నుడియ పాశముల వారిఁగట్టుచు తలంచినంతనే సమస్తలోకములను జ్ఞప్తిమాత్రావశిష్టముగనొనర్చి యిచ్చవచ్చినట్లు క్రీడించుచు నామాయచేఁ గప్పివైచుచు సంచరించుచున్న నన్నెఱుఁగలే యీక్రియాకలాపమునంతయుఁ బరమేశ్వరుఁడే చేయుచున్నాఁడనియు మనకిష్టల నొసంగుచున్నాఁడనియుఁ దలంచి యీనరులు నిరస్తులగుచున్నారు. నిశ్చయమును విచారించిన సకల గుణరహితుఁడై నిర్గుణుఁడై వికారదూరుఁడై జాతిగుణక్రియాకార శూన్యుఁడైన భగవంతున కీకార్యములతో నెంతమాత్రము సంబంధములేదు. పరంజ్యోతిస్వరూపుఁడైన దైవము నాధారముగాఁ జేసికొని ఈకార్యమును నేను నడపుచున్నదానను ప్రపంచసంబంధమగు నటనమంతయు నాలీలయే ఎక్కడఁజూచినను నావిలాసమే. యీవిశ్వమే మదీయనాటకరంగము. పరమేశ్వరుఁడు సూత్రధారుఁడు నేనునటిని. ఈరంగమున బ్రదర్శింపఁబడు సృష్టిస్థితిలయ నాటకమునకుఁ దగిన పాత్రముల నాయత్తపఱచుటయు నాడించుటయు నావంతు. ఈవిచిత్రరహస్యము నెవ్వఁడేని భేదింపగలిగెనా నాచేసృజింపఁబడిన యీభూతకోటిలో మానవజాతిమాత్రము కడు హేయమైనదశ ననుభవించుచున్నది. వారల నెందుకు సృష్టించితినో

యను విషయమును వారి కెఱుకపఱచుటకై పుణ్యాపాప విమర్శనమును బోధించెసితిని. ధర్మమందాసక్తియు దైవమందు భక్తియు కలిగియుండునట్లు సంచరింపవలయునని బోధించితిని. లేకున్న నరకకూపమునకుం బోవునని బెదరించితిని. కాని వారి బుద్ధి కెడతోవలకేగ మొదలిడినది. ఇవమునుగూర్కి యగ్గికి సమ్మెటదెబ్బలన్నట్లు ఈదుర్భుద్ధులవలన సత్ప్రవర్తనకై బాటుపడువారి హృదయములను గూడ గట్టిగా మోహపెట్టి నాపాశములంగట్టి వారిచిత్తస్థైర్యమును బరీక్షించవలసి వచ్చినది. కష్టపెట్టవలసి వచ్చినది "కష్టీఫలీ" యనునట్లు నేనిచ్చు కష్టములకు సహించి నామాయను గుర్తెఱింగినవాఁడే నాయనుగ్రహమునకుఁ బాత్రుఁడై యపవర్గసౌఖ్యము నందుచున్నాఁడు. బోధించుచున్న చెవులఁబెట్టక ఒధిరరంభాగావున వలె దాని లోని మంచిని గ్రహింపఁజాలనివాడు మదీయ మాయాపాశబద్ధులై నాసేవకులగు కామక్రోధ లోభ మోహ మదమాత్సర్యాహంకార దంభప్రగల్భాదుల వాతఁబడి యధోగతిపాలగుచున్నారు. జీవకోటియొక్క జనన మరణములు నాలీలలు. ఈ మానవజాతి తాను పొందుచున్న సాంసారిక వ్యామోహమంతయు నాసంకల్పము. పామరజనము దీనిరహస్యమును గనుఁగొనఁజాలకఁ గష్టములన్నియు దైవదత్తములనియు సుఖమంతయుఁ దనప్రయోజకత్వమనియుఁ దలంచుచున్నాఁడు. చదువుకొనినవారు కొందరిదియంతయు మాయావిలాసమని యొక్కవైపునఁ దమనోటఁ బల్కుచుండియుఁ మనశ్శుద్ధిలేమి నాపాశములను వదల్చుకొనలేక యల్లాడుచున్నారు. ఈసంసారవ్యామోహ మహాసాగరమునఁ దాము బుద్బుదప్రాయులై యీ ప్రవాహమునఁబడి పోయిపోయి దరిఁ గానలేక తుదకేదో యొక సుడిగుండమునఁబడి యీపరిభ్రమగక కొట్టుకొని చచ్చు

చున్నారు. సంపాదించినదానిలో తాము కడుపునిండునట్లైన భుజింపక యొకరికిఁ బెట్టక గవ్వలతోఁగూడ కూలివానివలె పోగుచేసి బిడ్డల కొసంగియో లేక యే యపాత్రుఁడగు దత్తునకో యప్పగించి యిహమునకుఁ బరమునకు దూరులగుచున్నారు. ఇట్లు విచారించినకొలఁది మానవజాతియందనేక హేయములు సంకరములుత్పన్నమగుచున్నవి నేను వీరినిట్లు చేయుమని చెప్పితినా ? సుఖమునకుఁ బుట్టించితిని. పుట్టించి బుద్ధికలిగి బ్రదుకుమంటిని. నామాట వినకున్నవాని నధోగతికిఁ ద్రోసితిని. ముందు శిష్టరక్షణమని సహనము కల్గి వానిని ముక్తికని తదన్యాసపరకమునకు నిక్షేపితిని. సకలకార్య సమర్థమగు నామాయాశక్తి భవమనను దొక్కటిగానుండుటం జేసి పుణ్యపాప విముక్తనయి నుకొనితానుచిరంజన్మము కలుగుచున్నది. లేకున్నచో మానవులీకాలమునఁ బల్కెడి మాటలకు చేసెడి చేతలకును కూసెడి కూతలకును తృప్తిముభక్తకని మోసములకు విపరీత సన్యాసములకు మెట్టవేదాంతములకును మోక్షము పెట్టించుకొని తోఁటకూరకాడవలె దొరుకవలసినదే. పాపమీసామభక్తుఁడగు గొపన్పనుకూడ నేనిదేరీతిని పూర్వకృత దుష్కృతమునువంకను బెట్టి చిక్కులఁ బెట్టితిని. ఇతఁడెందునను నామాయకుఁ గట్టుపడక నిరంతర రామనామ ధ్యానాసక్తుఁడై మానసపూజ సల్పుచుఁ గొలఁదికాలములో మరణమునకుఁ గృతనిశ్చయుఁడై యున్నాఁడు. ఇతనిభార్యయగు శారదాంబయు నిరుపమాన పాతివ్రత్యప్రభావమున నన్ను మెప్పించి నిరాహార వ్రతదీక్షయై కాళీరూపమున నన్నుగొల్చుచు భర్తమిత్రునియింటఁ దనపుత్రుని సైతము వదలి సుఖములనవీడి విరాగినియై నన్ను దన హృదయాంతరాళమున బంధించివైచినది. కావున నీభక్తునకాపదలఁ దొలంగఁజేసి వీరిర్వురిమూలమున భక్తిప్రబోధము దేశమున

విస్తరింపఁ జేసెదనుగాక. ఈతానీషా పూర్వభవంబున పరమ తపోగరిష్ఠుఁడైన విప్రుఁడయ్యు నహంకార ప్రధానుఁడగుటచే యీజన్మమున యవనాధీశ్వరుఁడై జన్మించెను. నేనిప్పుడేపోయి పరమేశ్వరుని తానీషాకు మారువేషమున దర్శనమొసఁగి యీభక్తుని జెఱవదలింపఁ బ్రార్థించెద. (అంతర్ధానమగును)

(తెరయెత్తగా తానీషా శయనమందిరము కనఁబడును.
తానీషా పరుండియుండును)

తానీ—(త్రుళ్లిపడిలేచి) ఏమి యీవిచిత్ర స్వప్నము. రామదాసుగారి సేవకులఁట. రామలక్ష్మణులఁట. నేనన్యాయముగ భద్రుని చెఱలోనుంచితిననియు వదలిపెట్టకున్న నకుఁ గష్టములు లభింపగలవనియుఁ జెప్పి మాయమైపోయిరి. బాపురే! ఇట్టిదొక చిత్రమైన కల. నాజన్మమధ్యమున నేనిట్టి స్వప్నమును గాంచి యెఱుంగను. ఆహా ఆపురుషులెంతసుందరాకారులు.

(నేపథ్యమున గదితలుపు తట్టినధ్వని.)

ఇంతయర్ధరాత్రిసమయమున నెవ్వరో తలుపు తట్టుచున్నారు. పహరావాండ్రేమైయుందురు? పోయి విచారించిన చెప్పెదను.

(తలుపులనుతీసి వచ్చికూర్చుండును. సేవక వేషధారులగు
రామలక్ష్మణులు ప్రవేశింతురు.)

తానీ—ఓయీ! మీరెవ్వరు ?

రాము—రాజభటులము.

తానీ—ఈయర్ధరాత్రిమున నెట్లురాఁగల్గితిరి ?

లక్ష్మ—మాకుఁజొరరాని ప్రదేశములుకలవా ?

తానీ—అట్లనా ?

రాము—కాకమరేమి.

తానీ—ఎన్నియోపహరాలకడ విచ్చుకత్తులతోఁ గాచుచుండ మీరే రీతిగ వారికన్నొరగించి యిటువచ్చితిరి ?

లక్ష్మ—అదియే మాకడనున్నశక్తి. మమ్ముచూడఁగలవారును మమ్మె దిరించువారు నింతకుమున్ను పుట్టియుండలేదు.

తానీ—మీరుచాల గర్వముగా ప్రసంగించుచున్నారు. ప్రభువులకడ నిట్లైనా ప్రసంగించుట

రాము—మేము మాప్రభువులనుదప్ప తదితరులను మన్నింపము.

తానీ—అంతిగర్వమా? మీసంగతిని విచారించవలసినదే ఎవరక్కడ?

లక్ష్మ—నీవింతకన్న వేయిగొంతుకలుపెట్టుకొని యరచినను ప్రయో జనములేదు. ప్రత్యుత్తరవుురాదు.

తానీ—మీరెవరి సేవకులు ?

రాము—మాయజమానునియొక్క సేవకులమే.

తాని—బుద్ధిహీనులారా ! మీయజమానుని పేరేమి ?

లక్ష్మ—మూర్ఖుఁడా ! బుద్ధిహీనత మాదికాదు. వచ్చినవారిఁదెలిసి కొనలేని మందుఁడవు. నీదే బుద్ధిహీనత. పేరేమని నీవడుగ లేదు. మేము చెప్పలేదు. అడిగితివిగావున చెప్పెదనువినుము. రామదాసు గోపన్నగారు. తెలిసినదా.

తానీ—మీపేర్లేమి ?

రాము—ఇతనిపేరు లక్ష్మోజీ.

లక్ష్మ—ఇతనిపేరు రామోజీ. మేమిద్దర మన్నదమ్ములము.

తానీ—(తనలో) వీరితోమాట్లాడ భయమగుచున్నదేమి ? సత్వ రము వీరిని బంపివేయవలయును. (ప్రకాశము) మీరెందుఁకు వచ్చితిరి ?

రాము— మాయజమానికి దొరయగు శ్రీరామచక్రవర్తి యిట్లాజ్ఞా పించుచున్నాఁడు. నీవధికారాంధుఁడవై యొకనీచుని మాట లను నమ్మి మాభక్తుఁడగు గోపన్ననేతయో బాధించు చు న్నావు. మేమీసేవకులతోఁబంపు ద్రవ్యమునుగొని యతని వదలిపెట్టనియెడల నీవు దైవక్రోధమునకుఁ బాత్రుఁడవయ్యె

దవు. నీవు దానినెన్నటికిని దప్పించుకొనఁజాలవని చెప్పెను.
ఇదిగో మీద్రవ్యము. మాకురశీదిమ్ము మేముపోవలయును
(అని బంగారునాణెముల కుప్పఁబోయుదురు.)

తానీ—(సంతోషముతో) ఓయీ! ఇచ్చుచుంటిని గూర్చుండుఁడు.

రాము—ఇంతవరకు లేనిమర్యాద డబ్బునుజూచినపుట్టినది దానికేమి
మమ్ము బంపుము.

తానీ—(వ్రాసియీయ రామలక్ష్మణులతని మూర్ఛాగతునిజేసి యం
తర్థానమగుదురు.)

తానీ—(లేచి) అబ్బా! ఏమియీవిద్య? నాకు కలలవలెకలలు వచ్చు
చున్నవే! ఏరీ! ఇంతముందు నాతో మాట్లాడినవారు ఇదిగో
బంగారునాణెములు స్వర్గలోకవస్తువులు ప్రత్యక్షముగా
లేదు. ఛీఛీ! నేనెంత దుర్మార్గుఁడను సద్భక్తునకిచ్చిన సెల్లని
బోఁగొట్టుకొంటిని. మందభాగ్యుఁడను నేనిప్పుడే పోయి మహా
త్ముఁడగు గోపన్నగారదల్పి యతని పాదములంబడి శరణను
వరకు నాకూరటకలుగదు (నిష్క్రమించును)

---

4 వ రంగము—చెఱసాల.

గోప— (28 వ అనుబంధము.)

"శా. సత్యజ్ఞానమనంత మచ్యుతమజం అవ్యాకృతిం తత్పరం
కూటస్థాద్వి సమస్తసాక్షి మనఘం నాశాదివైరాట్తత్విదం
వేద్యం విశ్వమయం స్వలీనభువనం స్వారాజ్యసౌఖ్యప్రదం
పూర్ణంపూర్ణతరం పురాణపురుషం రామంభజే తారకం"

"శ్లో. మాతారామో మత్పితా రామభద్రః
స్వామీరామో మత్సఖా రామచంద్రః
సర్వస్వంమే రామచంద్రోదయాళు
ర్నాన్యం దైవం నైవజానేనజానే."

శా. వేదంబుల్పదునాల్గు విద్యలును త ♦ ద్వ్యాఖ్యాతశాస్త్రింబులో
నాదానంద విలాస రాఘవ భవ ♦ న్మాహాత్మ్యమేజాట సా
మోదంబొప్పఁగవింటి నీ సుపదవి ♦ న్పొందఁగ వాంఛించి తి
నాద్రిదానీదయ నాయెడన్జననహీ ♦ నా దీనచింతామణీ.

(విభ్రాంతుండై తానీషాయును, అక్కన్న
మాదన్నగార్లు ప్రవేశి తురు)

తానీ—కౌన్హై రే పహరావాలా?

మాద—వీఁడు నిద్రిపోవుచున్నాఁడు.

తానీ—(కాలితో తన్నును.)

ప్రభ—(లేచి తానీషానుజూచి వడఁకుచు) ఆదాబ్ బందగి! హాజరత్ తక్సీర్మాఫ్ కర్నాచాహియే (భయపడును.)

తానీ—డరోమత్. జరూర్ ఖైద్ఖానాఖోల్కగోప్నాకేహాత్మే రహ్నా బేడీఢోడ్కర్. ఇధర్లావో?

ప్రభ—జీ! హుకుం [తలుపులను దెరచి గోపన్నను సంకెలల నూడఁగొట్టి తీసికొని వచ్చును.]

తానీ—[గోపన్న కాళ్ళపైబడి] మహాత్మా! రామభక్తాగ్రేసరా! అపరాధిని అజ్ఞుఁడను. భవదీయ మాహాత్మ్యము నెఱుంగకఁ బెక్కుగతుల బాధించితిని. క్షమించితినని పల్కువరకీ పాదము. లను వదలను.

గోప—[లేవదీసి] యవనాధీశ్వరా! నీవేమిచేసితివి? న్యాయమును విమర్శించి నేరమునకై శిక్షించితివి. నేరస్థులను దండింపకున్న పరిపాలన మెట్లుసాగును? ఇదంతయు నాపాపమే. కాకున్న నాకీస్థితి రాకనే యుండెడివి. నన్నేలవదలించితివి? నేను నీకు ఋణస్థుఁడనేకదా?

తానీ—మహానుభావా! నాయపరాధమును మన్నింపవలయును. అట్లు నువరకు నాకూరట కలుగదు. నాకు మీగుణస్థులనుమాట నాచెవిని బడకూడదు నేనెంతయు పాపిని నాకు చెంతకువచ్చిన కల్పవృక్షమును ఛేదించివైచితిని. ఈమహాత్ములు లోకరక్షకులు. సేవక వేషధారులై భక్తుని వదలింప ధనము నొసంగ వచ్చినది. మూఢుఁడనై గ్రామపుజాలకు మహాపచార మొనర్చితిని సర్కారువాఁడనని సొమ్ముగకు నొకనీచుని మాటలువిని ఈకుశీలుగుల బెట్టితిని. ఇవియే రూపుగానావు గొనక్క గొన్న వదలింప నాకిచ్చిన బంగారు నాణెములు.

గోపా—(కన్నుల నద్దుకొని) ఓహోహోహో! ఇందు ప్రతిదానియందు ను సీతారామ లక్ష్మణ స్వరూపములు ప్రకాశించుచున్నవి. యవనాధీశ్వరా! నీవవతారపురుషుఁడవు. కాకున్న యోగీశ్వరదుర్లభుండగు రామునిదర్శనప్రాప్తి కలుగునా? స్వామీ! రామచంద్రా! ఇన్నిదినములనుండి నిన్ను ప్రార్థించుచున్నను నాపైన నీకు దయరాలేదు. నీదర్శనము నాకు కలుగలేదు.

తానీ—(ప్రసన్నునిజూచి) శిరస్తాదారుగారు లేరా.

ప్రసన్న—హాజురున్నారు హుకుం. (వెళ్లి రంగారావుతో గూడవచ్చును.)

తానీ—రంగారావు! నీవు నాతో చెప్పినమాటలను ఋజువుసేతువు. డెమ్ము. మంత్రులువచ్చినారు

మాద—రంగారావు! ఎంతవాఁడవైతివి. తినుటకు తిండిలేక మాలిన తాలుఁడీవని దయచేత చిన్నతనమునుండి నేఁటివరకుఁ బెంచిన ప్రభువుతోఁడనే యసత్యములాడితివిగా. నిన్నింతవరకుఁ బెంచుట మాదిపొరపాటే! సర్కార్! వేఁడన్నమాటలేవి?

తానీ—భద్రాచలందస్తు ఆరులక్షలు మీరుమువ్వురును పంచుకొనిరని. ఖామోష్! ఇట్టిపనులుచేయకుండ నిన్ను నౌకరీలోనుండి తప్పించితిని. నరములేని నీనాలుకవలన పూజ్యులైనవారిని కడగండ్ల బెట్టితిని.

గోప—తురుష్క చక్రవర్తీ! అది నాగ్రహచారదోషముగాని వాని దోషముకాదు.

రంగా—(తనలో) పరులకొంపఁ దీయవలయునని దలంప దేవుఁడు నా నోటనే మట్టికొట్టినాఁడు. తహసిల్దారీపదవి లేకపోగా అత్యాశ కేగినందుల కున్నదికూడ పోయినది. దురాశ దుఃఖముచేటన నిట్టిదే (వెళ్ళును.)

తాని—మంత్రిపుంగవులారా! నాపొరపాటునకు మన్నింపుఁడు. మహానుభావా! రామదాసా! శ్రీరామలక్ష్మణులు చెల్లించిన ద్రవ్యమంతయుఁ దామకట్టించిన రామాలయమునకిచ్చితిని. మఱియు నేటేట నా దేవుని యుత్సవపు ఖర్చులన్నియు మావంశమువా రిచ్చునట్లేర్పాటొనర్చితి. తమకిం కేమి కావలయును?

గోప—అయ్యా! నాకింకేమి కావలయును? నీద్రవ్యము నెంతయో యనుభవించి యుంటిని నాకు వలయునది రామభక్తియే.

తాని—అదికాదు. మీచేత పనిచేయించి మీకిచ్చుటొకయీవి కాగు అదికూలియే. నాయాతిథ్యమును మీరిప్పుడు స్వీకరించుటయే నాకానందము

(కబీరు శారదాంబతో ప్రవేశించును.)

శార—ఎన్ని దినంబులకుఁ బ్రాణేశ్వరులు కనుపండువొనర్చుచున్నారు? (సమీపించి నమస్కరించి కన్నీరునించును.)

గోప—(లేవదీసి) ప్రేయసీ! విచారింపకుము. కర్మఫలితమిట్లున్నది. గురువరా! ఈసమయమున తమ దర్శనము దొరకుటానందకరము.

కబీ—వత్సా! రామభజన మొనర్చుకొనుచు భద్రాద్రికేగి నీహితుని వెంకటేశముకు నీకొమరునిగూడఁ గలసికొందము. రేపే శ్రీరామనవమి?

తానీ—అట్లయిన మేముసు వచ్చెదము.

గోప—యవనాధీశ్వరా! వాంఛలు దీరినవి. పెద్దలందరి యనుగ్రహా మునకు బాత్రుఁడనైతిని ఇంకేమి కావలయును. అయిననిట్లగుం గాక.


—♦ భ ర త వా క్య ము. ♦

గీ. రాజులకు సర్వసమతను ♦ రాష్ట్రమందు
జనులకును పరస్పర మైత్ర ♦ తను ఘటించి
దైవభక్తిఁ బొసంగి యా ♦ దశరథసుతుఁ
డెల్లవేళల భక్తుల ♦ నేలుగాత.

అందరమును కలసి రామునకు మంగళమును బాడవలయును. (మంగళము.)

[పాడుచుండగా తెరపడును.]

శ్రీశాంతమూర్తి పండిత కేతవరపు శివరామశాస్త్రిగారిచే
రచింపబడిన భక్తరామదాసను రూపకము
సమాప్తము.



శ్రీ సీతారామాంజనేయ ప్రెస్, పవరుపేట రైలుస్టేషనువద్ద.

ఈనాటకములోని అనుబంధములు.

హిం. కాపీ-ఏక. 1 వ అనుబంధము.

రామరామ రఘుకులసోమా | తారకనామా దానవభీమా॥ రా॥
1 నీరజదళసమ లోచనరామా | నీరధిబంధన కోదండరామా॥ రా॥
2 రావణమర్దన రాఘవరామా | రాక్షసనాశన సీతారామా॥ రా॥
3 నీచరణంబుల నమ్మితిరామా | నీదాసుడనంటినిగదరామా॥ రా॥

కళ్యాణి-ఆది. 2 వ అనుబంధము.

ఎంతనిమొరలిడు దేమనిపొగడుదు | నేటికిగనుగొనవోరామా॥ నేనెం॥
అ॥ సుంతయైనదయ జూపవదేల | పంతమానాపై పావననామా॥ఎం॥
చ॥ బాలుడనీధ్యాన లోలుడసజ్జుడ| పాలనసేయుము పరమపావనరామ|
పాలితసురగణబంధవిమోచన|చాలగనేలుమీబాలునిదాసుని॥ఎం॥

హిం. కాపీ-ఆది. 3 వ అనుబంధము.

బ్రహ్మానందము కలుగునునీ | పదయుగముల నెద | భజియించెద శ్రీరామా॥

దశరధనందన | దానవభంజన | దయాంభరణానను | దరిజేర్పుమురా | దాసులనేలగ వేగమెరారా | దా సీదాసుడనంటినిగాదా | రామ॥ బ్రహ్మ॥

మోహన-ఆది. 4 వ అనుబంధము.

1 కోదండరామ కోదండరామ | కోదండరామ పాహి॥ కోదం॥
2 నీదండనాకు నీవెందుబోకు | వాదేలనీకు వలదుపరాకు॥ కో॥
3 జయరఘువీర| జగదేకశూర| భయదనివార| భక్తమందార॥కో॥

4 తల్లివి నీవె | తండ్రివినీవె | దాతయునీవె | దైవంబునీవె॥ కో॥
5 సరసిజనేత్రి | సౌందర్యగాత్రి | పరమపవిత్రి | భవ్యచరిత్రి॥ కో॥

నాదనామక్రియ-ఏక. 5 వ అనుబంధము. (కబీరు)

1 రామచంద్రకు కహూంరే | మానస శ్రీమత్ ॥ రా॥
2 సంతతి జపతప | స్వాంతమహానిగణ | హృదయరంగమే ! చల్నే శ్రీమత్ ॥ రా॥
3 కామాదిరిపోంకు ఖతిల్కాన్కే | కామితార్థఫలదేనే శ్రీమత్ ॥ రా॥

మోహన-ఆది త్రిశ్రగతి. 6 వ అనుబంధము.

1 అయ్యామీకరుణను ధన్యుండనైతిథాత్రిన్ | జన్మము తరియించె నే॥ డయ్యా॥
2 పావనచరితానీదగు | పరమమంత్రవాచమునన్ | బ్రహ్మానందము కల్గెను | ధన్యమయ్యె నాజన్మము | పతితపావనుని జపమును | జేయుటకికనదనుదారికె | నా॥ కయ్యా॥

ఖరహరప్రియ-ఆది. 7 వ అనుబంధము.

1 సంకల్పమెట్టిదో మనసా | సర్వేశ్వరుడౌ రాముని॥ సం॥
2 పంకేరుహాసనశంకర | వాసవాదివందితుడౌ రాముని॥ సం॥
చ॥ సర్వభూతాంతర్గతుడై సముడై | సర్వకర్మములకు సాక్షియైయుం డే | సర్వేశుడౌ శ్రీరామచంద్ర | స్వామియైన దేవుని | రక్షకుని॥ సం॥

కాఫీ—ఆది. 8 వ అనుబంధము.

1 ఏతీరునమము దయజూచెదవో | యినవంశోత్తమరామా ! నా తరమా భవసాగరమీదను | నళినదళేక్షణ రామా॥ ఏ॥
2 శ్రీరఘునందన సీతారమణా | శ్రితజనపోషక రామా | కారుణ్యాలయ భక్తవరదనను | కన్నదికానుపు రామా॥ ఏ॥

చ॥ ఆపదోద్ధారకా శుభకరనను ! కాపాడర నీపాపడరా । దాపుజేరి
నాపాపతమంబును । బాపనయ్య రఘుకులేశ కేశవ॥ ని॥

యదుకుల కాంభోజి—ఆది. 16 వ అనుబంధము.

పాహిమాం శ్రీరామయంటే పలుకవైతివి । నీస్నేహమెట్టిదని చెప్పవోహోహో హొహొ హొహొ హొహొ హొహొ ఓహో॥ పా॥

చ॥ ఇబ్బందినొంది యాకరిబొబ్బపెట్టినంతలోనె । గొబ్బునగాచితివట జబ్బుసేయక । నిబ్బరముగానుమదిని । కబ్బమిచ్చి వేడుకున్న । తబ్బిబ్బుజేసెదవురామ॥ అబ్బబ్బబ్బబ్బబ్బ॥ రా॥

కాఫీ—ఆది. 17 వ అనుబంధము.

రామరామరామ సీతా॥ రా॥

1 రామా మానుష వేషవినోదా । కామారీ వినుతాంబుజపాదా । నామాటలగైకొనుమిావిప్పుడు। నారాయణనన్నేలుకోరాదా॥రా॥

2 కేశవ నీకోపము నామిాదా । జేసితె నీకపకీర్తియెగాదా । వాసిగ నాపరితాపములను రఘు । వర వేగమెయిక మాన్పగరాదా॥రా॥

3 నాపైనెసుంతయైనా దయలేదా । యోపశుపతి కార్ముకవిచ్ఛేదా । శ్రీపతి నాపరితాపంబుల నెడ । బాపగ నాకడకికరాగాదా॥ రా॥

4 దాసబృందముల బ్రోతువుగాదా । దాసుడనని మొరలిడితిని గాదా । వాసిమిార నామొరాలకించియు । వారిజాక్షునను గావగ రాదా॥ రా॥

పూరికల్యాణి—ఆది. 18 వ అనుబంధము.

గానలోల శ్రీ । కరుణాలవాల॥ గా॥

అ॥ దానవాంతకాన న్దరిజేర్పుమయ్య । జ్ఞానదాయకా శ్రీ। రామచంద్రదేవ॥ గాన॥

చ॥ నీవు లేనితలము నిఖిలలోకములను । నీరజాక్ష వెదకి కనజాలమయ్య । దేవదేవదయాపరిపూర్ణభావా । బావజారివినుత పరమానందరామ॥ గా॥

దేవగాంధారి—ఏక. 19 వ అనుబంధము.

1 రామా। జయరామరామ। పట్టాభిరామ। తారకసునామా॥ రా॥

2 ఏలా । ననుగావగరావదిమేల । వరభక్తపరిపాలా । నీదాసుడనని మొరలిడితినిచాలా । గావరమ్మునాధరపాలా । యీవేళ । శ్రీపాలా । యీలీల॥ రా॥

లతాంగి—ఆది. 20 వ అనుబంధము.

అపరాధములన్నియు మన్నించి । యాదరింపుమయ్యా నేచెసిన॥ అ॥

అ॥ దయతోడనా మనవినాలించి। దరిజేర్చి ప్రోవ తరుణ బిదేనా॥ అ॥

చ॥ నిన్నుచాలనమ్మి యున్నవాడనని। నన్ను తాగిరామా విన్నవించుకొంటి॥

మన్నించినాదు బాధమాన్పవేల। మహిజాధిపాలా । మహాభక్తలోల॥ అ॥

21 వ అనుబంధము (శౌరిదాసు.)

నాదనామక్రియ—చతు-ఏక.

ఎంతపనిజేసితివిరామా । నిన్ను రమ్మనందును సార్వభౌమ॥

అ॥ పంతెమానామీద పరమపావననామ । సుంతైనదయజూడవే నా మనోహరుని॥ ఎం॥

చ॥ కటకటా నాప్రాణనాథుడా చెఱలోన । కరినశిక్షలచేత గాసిలా చుండెనట॥ ఎం॥

2 అయ్యయ్యో దయజూడుమయ్యా నాదగు । కుయ్యాలింపవదేల నయ్యా । అయ్యయో నాథుడా యవనభటులకుజిక్కి । యత్యంత పరితాపమునకున్నై రామయ్య॥ ఎం॥

3 మురిపెముతో నాస్వామివినీవని । ముందుగదెల్పితి రామా ।
మరువక యికనభిమానముంచు నీ । మరుగుజొచ్చితిని రామా॥ఏతీ॥

మోహన—ఆది. 9 వ అనుబంధము.

అదుగో భద్రాద్రి గౌతమి । యిదిగో చూడండి॥ అ॥

అ॥ ముదముతో సీతాముదిత లక్ష్మణుడు । గదిసికొలువగా రఘుపతి యుండెడి॥ అది॥

చ॥ చాగుస్వర్ణప్రాసాదగోపుర । ద్వారములును సుందరమైయుండెడి। అనుపమానమై యతిసుందరమై । తనరుచక్రమున ధగధగమెరసెడి॥ అది॥

కళ్యాణి-అట. 10 వ అనుబంధము.

కలియుగవైకుంఠము । భద్రగిరీశునిలయము సేవింతము॥ క॥

అ॥ హితులారా మనమందర । మీవేళనుగుమిగూడి । యతిభక్తితోడ శ్రీరాముని ధ్యానింతము॥ క॥

చ॥ శ్రీరామ శ్రితజనకామ తారకనామా । సీతామనోహర । శృంగారరామాయని। నోరారరాముని । స్మరణసేయుచుమనము । సారెకు గౌతమీనదిని స్నానమాడి॥ క॥

బేహాగ్—ఆది. 11 వ అనుబంధము.

1 జయజయజయశ్రీ రాఘవరామా । జయజయజయశ్రీ సాకేతరామా॥ జయ॥

2 జయసకలాగమ మార్గవిహారా । సంతతదాసహృదయ సంచారా। సకలలోక సంతాపసంహారా । సరసిజనేత్రా సాధుజనవినుత । రఘురామ పరా । త్వర నీపదముల నెదభజియింతును॥ జయ॥

ఆనందభైరవి—ఆది.   12 వ అనుబంధము.

పాలించరా। పావనాకారా॥ పా॥

అ॥ పాలింపకున్న పరులెవ్వరిల। పతితపావననా పాపమెల్లశాప॥ పా॥

చ॥ పరశురామగర్వ భంజనానురేశా। ధరణిజాహృదయ భృంగ శ్రీకరా। నీరజాక్ష నిన్నె నెరనమ్మినారా। నిఖిలలోకరక్ష। నీదాసుడ నన్ను॥ పా॥

కళ్యాణి-ఆది.   13 వ అనుబంధము.

శ్రీరామ నీనామమేమిరుచిరా। ఓరామ నీనామమెంతిరుచిరా॥ ఓ॥

అ॥ కరిరాజపృహ్లాదతరణిజవిభీషణులు।గాచిననీనామమేమిరుచిరా॥ శ్రీ॥

చ॥ ధధిఘృతమధురస ఫలములకన్నను। పతితపావననామ మేమిరుచిరా॥ శ్రీ॥

2 అంజనాతనయ హృత్కంజతిలమునందు। రంజిల్లునీనామ మేమిరుచిరా॥ శ్రీ॥

శంకరాభరణము-అట.   14 వ అనుబంధము.

పాలయమాం శ్రీ। పట్టాభిరామ॥ పా॥

అ॥ కరుణారసప్రధాన।కళ్యాణరామ॥ పా॥

చ॥ నీలమేఘశ్యామ। వందితసుత్రామ। పాలితాఖిలలోక। పరమపావనరామా॥

రక్షితాఖిల దేవమునిగణ। రాక్షసేశ్వర గర్వభంజన। రఘుకులేశ్వర రామచంద్ర। సురేశ్వరా జానకీరమణ॥ పా॥

బిళహరి—ఆది.   15 వ అనుబంధము.

1 నిరాదరణజూపకుమా జనకా। ధరాత్మజా హృదయేశ్వర దేవా। నిరా॥

అ॥ బిరాననాదగు-మొరాలకింపక। పరాత్పరా జాలమేల జేసెదు॥ని।

తోడి—ఆది. 22 వ అనుబంధము.

జానకీమనోహరా । సకలలోకాధార॥ జా॥

అ॥ కామితఫలదా యకుడవునీ వేగదా । కామజనకరఘురామ బోధవ భారమా॥ జా॥

చ॥ వరభక్తమందారా భాస్కరవంశభూషణ । ధరణీజాహృదయేశ్వర దీనపాలనా॥ జా॥

కరిపతిబోధిన ఘనుడవునీవేగదా । నరహరి నారదగానలోల రామా॥ జా॥

కళ్యాణి—ఆట. 23 వ అనుబంధము.

ఇక్ష్వాకుకులతిలక । యికనైనబలుకవె రామచంద్రా । నన్ను రక్షింపకుంటె నోరఘుకులతిలక శ్రీ । రామచంద్రా॥ ఇ॥

అ॥ చుట్టుప్రాకారములు సొంపుగగట్టిస్తి రామచంద్రా । ఆ ప్రాకార ములకుబట్టె పదివేలవరహాలు । రామచంద్రా॥ ఇ॥

చ॥ సీతమ్మకు జేయిస్తి చింతాకుపతకము రామచంద్రా । ఆ పతకము నకుబట్టె పదివేలవరహాలు । రామచంద్రా॥ ఇ॥

కలికితురాయినీకు । పొలుపుగజేయిస్తి రామచంద్రా । నీవు కులుకుచు దిరిగేవు యెవరబ్బసొమ్మని । రామచంద్రా॥ ఇ॥

మోహనరంగు—ఆట. 24 వ అనుబంధము.

మానవపట్టాభిరామ । జయమారుతిసన్నుతనామా రామ॥ మా॥

అ॥ కోమలతరపల్లవపద । కోదండరామ ఘన । శ్యామలవిగ్రహాబ్జన యనసంపూర్ణకామా । రఘురామకళ్యాణ రామరామ॥ మా॥

చ॥ గతిత్రి పంకరధృత । భరతలక్ష్మణశత్రుఘ్న విభీషణ । సుగ్రీవాప్త ముఖాదిసేవిత । అత్రివశిష్ఠాద్యనుగ్రహ । పాత్రదశరథపుత్రమణిరంగ వల్యాలంకృత నవరత్న । మంటపేవిచిత్ర మణిమయసింహాసనే । సీతామానసహంససుచరిత్ర । పరమపవిత్ర । గురుగుహమిత్ర ।

వ [illegible] | మనసు [illegible] | [illegible] నామ [illegible]॥
మా॥

ఆనంద [illegible]వి—అ[illegible]. 25 వ అనుబంధము.

నన [illegible] చెప్పవే | [illegible]మ్మా | నను [illegible] చెప్పవే॥

అ॥ నను [illegible] చెప్ప | మా నా [illegible] | జన[illegible] తుర | జనని
[illegible]కమ్మ॥ న॥

చ॥ [illegible] | [illegible] | [illegible]
యుండ[illegible]॥ న॥

అ[illegible] | [illegible]
[illegible] చి॥ న॥

[illegible]—అది [illegible] వ అనుబంధము.

ఎ[illegible] నన [illegible]చెదా | [illegible]॥ ఎ॥

అ॥ [illegible] | [illegible] | [illegible]॥ ఎ॥

చ॥ [illegible] | [illegible]
[illegible] | [illegible]గలనా | [illegible]
[illegible]॥ ఎ॥

(27 వ అనుబంధము [illegible])

[illegible] —

[illegible]లీల జగ[illegible] | [illegible]॥

అ॥ జగముల గల్పించి | జగముల పాలించి | [illegible] | [illegible]
నా[illegible]చెడి॥ భ॥

చ॥ మోసము చెగడు మోహ[illegible]ల్పించి | ముక్తి[illegible]
[illegible]॥ భ॥

మాయ చేమన[illegible]ల | మ[illegible]ల నగిలంచి | మా[illegible]
నెలిన॥ భ॥

ఆనందభైరవి-రూపకము. 28 వ అనుబంధము.

మానసరవికుల | సోమంభజరే॥ మా॥

అ॥ తామసాది గుణరహితం |

తత్వజ్ఞాన సుప్రకాశం॥ మా॥

చ॥ కామాదిరిపుహారం | కమనీయగుణాకరం॥

కల్మషార్తిసంహారం | కళ్యాణరాఘవం॥

భక్తజనావన పర | తంత్రింరామం॥

పాపాంధకార | భాస్కరం॥

నత్వారామసుచరణం | కృత్వానామస్మరణం॥

ధృత్వాజ్ఞానాభరణం | మత్వాతదేక శరణం॥ మా॥

—◆ మంగళము. ◆—

బేహాగ్—ఆది.

హెచ్చరికెగ గొనుము రాఘవ | రామచంద్ర పరాత్పరా॥

అ॥ శ్రీరమాహృదయేశ కేశవ | చేకొనము కరుణాకరా॥ హె॥

చ॥ నిలమేఘశ్యామ నిర్మల | నిఖిలలోక శుభంకరా |

నిపదధ్యాన మొనర్పగ | నిశ్చయించి మోపరా॥ హె॥

భక్తపాలన సకలపాతక | హరణ దశరధనందనా |

పరమపురుషా జగత్రిపక | వందితాఖిల సురగణా॥ హె॥



శ్రీ సీతారామాంజనేయ ప్రెస్, పప్పుపేట రైలుస్టేషనుగద్ద.

శ్రీ లక్ష్మీనరసింహ గ్రంథ నిలయము.

మనోహరములగు డిటెక్టివు నవలలు బహుసంఖ్యవేసియు న్నవి. సత్వరముగ చందాదారులు కావలయును. మానిలయమునుండి సంవత్సరమునకు నాల్గు (చరిత్రాత్మక డిటెక్టివు, సాంఘిక) నవలలకు తక్కువగాకుండ ప్రకటింపదలంచితిమి. మాకు చందాధనము ముందీయ నక్కరలేదు. గ్రంథము 1-కి పోస్టుఖర్చులతోకూడ సుమారు రు 1—4—0 లకు వి. పి. గా పంపబడును. శాశ్వత చందాదారు లగువారు దానిని వ్రాసి స్వీకరింపవలయును.

ప్రథమ గ్రంథము "సాధ్వి"

సుప్రసిద్ధరహస్యాపరాధ పరిశోధక నవలాగ్రంథ [illegible] శ్రీయుత వాచకడిగారిచే రచింపబడిన [illegible] మనోహరమగు డిటెక్టివు నవలా [illegible] [illegible] [illegible] అచ్చుకానున్నది. [illegible] దాసుడాను [illegible] భయంకరములు. ప్రతులు [illegible] ముద్రింపబడుచున్నవి గాన తక్కువ వెలలకు [illegible] చందాదారులుగా చేరుడు. [illegible] పోస్టు [illegible] రు 0-12-0 [illegible] పోస్టేజీకాక రు 1-2-0.

[illegible]

నాటకరత్నములు.

ప్రహ్లాద (నాటకసమాజములచే ప్రదర్శింపబడినది.) 1-0-0

శివాజీవిజయము అను మహారాష్ట్ర సామ్రాజ్య
రాజ్యస్థాపనము. పలుమార్లు ప్రదర్శింపబడినది. 1-0-0

పాంచాలీ మానసంరక్షణము. 1-4-0

భక్తరామదాసు. కే. శివరామశాస్త్రిగారు. 1-0-0

వలయువారు

కార్యదర్శి,

శ్రీ లక్ష్మీనరసింహ గ్రంథనిలయము

[illegible],
[illegible].